www.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

సోమవారం 16- 6 - 2025 | సంపుటి : 21 | సంచిక : 269 | పేజీలు : 12 + 8 | వెల : రూ. 7/-

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## ఎల్బీనగర్‌లో దారుణం..
# ఇద్దరు సజీవ దహనం

11కేబీ విద్యుత్ తీగలు తెగిపడడంతో ఈ ప్రమాదం



ఎల్బీనగర్ లో దారుణం జరిగింది. విద్యుత్ తీగలు తెగిపడి ఫుట్‌పాత్‌పై నిద్రపోతున్న ఇద్దరు అక్కడికక్కడే సజీవ దహనం అయ్యారు. 11కేబీ విద్యుత్ తీగలు తెగిపడడంతో ఈ ప్రమాదం జరిగింది. ఆ సమయంలో ఓ ఆలయం వద్ద నిద్రపోతున్న ఇద్దరిపై కరెంట్ తీగలు పడ్డాయి.

2వ పేజీలో..



## రోడ్డు ప్రమాదంలో
# ఒకరు స్పాట్ డెడ్..
### ముగ్గురి పరిస్థితి విషమం

జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఎర్రగొండపాలెం సమీపంలోని అనకుంట వద్ద 565 జాతీయ రహదారిపై ఐషర్ లారీ, బొలెరో వాహనం ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఐషర్ లారీ డ్రైవర్ క్యాబిన్‌లో ఇరుక్కుని అక్కడికక్కడే మృతి చెందాడు. పన్నెండు మంది బొప్పాయి కూలీలకు తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను ఎర్రగొండపాలెంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. కూలీలు ఎర్రగొండపాలెం మండలం చెన్నారాయునిపల్లి గ్రామస్తులుగా గుర్తించారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

- ఎర్రగొండపాలెం,(నినాదం)

## ఉత్తరాఖండ్‌లో
# కూలిన హెలికాప్టర్..
### ఏడుగురి దుర్మరణం
### ఉత్తరాఖండ్‌లోని గౌరీకుండ్‌లో ప్రమాదం



ఉత్తరాఖండ్‌లోని గౌరీకుండ్‌లో హెలికాప్టర్ కుప్పకూలింది. ఈ ఘటనలో చిన్నారి సహా ఏడుగురు దుర్మరణం పాలయ్యారు. ఆర్యన్ ఏవియేషన్‌కు చెందిన హెలికాప్టర్ గుప్తకాశీ నుంచి కేదార్‌నాథ్‌కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతుల్లో పైలట్ కూడా ఉన్నారు.

02

# పొగాకు బోర్డు ద్వారా రూ.150 కోట్లు కేటాయించండి

### కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో సీఎం భేటీ

హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోళ్లు, పామాయిల్ పై దిగుమతి సుంకం తగ్గింపు, ఆక్వా ఎగుమతులు , మ్యాంగో పల్ప్ పై జీఎస్టీ తగ్గింపుపై కేంద్ర మంత్రికి వినతి పత్రం

**అమరావతి, (నినాదం):** పొగాకు కొనుగోళ్ల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసే రూ. 300 కోట్లలో టొబాకో బోర్డు రూ. 150 కోట్లు భరించేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కోరారు. ఉండవల్లి క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రితో కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఈ రోజు భేటీ అయ్యారు. రాష్ట్రంలోని వివిధ అంశాలపై ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి చర్చించారు. హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోళ్లు, పామాయిల్ పై దిగుమతి సుంకం తగ్గింపు, ఆక్వా ఎగుమతులు,

02



## ఫోన్ ట్యాపింగ్ కేసు..
### ప్రభాకర్‌రావు విచారణలో
# వెలుగులోకి కీలక అంశాలు



**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణలో రాష్ట్రంలో సంచలనంగా మారిన ఫోన్‌ట్యాపింగ్‌కేసులో సిట్ దూకుడు పెంచింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు అయిన ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు మూడో సారి సిట్‌విచారణకు హాజరయ్యారు. తొలుత శనివారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లోని సిట్‌కార్యాలయానికి వచ్చారు. శుక్రవారం రోజు మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావుపై విచారణ అధికారులు ప్రశ్నల వర్షం కురిపించిన విషయం తెలిసిందే. ప్రభాకర్‌రావు ఆదేశాలతోనే హార్డ్‌డిస్క్‌ధ్వంసం చేశామని ప్రణీత్‌రావు ఈ మేరకు అధికారులకు చెప్పినట్లు సమాచారం.

2

# వైసీపీ ఓర్వలేక పోతుందని
# తల్లికి వందనంపై
# ఆరోపణలు..
## మంత్రి లోకేష్



ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోంది. ఈ క్రమంలో ప్రభుత్వం ఇటీవల తల్లికి వందనం పథకం అమలు చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పాలనలో అభివృద్ధి జరుగుతుంటే వైసీపీ ఓర్వలేక పోతుందని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విమర్శలు గుప్పించారు.

తల్లికి వందనం లో ఒకే ఆధార్‌తో వందల మంది లబ్ధిదారులంటూ వార్తలు వస్తున్న నేపథ్యంలో మంత్రి లోకేష్ క్లారిటీ ఇచ్చారు. ఈ తరుణంలో తల్లికి వందనం సూపర్ సక్సెస్ అయిందని తల్లుల కళ్లలో ఆనందం చూసి వైఎస్ జగన్ కడుపు మంట మూడింతలు పెరిగిందని మంత్రి లోకేష్ ఎద్దేవా చేశారు. ఈ క్రమంలో మరోసారి మాజీ సీఎం జగన్ ఫేక్ ప్రచారానికి తెరలేపారని మండిపడ్డారు. ఆరుగురు కంటే ఎక్కువ పిల్లలు ఉన్న తల్లులు, లేదా అనాథ శరణాలయాల్లో ఉంటున్న పిల్లలకు ఇంకా డబ్బులు జమ చేయలేదని నారా లోకేష్ వెల్లడించారు. గ్రామ సచివాలయం, లేదా వార్డు సచివాలయం సిబ్బంది ఫీల్డ్ వెరిఫికేషన్ చేసిన తరువాత మాత్రమే వారికి నిధులు విడుదల అవుతాయని మంత్రి తేల్చి చెప్పారు. దొంగ లెక్కలు, డబ్బులు కొట్టేయడం మీ బ్రాండ్ అంటూ గత ప్రభుత్వం పై మంత్రి లోకేష్ ఫైరయ్యారు. మీ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలే అందరూ చేస్తారు అనుకుంటే ఎలా? అని దుయ్యబట్టారు. "మాది ప్రజా ప్రభుత్వం తప్పు చేయం.. చెయ్యనివ్వం" అని మంత్రి లోకేష్ ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు.

అమరావతి, (నినాదం):



# నదిలో కూలిన వంతెన..
## ఇద్దరు మృతి, పలువురి గల్లంతు
## ఆరుగురిని రక్షించిన స్థానికులు
### ఎన్డీఆర్ఎఫ్ బృందాల రెస్క్యూ ఆపరేషన్

ఆదివారం పూట విషాదం చోటుచేసుకుంది. మహారాష్ట్ర పూణే జిల్లాలో ఇంద్రాయణి నదిపై ఉన్న వంతెన అకస్మాత్తుగా కూలిపోయింది. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు ఇద్దరు మరణించగా, పలువురు గల్లంతైనట్లు తెలుస్తోంది.

**పుణె,(నినాదం):** గుజరాత్ ఎయిర్ ఇండియా ఘటన మరువక ముందే.. మహారాష్ట్ర పూణే జిల్లాలో మరో ఘోర విషాదకర ఘటన చోటు చేసుకుంది. ఇంద్రాయణి నదిపై ఉన్న వంతెన కుప్పకూలడంతో ప్రస్తుతం ఇద్దరు మరణించగా, పలువురు గల్లంతయ్యారు. ఈ ఘటన పూణే జిల్లాలోని కుందమల గ్రామ సమీపంలోని పింప్రి చించ్వాడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సమాచారం తెలుసుకున్న స్థానిక పోలీసులు, రక్షణ బృందాలు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు.

**సండే కావడంతో**

గత నాలుగు రోజులుగా పూణే ప్రాంతంలో భారీ వర్షం కురుస్తోంది. అందువల్ల ఇంద్రాయణి నది నీటి ప్రవాహం పెరిగింది. ఆదివారం కావడంతో ఆ ప్రదేశానికి పెద్ద సంఖ్యలో పర్యాటకులు వచ్చారు. దీంతో ఆ పాత వంతెన జనాల బరువు తట్టుకోలేక కూలిపోయిందని అధికారులు ప్రాథమికంగా చెబుతున్నారు. మరోవైపు పర్యాటకుల భద్రత కోసం ప్రభుత్వం ఎటువంటి

02



### అందుకే.. ఆ వంతెన కూలిపోయింది: అజిత్ పవార్

# కూలిన మొబైల్ టవర్



**న్యూఢిల్లీ, (నినాదం):** ఢిల్లీలోని సఫ్దర్‌గంజ్‌లో త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. ఈదురుగాలులతో కూడిన వర్షాలకు 100 అడుగుల ఎత్తైన భారీ మొబైల్ టవర్ నేలకూలింది. ఈ ఘటన తెల్లవారుజామున 4 గంటలకు జరగ్గా.. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. ఎవరికీ గాయాలు కాలేదని, ఆస్తి నష్టం జరగలేదని అధికారులు తెలిపారు

2

## 60,244 కొత్త పోలీస్
# కానిస్టేబుల్ పోస్టులు



**ఉత్తరప్రదేశ్ :** పోలీస్ యూనిఫాంకు ఒక నియమం ఉందని.. 'మీరు శిక్షణలో ఎంత ఎక్కువ చెమటోడిస్తే, జీవితంలో తక్కువ రక్తం చిందిస్తారు' అని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అన్నారు. రాష్ట్రంలో కొత్తగా నియమితులైన పోలీస్ కానిస్టేబుళ్లను ఉద్దేశించి సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. ఇవాళ (ఆదివారం) కొత్తగా ఎంపికైన 60,244 మంది పోలీసు కానిస్టేబుళ్లకు నియామక పత్రాలను సీఎం అందజేశారు.

2

## బీఆర్ఎస్ మీకు
# తోడుగా ఉంది..
### మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి హరీశ్‌రావు కీలక లేఖ



**హైదరాబాద్, (నినాదం):** రాష్ట్ర నీటి హక్కుల కోసం బీఆర్ఎస్ మీకు తోడుగా నిలుస్తుందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వానికి భరోసా ఇచ్చారు. ఈ మేరకు గోదావరి బనకచర్ల అంశంపై నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి ఆదివారం హరీశ్‌రావు లేఖ రాశారు. గోదావరి– బనకచర్ల లింక్ ప్రాజెక్టు వల్ల గోదావరి జలాల్లో తెలంగాణ హక్కులకు తీవ్ర నష్టం కలుగుతుందని హరీశ్‌రావు హెచ్చరించారు.

2



# ఈజీ మనీ..
# నేటి యువత పని

## పొద్దునలేస్తే పేకాట... బెట్టింగులు
## గుట్కా... గంజాయిలపై మక్కువ



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం):

" తల్లిదండ్రుల పెంపక లోపమో లేక సమాజ పోకడల ప్రభావమో తెలియదుగానీ నేటి యువతరం ఈజీ మనీకి అలవాటుపడుతోంది. యువకుల్లో కష్టపడే తత్వం కానరావడంలేదు. జల్సాలకు అలవాటుపడి డబ్బుల కోసం అడ్డదారులు తొక్కుతున్నారు. పేకాట, బెట్టింగులు యువత జీవితంలో భాగమైనాయి. చిన్న వయసులోనే మద్యానికి బానిసలు అవుతున్నారు. డబ్బుల కోసం గుట్టుగా గుట్కా గంజాయి వ్యాపారం కూడా చేస్తున్నారు. "

నేటి యువత రంలో కష్టపడే స్వభావం కనుమరుగైపో తోంది. ఈజీ మనీకి అలవాటు పడుతు న్నారు. ఒకవైపు పేకాట, మరోవైపు బెట్టింగులు యువత జీవితంలో భాగమై నాయి. ఈ తరహా వ్యసనా లతో యువత పెడదారి పడుతోంది. ఫలితంగా జీవితాలను చేజేతులా నాశనం చేసుకుంటున్నారు. పేకాటరాయుళ్ళకి సరైన తిండి, నిద్ర కూడా ఉండటం లేదంటే అతిశయోక్తి కాదు. రేయింబవళ్ళు పేకాటకు బానిసలై ఎక్కడ ఆట పెడితే అక్కడకు పరుగులు తీస్తున్నారు. డ్యూటీ మాదిరిగా అదే వారి ప్రపంచం. ఆటలో డబ్బు వచ్చిన రోజు జల్సా చేయడం, పోతే పేకాట కోసం వస్తువులు తాకట్టు లేదా అమ్మకం అన్నట్లుగా మధ్యతరగతి పేకాటరాయుళ్ళ బ్రతుకులు తయారైనాయి. అయినప్పటికీ పేకాట లేకపోతే చేతులు దురద అన్నట్లుగా ఉండలేని పరిస్థితి. కలలో కూడా కొందరు ఆటనే కలవరిస్తున్నారని కుటుంబ సభ్యులు చెబుతు న్నారంటే యువకులు పేకాటకి ఎంతగా అంకితం అయ్యారో ఊహించవచ్చు.

**ఆన్‌లైన్ బెట్టింగ్‌ల జోరు**

ఇక బెట్టింగుల గురించి చెప్పాల్సిన పనిలేదు. నేటి యువతరానికి ఆన్‌లైన్ బెట్టింగ్ అతి పెద్ద వ్యసనంగా తయారైంది. ఒకరిని చూసి మరొకరు ఆ ఊబిలోకి దిగుతున్నారు.

ఒకప్పుడు పట్టణ ప్రాంతాలకే పరిమితమైన బెట్టింగ్ టీమ్‌లు ఇపుడు పల్లెల్లోకి విస్తరించాయి. దీంతో వేలు, లక్షలు బెట్టింగులు పెట్టి డబ్బులు పోగొట్టుకొని అప్పులపాలు అవుతున్నారు. అయినా ఈ వ్యసనం మాత్రం

02

# ప్రభుత్వ బడుల్లో
# అత్యాధునిక సాంకేతిక బోధన..
### ఎన్జీవోలతో విద్యాశాఖ ఒప్పందం

2

**హైదరాబాద్, (నినాదం):** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో ప్రముఖ ఎన్‌జీవో సంస్థలతో రాష్ట్ర విద్యాశాఖ ఎంవోయూలు కుదుర్చుకుంది. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక బోధనా సేవలను ఉచితంగా అందించాలన్న లక్ష్యంతో ఎంవోయూ కుదుర్చుకున్నట్లు విద్యాశాఖ తెలిపింది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన ఆరు ప్రముఖ సంస్థల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో అధునాతన ఎడ్ టెక్ సదుపాయాలను ప్రభుత్వం కల్పించనుంది.





# బాసరలో విషాదం..
### ఐదుగురు హైదరాబాద్ యువకుల మృతి

**ముథోల్,(నినాదం):** నిర్మల్ జిల్లా బాసరలో విషాదం చోటు చేసుకుంది. గోదావరిలో స్నా నానికి దిగి ఐదుగురు యువ కులు మృతిచెందారు. మృతు లంతా ఒకే కుటుంబానికి చెందినవారు. వారిని హైదరా బాద్‌లోని బేగంబజార్‌కు చెందిన

02

## ప్రాణాలు ఎలాగూ
# మిగల్లేదు..
### కనీసం మృతదేహాలైనా ఇవ్వండి!
### కొనసాగుతున్న డీఎన్ఏ పరీక్షలు..
### 47 మృతదేహాలు గుర్తింపు

02



**అహ్మదాబాద్, (నినాదం):** అహ్మదాబాద్ ఘోర విమాన ప్రమాద ఘట నలో సజీవ దహనమైన వారి మృతదేహాలను గుర్తించడం కష్టతరమ వుతోంది. శరీరాలు ఛిద్రమైపోవడంతో అవి ఎవరివో తేల్చడం కత్తిమీద సాములా మారింది. ప్రతి శరీరభాగానికి డీఎన్ఏ టెస్టులు చేయాల్సి రావడంతో ఎక్కువ సమయం తీసుకుంటోంది.

# బీఆర్ఎస్ మీకు తోడుగా ఉంది.. మంత్రి ఉత్తమ్‌కి హరీశ్‌రావు కీలక లేఖ



హైదరాబాద్, (నినాదం): రాష్ట్ర నీటి హక్కుల కోసం బీఆర్ఎస్ మీకు తోడుగా నిలుస్తుందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వానికి భరోసా ఇచ్చారు. ఈ మేరకు గోదావరి బనకచర్ల అంశంపై నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి కి ఆదివారం హరీశ్ రావు లేఖ రాశారు. గోదావరి- బనకచర్ల లింక్ ప్రాజెక్టు వల్ల గోదావరి జలాల్లో తెలంగాణ హక్కులకు తీవ్ర నష్టం కలుగుతుందని హరీశ్‌రావు హెచ్చరించారు. ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించిన 200 టీఎంసీల గోదావరి నీటిని బనకచర్ల వరకు తరలించేందుకు మూడు దశల్లో (ప్రాజెక్టు డిజైన్, కేంద్రానికి పీఎఫ్ఆర్(ప్రీ ఫీజిబిలిటీ రిపోర్ట్) సమర్పించడం తెలంగాణ నీటి హక్కులకు కాలరాయడమేనని తెలిపారు. ఈ ప్రాజెక్టును కేంద్రం ఆమోదించేలోపే, తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు రావాల్సి ఉండగా, ఏపీ యూనిలేటరల్‌గా ముందుకెళ్తుండటం అన్యాయమన్నారు. ఏపీ తీసుకుంటున్న చర్యలు 2014 రాష్ట్ర పునర్విభజన చట్టంతో పాటు నదీ జలాల బోర్డుల నియమాలను ఉల్లంఘించడమేనని వివరించారు. వెంటనే అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరాలని విజ్ఞప్తి చేశారు. గోదావరి జలాల్లో 969 టీఎంసీల తెలంగాణ వాటాలో ఇప్పటివరకు వినియోగం 600 టీఎంసీలకు పెరిగిందన్నారు. గోదావరి నదిపై రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన మేడిగడ్డ, సీతమ్మసాగర్, సమ్మక్కసాగర్ వంటి బ్యారేజీలు, 19 లక్షల ఎకరాల స్థిరీకరణతో గోదావరి బేసిన్ అభివృద్ధి.. చెరువులు, చెక్ డ్యాములు, మిషన్ కాకతీయ, కాల్వల ద్వారా గోదావరి నీటిని వ్యవసాయానికి వినియోగంలోకి తేవడం జరిగిందని తెలిపారు. కాళేశ్వరం ఎత్తిపోతల అదనపు నివేదిక, సమ్మక్కసాగర్, వార్ధా (బీఆర్ అంబేద్కర్ ప్రాజెక్టు) తెలంగాణ ప్రాజెక్టుల డీపీఆర్‌లు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఇక, పోలవరం ద్వారా 80 టీఎంసీలు కృష్ణా డెల్టాకు తరలించినట్లయితే.. తెలంగాణకు కృష్ణా జలాల్లో అదనంగా 157.5 టీఎంసీలు హక్కుగా లభించాల్సిన వాటా అని తెలిపారు. ఈ 157.5 టీఎంసీలను నికర జలాల కేటాయింపులలో పాత ప్రాజెక్టులకు వాడుకునే వెసులుబాటు తెలంగాణకు కలుగుతుందన్నారు. ఎస్ఎల్‌బీసీ, కల్వకుర్తి, నెట్టెంపాడు, పాలమూరు-రంగారెడ్డి, డిండి ప్రాజెక్టులకు నీటిని వినియోగించుకోవచ్చన్నారు. ఏపీ వానాకాలపు వరదజలాలే తరలిస్తున్నప్పటికీ, గోదావరి ట్రిబ్యునల్ అవార్డ్ లో "ఓవర్ ఫ్లోవింగ్" అనే పదమే ఉన్నదని నిపుణుల అభిప్రాయం అని తెలిపారు. అదనపు జలాలు అనే అంశం గోదావరి అవార్డులో లేదన్నారు. బ్రిజేష్ ట్రిబ్యునల్ ముందు తెలంగాణకు ఈ 157.5 టీఎంసీలు అదనపు వాటాలు కోరాలని, న్యాయ నిపుణులతో చర్చించి తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు. ఏపీ ఈ పథకాన్ని అంగీకరిస్తే గోదావరి-బనకచర్ల లింక్ పై తెలంగాణ సానుకూలంగా పరిశీలించవచ్చని ఇంజనీర్ నిపుణులు సూచనలు చేసినట్లు వెల్లడించారు.

# ఎల్బీనగర్‌లో దారుణం.. ఇద్దరు సజీవ దహనం..

హైదరాబాద్, (నినాదం): ఎల్బీనగర్‌లో దారుణం జరిగింది. విద్యుత్ తీగలు తెగిపడి ఫుట్‌పాత్‌పై నిద్రపోతున్న ఇద్దరు అక్కడికక్కడే సజీవ దహనం అయ్యారు. 11కేవీ విద్యుత్ తీగలు తెగిపడటంతో ఈ ప్రమాదం జరిగింది. ఆ సమయంలో ఓ ఆలయం వద్ద నిద్రపోతున్న ఇద్దరిపై కరెంట్ తీగలు పడ్డాయి. మంటలు చెలరేగడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. వెంటనే పోలీసులు, విద్యుత్ అధికారులకు సమాచారం అందించారు. వెం టనే సంఘటన ప్రదేశానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఓ వీధి కుక్క సంఘటన స్థలంలో మృతి చెందింది. జరిగిన ప్రమాదానికి సంబంధించి విద్యుత్ అధికారులు ఎలక్ట్రికల్ లైన్‌ను పరిశీలిస్తున్నారు.ఆ సమయంలో విద్యుత్ అధికారులు కరెంట్ నిలిపివేయడంతో పెను ప్రమాదం తప్పింది. హై టెన్షన్ కరెంట్ వైర్ బ్రేకింగ్ తెగిపోవడంతో ఘటన జరిగినట్లు ప్రాథమిక సమాచారం. ఫుట్‌పాత్‌పై పడుకున్న వ్యక్తుల వివరాలు తెలియాల్సి ఉంది. వారు భిక్షాటన చేసుకునే వారిగా తెలియవచ్చింది. ఇద్దరి మృత దేహాలు పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించిన ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# బీఆర్ఎస్ మీకు తోడుగా ఉంది..

### మంత్రి ఉత్తమ్‌కు హరీశ్‌రావు కీలక లేఖ

హైదరాబాద్, (నినాదం): రాష్ట్ర నీటి హక్కుల కోసం బీఆర్ఎస్ మీకు తోడుగా నిలుస్తుందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వానికి భరోసా ఇచ్చారు. ఈ మేరకు గోదావరి బనకచర్ల అంశంపై నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆదివారం హరీశ్ రావు లేఖ రాశారు. గోదావరి – బనకచర్ల లింక్ ప్రాజెక్టు వల్ల గోదావరి జలాల్లో తెలంగాణ హక్కులకు తీవ్ర నష్టం కలుగుతుందని హరీశ్‌రావు హెచ్చరించారు. ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించిన 200 టీఎంసీల గోదావరి నీటిని బనకచర్ల వరకు తరలించేందుకు మూడు దశల్లో (ప్రాజెక్టు డిజైన్, కేంద్రానికి పీఎఫ్ఆర్(ప్రీ ఫీజిబిలిటీ రిపోర్ట్) సమర్పించడం తెలంగాణ నీటి హక్కులకు కాలరాయడమేనని తెలిపారు. ఈ ప్రాజెక్టును కేంద్రం ఆమోదించేలోపే, తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు రావాల్సి ఉండగా, ఏపీ యూనిలేటరల్‌గా ముందుకెళ్తుండటం అన్యాయమన్నారు. ఏపీ తీసుకుంటున్న చర్యలు 2014 రాష్ట్ర పునర్విభజన చట్టంతో పాటు నదీ జలాల బోర్డుల నియమాలను ఉల్లంఘించడమేనని వివరించారు.

# బీసీలకు రిజర్వేషన్ ఇవ్వకుండా స్థానిక ఎన్నికలు ఎలా నిర్వహిస్తారు?:

### మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



హైదరాబాద్,(నినాదం):స్థానిక ఎన్నికలు రాబోతున్నా యని ప్రకటించడం బీసీలకు చేస్తున్న అన్యాయం అని భారాస నేత, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ విమర్శించారు. బీసీ రిజర్వేషన్ బిల్లుపై ప్రధానితో ఎందుకు మాట్లా డలేదని ప్రశ్నించారు. రిజర్వేషన్ల పై బీసీలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దగా చేస్తోందని దుయ్యబట్టారు. బిల్లును కేంద్రానికి పంపి చేతు లు దులుపుకోవడం సరికాదన్నారు. రిజర్వేషన్ ఇవ్వకుండా స్థానిక ఎన్నికలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. ప్రజలను మళ్లీ మోసం చేసే ప్రయత్నం చేస్తున్నా రన్నారు. అక్కరకు రాని పదవులే బీసీలకు ఇస్తున్నారని శ్రీనివాస్ గౌడ్ చెప్పారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు..

కాగా తాజాగా జరిగిన ప్రభాకర్‌రావు విచారణలో కీలక అంశాలు వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తుంది. ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్ ఆధారంగా సిట్ అధికారులు ప్రశ్నలు వేయగా.. కీలక విష యాలు ప్రభాకర్‌రావు వెల్లడించారు. మూడు రోజుల్లో 27 గంటల పాటు ప్రభాకర్‌రావు విచారణ జరిగింది. ఈ విచా రణలో భాగంగా.. ప్రభాకర్‌రావు ఫోన్‌లను సిట్ అధికారులు పరిశీలించారు. అనంతరం తన పై అధికారుల ఆదేశాలతోనే ట్యాపింగ్ జరిగిందని ప్రభాకర్ రావు సిట్ అధికారులకు తెలి పారు. అలాగే రివ్యూ కమిటీ అన్ని విషయాలు తెలుసు అని చెప్పినట్లు సమాచారం అందుతుంది. కాగా ఎల్లుండి మరోసారి ప్రభాకర్ రావు విచారణకు రావాలని సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. అలాగే ట్యాపింగ్ బాధితుల స్టేట్‌మెంట్లను సిట్ అధికారులు తీసుకోనున్నట్లు తెలుస్తుంది.

# బాసరలో విషాదం..

రాకేశ్, వినోద్, మదన్, రుతిక్, భరత్‌గా గుర్తించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం భైంసా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆదివారం ఉదయం 18 మంది కుటుంబ సభ్యులు బాసరకు వచ్చారు. అమ్మవారి దర్శనానికి ముందు గోదావరి నదిలో పుణ్యస్నానాలు చేయడానికి బోటుపై నది మధ్యలోకి వెళ్లారు. ఈక్రమంలో అయిదుగురు నీటమునిగి మృతి చెందారు. స్థానికులు, గజ ఈతగాళ్ల సహాయంతో మృతదేహాలను బయటికి తీశారు. సీఐ మల్లేశ్, ఎస్సై శ్రీనివాస్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# నెలాఖరులోగా ఎన్నికల షెడ్యూల్

ఇస్తామని చెప్పారు. తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు.. ఆ తర్వాత సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో వివిధ ప్రాంతాల ముఖ్యనేతలతో మంత్రి సమావేశం నిర్వహించారు. స్థానిక ఎన్నికలకు 15 రోజుల గడువు మాత్రమే ఉందని..కాంగ్రెస్ శ్రేణులు సిద్ధం కావాలని పొంగులేటి సూచించారు. గ్రామాల్లో చిన్న చిన్న లోటుపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకుని ముందుకెళ్లాలని చెప్పారు. గెలిచే అవకాశాలు ఉన్న అభ్యర్థులనే ఎంపిక చేస్తామన్నారు. వారం రోజుల్లో 'రైతు భరోసా', సన్నాలకు బోనస్‌ను రైతుల ఖాతాల్లో జమచేస్తామన్నారు. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత స్థానిక నేతలదేనని చెప్పారు.

# నదిలో కూలిన వంతెన..

చర్యలూ తీసుకోలేదని పలువురు ఆరోపిస్తు న్నారు. కుండమల ఒక పర్యాటక ప్రదేశం.ఈ ప్రాంతం ప్రమాదకరం"మని చెబుతారు. కానీ వర్షాకాలంలో ముఖ్యంగా శని, ఆదివారాల్లో ఈ ప్రదేశం పర్యాటకులతో బిజీగా మారిపోతుంది.

**సహాయక చర్యలు**

ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. పింప్రి-చించ్వాడ్ పోలీసులు, స్థానిక అధికారులు, నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలు రక్షణ కార్యకలాపాల్లో పాల్గొంటున్నాయి. గల్లంతైన వ్యక్తుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. మహారాష్ట్ర ప్రభుత్వం ఈ ఘటనను సీరియస్‌గా తీసుకుని, వెంటనే సహాయక చర్యలను ముమ్మరం చేయాలని ఆదేశించింది.

**అందుకే.. ఆ వంతెన కూలిపోయింది**

మహారాష్ట్రలోని ఇంద్రాయణి నదిపై వంతెన కూలిపోయిన ఘటనపై రాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ స్పందించారు. వంతెన కూలిపోవడానికి గల కారణాలు తెలిపారు. ఏళ్ల కిందట నిర్మించిన ఈ ఇనుప వంతెన తుప్పు పట్టడం వల్లే కూలిపోయిందని అన్నారు. "పుణె జిల్లాలోని ఇంద్రాయణి నది ఉన్న ఆ వంతెనను ఏళ్ల కిందట ఇనుముతో నిర్మించారు. మాకు అందిన సమాచా రం ప్రకారం.. రాష్ట్రంలో కురిసిన వర్షం కారణంగా అది బాగా తుప్పు పట్టింది. అది కూలిపోయే సమయంలో అధిక సంఖ్యలో జనం దానిపై ఉండడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. నదిపై కొత్త వంతెన నిర్మించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది" అని అజిత్ పవార్ పేర్కొన్నారు. మరో వైపు, ఈ ఘటనపై సీఎం దేవేంద్ర ఫడణవీస్ స్పందిం చారు. ప్రమాదంపై విచారణ వ్యక్తం చేశారు. గల్లంతైన వారి ఆచూకీ గుర్తించేందుకు సంబంధిత సహాయక బృందం చర్యలు కొనసాగిస్తోందని తెలిపారు.

# 17 నుంచి టీజీ ఈసెట్‌సర్టిఫికెట్ వెరిఫికేషన్

హైదరాబాద్, (నినాదం): టీజీఈసెట్ 2025 మొదటి దశ కౌన్సెలింగ్ కు సంబంధించి ఈ నెల 17 నుంచి 19 వరకు స్లాట్ బుక్ చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికేట్ వెరిఫికేషన్ నిర్వహించనున్నట్లు టీజీఈసెట్ కన్వీనర్ ఒక ప్రకటనలో తెలిపారు. 14న ప్రాసెసింగ్ ఫీజు, స్లాట్ బుకింగ్ కు అవకాశం కల్పించారు. ఈ నెల 17 నుంచి 21 వరకు సర్టిఫికేట్ వెరిఫికేషన్ తర్వాత ఆప్షన్ల ఎంపికకు అవకాశం కల్పించారు. ఈ నెల 25 లోపు సీట్ల కేటాయింపు ఉంటుందని తెలిపారు. తొందరగా స్లాట్ బుక్ చేసుకుని, సర్టిఫికేట్ వెరిఫికేషన్‌కు హాజరైన అభ్యర్థులకు ఆప్షన్లు ఎంపిక చేసుకోవడానికి ఎక్కువ సమయం ఉంటుంది. కాబట్టి, అభ్యర్థులు, తల్లిదండ్రులు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి, వెంటనే స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు https://tgecet.nic.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు. టీజీఈసెట్-2025 ద్వారా మొత్తం 13,013 సీట్లు అందుబాటులో ఉన్నాయి.

# ఈజీ మనీ..నేటి యువత పని

మానడంలేదు. ఎక్కడ పోగొట్టు కున్నామో అక్కడే రాబట్టుకోవాలనే కసితో బెట్టింగ్‌లు పెట్టి యువకులు ఆర్థికంగా కుదేలు అవుతున్నారు. ఇలాంటి వ్యసనాలు యువత జీవితాలను నాశనం చేస్తున్నాయి. వారి కుటుంబాలను వీథిన పడేస్తున్నాయి. పేకాట, బెట్టింగ్ టెన్షన్స్ భరించలేక యువతరం మద్యానికి బానిస అవుతున్నారు. మద్యం పుచ్చుకుంటే కాసింత వత్తిడి తగ్గుతోందని సమర్థించుకుంటూ ఫుల్లుగా త్రాగి ఇల్లు గుల్ల చేసుకోవడంతోపాటు చేజేతులా ఆరోగ్యం పాడుచేసుకుంటున్నారు. మితిమిరీన మద్యం వలన అవయవాలు దెబ్బతిని యుక్త వయసులో మరణించి కుటుంబాలను అనాథలను చేస్తున్నారు. చూస్తుండగానే మిత్రులను కోల్పోతున్నా యువతరంలో కనీస మార్పు రావడంలేదు.

**గుట్కా.. గంజాయిలపై యువత కన్ను**

ప్రభుత్వ నిషేధిత ప్రాణాంతక గుట్కా, గంజాయి వంటివి ఈజీ మనీ కోసం నేటి యువతరం ఎంచుకున్న మరో అడ్డదారి వ్యాపారాలని చెప్పవచ్చు. ఇటీవల గ్రామీణ యువతకి ఇవి వ్యసనంలా తయారైనాయి. కష్టపడే స్వభావం విడిచిపెట్టి వేగంగా డబ్బు సంపాదన ధ్యేయంగా కొందరు యువకులు గంజాయి వ్యాపారాలకు అలవాటుపడి ఈజీగా వచ్చిన డబ్బుతో మందు, విందు, పొందు అన్నట్లుగా ఎంజాయ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే గంజాయి మత్తుకి అలవాటుపడిన యువత అనారోగ్యం పాలవుతుంటే గంజాయి తెచ్చి యువతకి అమ్ముతున్న వారు మాత్రం చూస్తుండగా కుబేరులు అవుతున్నారు. ఏజెన్సీ మండలాలకు కొందరు యదేశ్చగా కార్లలో గంజాయి తీసుకొచ్చి రహస్యంగా భద్రపర్చి రాత్రివేళ మత్తుకు బానిసైన యువకులకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నారు. కొందరు గంజాయి వ్యాపారుల జీవితాలు కార్లు, షికార్లు అన్నట్లుగా సాగిపోతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. భద్రాచలం, పాల్వంచ, కొత్తగూడెం పట్టణాలలో గంజాయి రవాణాపై నిఘా పెరగడంతో వ్యాపారులు రూటుమార్చి ఆంధ్రా నుంచి అటవీమార్గం గుండా దుమ్ముగూడెం (ఆర్లగూడెం) చర్ల మీదుగా వరంగల్, హైదరాబాద్‌లకు తరలిస్తున్నట్లు తెలుస్తోంది. ఏజెన్సీలో కొన్ని కిరాయి కార్లు కేవలం గంజాయి రవాణాకే ఉపయోగిస్తున్నట్లుగా ఆరోపణలు ఉన్నాయి. ఏజెన్సీ పోలీసుల దృష్టంతా ప్రస్తుతం మావోయిస్టుల నిర్మూలనపైనే నెలకొనడంతో గంజాయి రవాణాదారులు అది అందివచ్చిన అవకాశంగా భావిస్తున్నారు.

**ఏజెన్సీలో రేయింబవళ్ళు ఖాకీల నిఘా**

ప్రభుత్వం సంఘ వ్యతిరేక శక్తులుగా భావించే మావోయిస్టుల నిర్మూలనపై ప్రత్యేక దృష్టి పెట్టిన ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర సరిహద్దు తెలంగాణ ప్రాంత పోలీసులు నేరాల నియంత్రణలో భాగంగా సమాజంలో జరిగే అసాంఘిక, చట్ట వ్యతిరేక పనులపైన కూడా నిఘా పెట్టారు. రాత్రిపూట గ్రామ గస్తీలో భాగంగా ఇటీవల చర్ల పోలీసులు అర్ధరాత్రి వరకు రోడ్లపై అల్లరిచిల్లరిగా తిరుగుతున్న యువకులను గుర్తించి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇచ్చారు. అందులో భాగంగా అర్ధరాత్రి వరకు పిల్లలు ఇంటికి రాకుంటే తల్లిదండ్రులు పట్టించుకోరా అని సున్నితంగా పేరెంట్స్‌ని మందలించినట్లు తెలిసింది. మద్యం, గంజాయిలకు అలవాటు పడిన యువకులే అర్ధరాత్రి వరకు రోడ్లపై హల్‌చల్ చేస్తున్నట్లుగా ఆరోపణలు లేకపోలేదు. త్రాగుబోతుల మూలంగా తెల్లవార్లు కొన్ని బెల్ట్ షాపులు తెరిచి ఉంచక తప్పడం లేదు. త్రాగుబోతుల నడుమ మాటామాటా పెరిగి గొడవలు అవుతున్నట్లుగా సమాచారం. అందుకే చర్ల పోలీసులు నిఘా తీవ్రతరం చేసి యువత పెడదారి పట్టి చెడిపోకుండా సాధ్యమైన మేరకు చర్యలు చేపట్టారు....

# ప్రభుత్వ బడుల్లో అత్యాధునిక సాంకేతిక బోధన..

### ఎన్జీవోలతో విద్యాశాఖ ఒప్పందం



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో ప్రముఖ ఎన్‌జీవో సంస్థలతో రాష్ట్ర విద్యాశాఖ ఎంవోయూలు కుదుర్చుకుంది. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక బోధనా సేవలను ఉచితంగా అందించాలన్న లక్ష్యంతో ఎంవోయూ కుదుర్చుకున్నట్టు విద్యాశాఖ తెలిపింది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన ఆరు ప్రముఖ సంస్థల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో అధునాతన ఎడ్ టెక్ సదుపాయాలను ప్రభుత్వం కల్పించనుంది. ఇందుకు నందన్ నీలేకని నేతృత్వంలోని ఏక్ స్టెప్ ఫౌండేషన్, డాక్టర్ సునీతా కృష్ణన్ నేతృత్వంలోని ప్రజ్వల ఫౌండేషన్, అలక్ పాండే ఆధ్వర్యంలో ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ, షోయబ్‌దార్ నిర్వహిస్తోన్న పైజామ్ ఫౌండేషన్, సఫీనా హుస్సేన్ ఆధ్వర్యంలోనే ఎడ్యుకేట్ గర్ల్స్ లాంటి పేరొందిన సంస్థలతో విద్యాశాఖ ఎంవోయూ కుదుర్చుకొంది. రాష్ట్రంలో విద్యా నాణ్యతా ప్రమాణాలను మెరుగుపరచాలన్న సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా విద్యాశాఖ ఈ నిర్ణయం తీసుకుంది. ప్రజాప్రభుత్వం అమలు చేస్తోన్న కార్యక్రమాలు, పథకాలకు ఆకర్షితులై రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు వివిధ సంస్థలు ముందుకొస్తున్నాయని ప్రభుత్వం తెలిపింది. నందన్ నీలేకని నేతృత్వంలో ఏక్ స్టెప్ ఫౌండేషన్ కృత్రిమ మేధ ఆధారిత ఫ్లాట్‌ఫామ్‌తో 540 పాఠశాలల్లో పనిచేస్తుంది. ఇకపై 33 జిల్లాల పరిధిలో 5వేలకు పైగా ప్రాథమిక పాఠశాలలకు విస్తరించనుంది. మూడో తరగతి నుంచి ఐదో తరగతి వరకు తెలుగు, ఇంగ్లీష్ భాషలతో పాటు మ్యాథ్స్ బేసిక్స్‌ను ఈ సంస్థ అందిస్తుంది.

# మంచి మనసు చాటుకున్న మాజీ మంత్రి రోజా

అమరావతి, (నినాదం): ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, వైసీపీ మహిళా నేత రోజా ( మంచి మనసు చాటుకున్నారు. ఓ విద్యార్థికి ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు వచ్చారు రోజా. విజయపురం మండలం ఆలపాకం గ్రామానికి చెందిన రంగనాథ రెడ్డి కుమార్తె జయ శ్రీ నీట్ ప్రవేశ పరీక్షలో మంచి మార్కులు సాధించారు. ఈ నీట్ పరీక్షలో 95.86%తో ఏకంగా 471 మార్కులు సాధించారు జయ శ్రీ. ఈ నేపథ్యంలోనే విద్యార్థిని జయ శ్రీని అభినందించారు మాజీ మంత్రి రోజా. అనంతరం ఆమెకు భరోసా కల్పించారు. మెడిసిన్ చదువుకు అయ్యే ఖర్చులు మొత్తం తామే చెల్లిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఇక నుంచి ఎలాంటి అవసరం ఉన్న తనను... సంప్రదించాలని.. విద్యార్థిని తల్లిదండ్రులకు కూడా స్పష్టం చేశారు. ఇక మాజీ మంత్రి రోజా ఇచ్చిన భరోసా నేపథ్యంలో.. జయశ్రీ అలాగే ఆమె కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు.



# పొగాకు బోర్డు ద్వారా రూ.150 కోట్లు కేటాయించండి



మ్యాంగో పల్ప్ పై జీఎస్టీ తగ్గింపుపై అంశాలపై సీఎం.. కేంద్ర మంత్రికి వినతి పత్రం అందించారు. హెచ్చీ బర్లీ పొగాకు కొనుగోళ్లు, పామాయిల్ పై దిగుమతి సుంకం తగ్గింపు, ఆక్వా ఎగుమతులు, మ్యాంగో పల్ప్ పై జీఎస్టీ తగ్గింపుపై చర్చ జరిగింది. టొబాకో బోర్డు ద్వారా ఏపీలో పొగాకు కొనుగోళ్ల నిమిత్తం రూ.150 కోట్లు కేటాయించాలని ముఖ్యమంత్రి కోరారు. పొగాకు ధరలు తగ్గిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వమే రూ.300 కోట్లతో 20 మిలియన్ కేజీలు కొనుగోలు చేస్తున్నట్టు వెల్లడించారు. బాపట్ల, గుంటూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో ఏడు చోట్ల పొగాకు కొనుగో లు కేంద్రాలను ఏర్పాటు చేశామని సీఎం వివరించారు. పొగాకు ఉత్పత్తి, మార్కెటింగ్ వంటి అంశాలను టొబాకో బోర్డు ద్వారా నియంత్రించేలా చట్టసవరణ చేయాలని కోరారు. ఆయిల్ పాం దిగుమతి సుంకాన్ని 10 శాతానికి తగ్గించడంపై పున రాలోచన చేయాలన్నారు. దిగుమతి సుంకం తగ్గించడం వల్ల రాష్ట్రంలోని పామాయిల్ రైతులకు సరైన ధర రావడం లేదని.. తీవ్రంగా నష్టపోతారని కేంద్ర మంత్రికి వివరించిచారు. దిగుమతి సుంకం తగ్గింపు నిర్ణయం.. కేంద్రం నిర్దేశించిన నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ లక్ష్యాలకు కూడా ఇబ్బందికరంగా ఉంటుందనే విషయాన్ని గుర్తు చేశారు. ఆక్వా ఎగుమతులపై అమెరికా విధించిన సుంకాల విషయంలో ఆ దేశంతో చర్చలు జరపాలని సూచించారు. సీఫుడ్ పై అమెరికా విధించిన 27 శాతం సుంకాలు ఏపీలోని 8 లక్షల మంది ఆక్వా రైతులపై ప్రభావితం చూపుతోందని వెల్లడించారు. ఏపీ ఆక్వా రైతులపై ఈ భారాన్ని తగ్గించేలా చొరవ తీసుకోవాలని కోరారు. అదేవిధంగా మ్యాంగో పల్ప్ పై జీఎస్టీని 12 నుంచి 5 శాతానికి తగ్గించాలన్నారు. ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లినట్టు పీయూష్ గోయల్ కు చంద్రబాబు నాయుడు చెప్పారు.

# ప్రాణాలు ఎలాగూ మిగల్లేదు..



అహ్మదాబాద్, (నినాదం): అహ్మదాబాద్ ఘోర విమాన ప్రమాద ఘటనలోసజీవ దహనమైన వారి మృతదేహాలను గుర్తించడం కష్టతరమవుతోంది. శరీరాలు ఛిద్రమైపోవడంతో అవి ఎవరివో తేల్చడం కత్తిమీద సాములా మారింది. ప్రతి శరీరభాగానికి డీఎన్ఏ టెస్టులు చేయాల్సి రావడంతో ఎక్కువ సమయం తీసుకుంటోంది. మరోవైపు మాంసపు ముద్దలు ఇచ్చి.. 'ఇవి మీ వారివే' అని వైద్యులు చెబుతుంటే.. బంధువులు అంగీకరించలేకపోతున్నారు. ఒకట్రెండు ముక్కలు కాకుండా పూర్తి మృతదేహాలను అప్పగిస్తే అంత్యక్రియలైనా గౌరవంగా నిర్వహించుకుంటామంటూ వారు పడుతున్న ఆవేదన గుండెల్ని మెలిపెడుతోంది. డీఎన్ఏ పరీక్షలు నిర్వహిస్తున్న అహ్మదాబాద్‌లోని సివిల్ ఆస్పత్రిలోని శవాగారం వద్ద.. మృతదేహాన్ని తీసుకొచ్చే సంచీలో రెండు తలలు ఉండటం వివాదానికి తావిచ్చింది. అప్రమత్తమైన వైద్యాధికారులు వెంటనే మరోసారి డీఎన్ఏ పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. తన కుటుంబ సభ్యుల అవశేషాలన్నీ అప్పగించమని ఓ వ్యక్తి అధికారులను వేడుకున్నారు. అయితే, అది సాధ్యం కాదని అతి కష్టం మీద ఆయనను అధికారులు ఒప్పించారు. కష్టమని తెలిసినా.. ఆత్మీయులను కోల్పోయిన బాధలో బాధిత కుటుంబీకులు వైద్యులను ప్రాధేయపడుతున్న తీరు కన్నీరు తెప్పిస్తోంది. ఓ వైపు కుటుంబీకులను కోల్పోయామన్న బాధ, మరోవైపు కనీసం వారి మృతదేహాలను కూడా ఇంటికి తీసుకెళ్లలేకపోతున్నామన్న ఆవేదనతో ఆస్పత్రి ఆవరణలో పరిస్థితి హృదయవిదారకంగా మారింది. విమాన ప్రమాదంలో మృతి చెందినవారి మృతదేహాలను అహ్మదాబాద్‌లోని 1200 పడకల సివిల్ ఆస్పత్రిలో భద్రపరిచారు. రక్తసంబంధీకుల నుంచి డీఎన్ఏ నమూనాలను సేకరించి, మృతదేహాల నమూనాలతో సరిపోల్చి.. బంధువులకు అప్పగిస్తున్నారు. ఇప్పటి వరకు 14 మంది మృతుల డీఎన్ఏను వారి కుటుంబ సభ్యుల జన్యు పరీక్షలతో సరిపోలినట్లు అధికారులు వెల్లడించారు. డీఎన్ఏ పరీక్షతో పనిలేకుండా బంధువులు గుర్తుపట్టిన 8 మృతదేహాలను ఇప్పటికే వారి వారి కుటుంబసభ్యులకు అప్పగించారు. వీలైనంత వరకు మిగతా మృతుల డీఎన్ఏను గుర్తించేందుకు అధికారులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. బాధితుల కుటుంబాలతో సమన్వయం చేసుకోవడానికి 230 బృందాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.

# కొనసాగుతున్న డీఎన్ఏ పరీక్షలు..

అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పో యిన వారిని గుర్తించేందుకు డీఎన్ఏ పరీక్షలు కొనసాగుతున్నాయి. బాధిత కుటుంబ సభ్యుల డీఎన్ఏ నమూనాతో పోల్చి చూసే ప్రక్రియ మూడు రోజులుగా కొనసాగుతోంది. ఇప్పటివరకు 47 మందిని గుర్తించగా.. 24 మృతదేహాలను వారి కుటుంబీకులకు అప్పగించినట్లు అధికారులు వెల్లడించారు. వీరిలో గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాలకు చెందినవారే ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు.విమానంలో మొత్తం 242 మందికిగాను 241 మంది చనిపోయారు. వీరితోపాటు 29 మంది వైద్య విద్యార్థులు, స్థానికులు ప్రాణాలు కోల్పోగా.. అనేక మృతదేహాలు గుర్తుపట్టకుండా కాలిపోయాయి. దీంతో డీఎన్ఏ పరీక్షలు అనివార్యమయ్యాయి. ఈ ప్రక్రియ సుదీర్ఘ సమయం పడుతుండటంతో బాధిత కుటుంబాలు వేచిచూస్తున్నారు.

ఘటనా స్థలానికి పీకే మిశ్రా..

విమాన ప్రమాద ఘటనా ప్రదేశాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రిన్సిపల్ సెక్రటరీ పీకే మిశ్రా పరిశీలించారు. అనంతరం చికిత్స తీసుకుంటున్న బాధితులు, వారి కుటుంబీకులను పరామర్శించారు. వారికి అందుతున్న సాయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆ సందర్భంగా ఘటనకు సంబంధించిన వివరాలను రాష్ట్ర అధికారులు ఆయనకు వివరించారు.

# 60,244 కొత్త కానిస్టేబుల్ పోస్టులు

పోలీస్ యూనిఫాంకు ఒక నియమం ఉందని.. 'మీరు శిక్షణలో ఎంత ఎక్కువ చెమటోడిస్తే, జీవితంలో తక్కువ రక్తం చిందిస్తారు' అని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అన్నారు. రాష్ట్రంలో కొత్తగా నియమితులైన పోలీస్ కానిస్టేబుళ్లను ఉద్దేశించి సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. ఇవాళ (ఆదివారం) కొత్తగా ఎంపికైన 60,244 మంది పోలీసు కానిస్టేబుళ్లకు నియామక పత్రాలను సీఎం అందజేశారు. ఇది రాష్ట్ర భద్రతా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ఒక ప్రధాన అడుగు అని సీఎం అభివర్ణించారు. ఈ వేడుక కార్యక్రమంలో ముఖ్యమంత్రి పోలీసు దళానికి కఠినమైన శిక్షణ ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. తమ బాధ్యతల్ని పూర్తి అంకితభావంతో నిర్వర్తించాలని, దేశంలోనే అతిపెద్ద పోలీసు దళంలో భాగం కాబోతున్న వేళ అభినందనలు తెలియచేస్తున్నానని సీఎం అన్నారు. సీఎం యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలోని యూపీ రాష్ట్ర ప్రభుత్వం భారీ స్థాయిలో పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్ చేపట్టి పూర్తి పారదర్శకతతో నియామక ప్రక్రియ చేపట్టింది. భారీ సంఖ్యలో.. ఏకంగా 60వేల 244 మంది కొత్త పోలీస్ కానిస్టేబుళ్లను రిక్రూట్ చేసుకుని వాళ్లందరికీ నియామక పత్రాలను అందించింది. నియామక పత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర హోంమంత్రి అమిత్ షాను ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సత్కరించారు. ఉద్యోగాలకు ఎంపికైన పోలీసుల్ని ఉద్దేశించి సీఎం యోగి ఆసక్తికర ప్రసంగం చేశారు.

# కిషన్‌రెడ్డికి ప్రధాని నరేంద్ర మోదీ బర్త్‌డే విషెస్

హైదరాబాద్, (నినాదం): కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి ప్రధాని నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కిషన్‌రెడ్డి కింది స్థాయి నుంచి ఎదిగిన నాయకుడని కొనియాడారు. బొగ్గు, గనుల రంగాన్ని ఆయన బలోపేతం చేస్తున్నారని పేర్కొన్నారు. దేశ సర్వతోముఖాభివృద్ధికి ఆయన ఎంతో శ్రమిస్తున్నారని ప్రశంసించారు. కిషన్‌రెడ్డి ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.

# ఉత్తరాఖండ్‌లో కూలిన హెలికాప్టర్..

ఉత్తరాఖండ్: ఉత్తరాఖండ్ పౌర విమానయాన అభివృద్ధి అథారిటీ లిపిన వివరాల ప్రకారం.. ఆదివారం తెల్లవా రుజామున 5:20 గంటలకు ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్‌కు చెందిన 6 మంది యాత్రికు లతో హెలికాప్టర్ గుప్తకాశీ నుంచి కేదార్‌నాథ్‌కు బయల్దేరింది. అందులో సాంకేతిక సమస్యలు తలెత్తడం, వాతావరణం అనుకూలంగా లేకపోవడంతో బయలేరిన 10 నిమిషాల్లోనే కుప్పకూలింది. సమాచారం అందుకున్న అధికారులు,

**ఏడుగురి దుర్మరణం**

జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు ప్రమాద స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. ఈ ఘటనపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద స్థలంలో సహాయక చర్యలను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. మే 2న కేదార్‌నాథ్ ద్వారాలు తెరుచుకున్నప్పటి నుంచి ఇది ఐదో ప్రమాదం. జూన్ 7న ఉత్తర్‌ప్రదేశ్‌లోని రుద్రప్ర యాగ్ జిల్లాలో కేదార్‌నాథ్‌కు వెళ్తున్న ఓ హెలికాప్టర్ బాదాసుబేస్ నుంచి టేకాఫ్ అయిన వెంటనే అందులో సాంకేతిక లోపాలు తలెత్తా యి. దీంతో ఉత్తరాఖండ్‌లోని ఓ హైవేపై అత్యవసర ల్యాండింగ్ చేయాల్సి వచ్చింది. హెలికాప్టర్ టెయిల్ రోటర్ పడి సమీపంలోని కొన్ని భవంతులు, రోడ్డుపై నిలిపి ఉంచిన ఓ కారు పాక్షికంగా దెబ్బతిన్నాయి. పైలట్‌కు స్వల్ప గాయాలయ్యాయి.

# కోరుట్లలో విషాదం..

కోరుట్ల: జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో విషాదం చోటుచేసుకుంది. స్థానిక బాలాజీ వినాయక విగ్రహాల తయారీ కేంద్రంలో విగ్రహాలను మరో ప్రాంతానికి తరలించే క్రమంలో విద్యుదాఘాతం సంభవించింది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందగా, ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను జగిత్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి తరలించి చికిత్స అందిస్తున్నారు. వినాయక విగ్రహాలను క్రేన్ సాయంతో మరో ప్రాంతానికి తరలిస్తున్న క్రమంలో స్ట్రీట్‌లైన్ విద్యుత్ తీగలు తగిలి ప్రమాదం చోటు చేసుకున్నట్టు సమాచారం.

# ఆక్వా ఎగుమతులు, మ్యాంగో పల్ప్‌పై జీఎస్టీ తగ్గించండి

### పీయూష్ గోయల్‌ను కోరిన చంద్రబాబు

అమరావతి: కేంద్ర వాణిజ్య, పరిశ్రమలశాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో ఉండవల్లిలోని నివాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ ముగిసింది. రాష్ట్రంలోని వివిధ అంశాలపై సీఎం, కేంద్రమంత్రి మధ్య చర్చ జరిగినట్టు సమాచారం. హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోళ్లు, పామాయిల్‌పై దిగుమతి సుంకం తగ్గింపు, ఆక్వా ఎగుమతులు, మ్యాంగో పల్ప్‌పై జీఎస్టీ తగ్గింపుపై ఇరువురు నేతలు చర్చించారు. పొగాకు ధరలు తగ్గినందున రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తున్నట్టు వెల్లడించారు. బాపట్ల, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో ఏడు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు సీఎం వివరించారు.పొగాకు కొనుగోళ్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ.300 కోట్లు ఖర్చు చేస్తోందని, టొబాకో బోర్డు రూ.150 కోట్లు భరించేలా చూడాలన్నారు. సీఎంతో భేటీ అనంతరం పీయూష్ గోయల్ గుంటూరు వెళ్లారు. గుంటూరు పొగాకుబోర్డ్ కార్యాలయంలో అధికారులు, ఎన్‌ఐసీడీసీతో సమావేశం నిర్వహించనున్నారు. పొగాకు కొనుగోళ్లు, రైతుల సమస్యలపై చర్చించనున్నారు.



## ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు జన్మదిన శుభాకాంక్షలు

### : శాసనసభ్యులు కాలే యాదయ్య



**చేవెళ్ల, జూన్15 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు, ఆర్థిక, విద్యుత్ శాఖ మాత్యులు గౌరవ శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారి జన్మదినాన్ని పురస్కరించుకొని హైదరా బాద్ నగరంలోని ప్రజాభవన్ లో పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు గౌరవ శ్రీ నల మాద ఉత్తమ్ రెడ్డి చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంటు సభ్యులు మధు యాష్కీ గౌడ్ కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాడ్మింటన్ క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయి విజేతలుగా ఎదగాలి





- **ఎమ్మెల్యే కేపీ వివేకానందు**

**కుత్బుల్లాపూర్, జూన్ 15 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్ ఎస్.ఆర్ నాయక్ నగర్ ఇండోర్ స్టేడియంలో గత రెండు రోజులుగా "ఎస్ స్పోర్ట్స్ క్లబ్" ఆధ్వర్యంలో నిర్వహించిన బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ బ్యాట్మెంటన్ క్రీడాకారులు నైపు ణ్యాన్ని పెంపొందించుకొని అంతర్జాతీయ స్థాయి విజేతలుగా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. నేటి ఆధునిక యాంత్రిక జీవితంలో ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడను అలవర్చుకుంటేనే మానసిక ప్రశాంతతతో పాటు శారీరక దృఢత్వం పెంపొందుతు న్నారు. అనంతరం ప్లాటినం విభాగం, గోల్డ్ విభాగాలలో విజేతలుగా నిలిచిన చంద్రబాబు, దిలీప్, చంద్ర గోపి, ఎస్పివిఎల్ ప్రసాద్, స్వామి, రామంత్, అశోక్, జీవన్ లతో పాటు రన్నరప్ గా నిలిచిన శ్యామ్, భరత్, భరత్, జితేంద్ర, ప్రసాద్, అశోక్, కన్న, జ్యోతిర్మయి లతో పాటు తృతీయ, నాల్గవ స్థానం సాధించిన క్రీడాకారులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జి. హేమలతా సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, స్థానిక బిఆర్ఎస్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, ఏవి శేషా చారి, భాస్కర్ రెడ్డి, అనిల్, ఎస్.ఆర్. నాయక్ నగర్ , అపురూప కాలనీ, మోడీ బిల్డర్స్, జనప్రియ అపార్ట్మెంట్ లకు కార్యవర్గ సభ్యులు రమణ, రామకృష్ణ, సత్యనారాయణ, గణేష్, పూర్ణచందర్ గుప్తా, మహేష్, దుర్గా ప్రసాద్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, జూన్ 15 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం వల్లభాయ్ పటేల్ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో బిజెపి నాయకులు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షు గరిగ శేఖర్, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, 125 డివిజన్ అధ్యక్షులు సాయి నేత, జిల్లా కౌన్సిల్ నెంబర్ పత్తి సతీష్, 128 డివిజన్ అధ్యక్షుడు రాజేష్ చారి 128 డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ రాజా సదానంద్ జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి భానుచందర్ వర్మ 128 డివిజన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి ప్రతాపరెడ్డి రాంరెడ్డి ఎల్ వి రెడ్డి మాణిక్య రెడ్డి రాము కోడి ఆదిత్య తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామిని దర్శించుకున్న భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్



**మహేశ్వరం, జూన్ 15 (నినాదం న్యూస్) :** భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదుచౌహాన్, మైసిగండి మాజీ సర్పంచ్ రామావత్ తులసి రామ్ నాయక్ స్థానిక నాయకులు సభ్యులతో కలిసి శ్రీశైలం మల్లికార్జున స్వామి దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. రాష్ట్ర ప్రజలు ఎల్లప్పుడు ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్టుగా భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. లోక కల్యాణం కోసం నిర్వహించిన స్వామివారి పాలాభిషేకం ప్రత్యేక పూజలు రాష్ట్ర ప్రజలను కాపాడుతుందని తెలిపారు. ఆలయ అభివద్ధి భక్తుల సహకారంతో జరుగుతుందన్నారు. స్వామివారి ఆశీర్వాదంతో నిత్యంపూజ పునస్కారాలు జరుగుతునే ఉంటాయన్నారు. అనంతరం స్థానిక భక్తులు వారి కి ఆహ్వానం పలుకుతూ వేదమంత్రోచ్చారణలతో పూలమాలలు వేసి శాలువతో సత్కరించారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికత చింతన అలవర్చుకోవాలని దైవ మార్గంలోని సన్మార్గం ఉంటుందని లోక కళ్యాణం కోసం నిర్వహించిన స్వామివారి పాలభిషేకం ప్రత్యేక పూజలు రాష్ట్ర ప్రజలను కాపాడుతుందని తెలిపారు. ఇంతటి మహత్తర కార్యక్రమాన్ని నిర్వహించిన కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో నిర్వహించాలన్నారు స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటుందన్నారు ఆలయ అభివృద్ధి భక్తుల సహకారంతో అభివృద్ధి చెందుతుందన్నారు స్వామివారి ఆశీర్వాదంతో నిత్యం పూజ పురస్కారాలు జరుగుతూనే ఉంటాయన్నారు నేటి ఆధునిక ప్రపంచంలో దూరా లోచన కు దూరంగా ఉండి నిత్య జీవితంలో ఆధ్యాత్మికతను అలపర్చుకోవాలని, భక్తుని చేరుకోవాలని భక్తులు భక్తిశ్రద్ధలతో పూజించాలని కోరారు ప్రపంచ దేశాల తెలంగాణ రాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ పండుగ సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన నాయకులు వి. మదన్ లాల్ నాయక్, కడ్తాల్ మండలం జనసేన అధ్యక్షులు జాటోత్ సరియ నాయక్, భారత్ గోర్ బంజారా సేవ సమితి తెలంగాణ రాష్ట్ర మీడియా అధ్యక్షులు జర్నలిస్ట్ సింగ్ స్థానికులు భక్తులు, పెద్దలు అభిమానులు ప్రధాన అర్చకులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పలు శుభకార్యాలలో పాల్గొన్న కార్పొరేటర్ రావుల శేషగిరి

**కుత్బుల్లాపూర్, జూన్ 15 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ ఉషోదయ కాలనీ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవ వేడుకలలో బిజెపి నాయకులు గాజులరా మారం కార్పొరేటర్ రావుల శేషగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు గరిగే శేఖర్ , జిల్లా కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత, గుండురావు తదితర నాయకులతో కలిసి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**చిన్నారుల నూతన వస్త్రాలంకరణలో పాల్గొన్న కార్పొరేటర్**

గాజులరామారం డివిజన్ సత్య గౌరీ కన్వెన్షన్ లో నాగరాజు, సంధ్య ల కుమార్తె నూతన వస్త్రాలంకరణ వేడుకలకు బిజెపి నాయకులు గాజుల రామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి పార్టీ ముఖ్యనేతలతో కలిసి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గరిగే శేఖర్, జిల్లా కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి డివిజన్ అధ్యక్షులు సాయినేత తదితర నాయకులు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాలు అందించడంలో ప్రభుత్వం విఫలం

**మంచిర్యాల ప్రతినిధి, జూన్ 15(నినాదం న్యూస్):** సంక్షేమ పథకాలు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ పేర్కొన్నారు. ఆదివారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నస్పూర్ మండల మూడో మహాసభ నరసయ్య భవన్లో నిర్వహించడం జరిగింది. షిర్కే సెంటర్ నుండి నరసయ్య భవన్ వరకు బారీ ప్రదర్శన ర్యాలీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఒక క్లిష్ట పరిస్థితులలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాలనా కొనసాగిస్తున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అందించడంలో విఫలమయ్యారని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు అందించడంలో అలసత్వం వహి స్తున్నారని పేర్కొన్నారు. దేశంలో




కేంద్ర ప్రభుత్వం కగార్ ఆపరేషన్ వెంటనే ఆపివేసి చర్చలను జరపాలని కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితిగా పిలుపునిస్తామని రానున్నటువంటి స్థానిక సంస్థలు ఎన్నికల్లో అన్ని స్థానాల్లో కమ్యూనిస్టు పార్టీ పోటీ చేస్తుందని ఈ నస్పూర్ మండలంలో నూతనంగా ఏర్పడినటువంటి కార్పొరేషన్ అన్ని స్థానాల్లో అభ్యర్థులను ఆదరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ కార్యవర్గ సభ్యులు ఆహ్వాన సంఘం అధ్యక్షులు మేకల దాస్ కార్యదర్శి జోగుల మల్లయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు రేగుంట చంద్రశేఖర్, కే వీరభద్రయ్య లింగం రవి, ముష్కి సమ్మయ్య, ఎస్కే బాజీ సైదా, రేగుంట చంద్రకళ, మోత్కూరు కొమురయ్య ఎండి అఫ్రోజ్ కం దొడ్డిపట్ల రవీందర్ మొగిలి ,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## పేకాట స్థావరాలపై దాడి



**హుజూర్ నగర్ గరిడేపల్లి,జూన్ 15(నినాదం న్యూస్):** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కట్టవారిగూడెం గ్రామంలో పేకాట ఆడుతున్న పదిమందిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ చలికంటి నరేష్ తెలిపారు.నమ్మదగిన సమాచారం మేరకు ఆదివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా రహస్యంగా పేకాడు తున్న పదిమంది గ్రామానికి చెందిన పట్టేటి శ్రీకాంత్,రాయిరాల కొండలు, గోపీచంద్,పూసపాటి వినయ్,గాంధీ, భాస్కర్,లేత సురేష్,పఠాన్ సైదా, రాయిరాల గోపి,గండమల వెంకన్న, మీసాల శివాజీ,ధార రాజు,పఠాన్, మహబూబ్ ఆలీ,బల్దూరి వెంకటయ్యలు పట్టుబడగా ముగ్గురు వ్యక్తులు పారిపోయారు.వారి దగ్గర నుంచి 4250 రూపాయల నగదు, ఏడు సెల్ ఫోన్లు,ఏడు బైకులు స్వాధీనం చేసుకొని,కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఫాదర్స్ డే శుభాకాంక్షలు



**మల్లార్ జూన్ 15,(నినాదం న్యూస్):** నాన్న గొప్పతనం వెలకట్టలేనిదని, ప్రేమ పంచి పెట్టడంలోను బరువు బాధ్యతతో కూడిన జీవనం అనిర్వచనీయమైనదని అంటూ కవులు పలువురు కవితా గానంలో పేర్కొన్నారు. ఆదివారం మల్లారం గ్రామం లో లింగన్నపేట వారి ఆధ్వర్యంలో ఫాదర్స్ డే సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.పిల్లల ఎదుగుదలకు కష్టపడే స్వభావం,వ్యక్తిత్వం ఎంతో గొప్పదని, సహనం, త్యాగం నాన్నలకు వారసులు ఇచ్చే ఆభర ణాలని అన్నారు. పిల్లల తల్లిదం డ్రులు అన్నదమ్ము లు కవితలు, పాటల్లో డ్యాన్స్ లు. చేసి సంబరాలు తెలియజేసారు. ఇందులో లింగన్నపేట మురళి,మొగిలి, విజేందర్, సత్యనారాయణ, రవి, శివయ్య, శ్రీధర్, శ్రీనాథ్, శ్రీకాంత్, భానుప్రకాష్, అశోక్, కళ్యాణ్ రాకేష్ చైతన్య,అశోక్, సాయి, అభిరామ్ కీర్తి ,శివకృష్ణ,గీతిక, చిన్నమ్మలు పెద్దమ్మలు.చెల్లలు. అక్కలు వదినలు తదితరులు పాల్గొన్నారు.

## రాజు యాదవ్ తల్లి దశదినకర్మలో హాజరైన కొలను



**కుత్బుల్లాపూర్, జూన్ 15 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి పి ఏ రాజు యాదవ్ తల్లి శంకరమ్మ దశదినకర్మ కార్యక్రమంలో కొలను హనుమంత రెడ్డి పాల్గొని చిత్రపటానికి పులమల వేసి ఘననివాళిలర్పించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎల్బీనగర్‌లో దారుణం.. ఇద్దరు సజీవ దహనం

**ఎల్బీనగర్ జూన్ 15(నినాదం న్యూస్):** ఎల్బీనగర్ లో దారుణం జరిగింది. విద్యుత్ తీగలు తెగిపడి ఫుట్‌పాత్‌పై నిద్రపోతున్న ఇద్దరు అక్కడికక్కడే సజీవ దహనం అయ్యారు. 11కేవీ విద్యుత్ తీగలు తెగిపడడంతో ఈ ప్రమాదం జరిగింది. ఆ సమయంలో ఓ ఆలయం వద్ద నిద్రపోతున్న ఇద్దరిపై కరెంట్ తీగలు పడ్డాయి. మంటలు చెలరేగడంతో స్థానికులు భయాందోళన కు గురయ్యారు. వెంటనే పోలీసులు, విద్యుత్ అధికారులకు సమాచారం అందించారు. వెంటనే సంఘటన ప్రదేశానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఓ వీధి కుక్క సయితం మృతి చెందింది. జరిగిన ప్రమాదానికి సంబంధించి విద్యుత్ అధికారులు ఎలక్ట్రికల్ లైన్‌ను పరిశీలిస్తున్నారు. ఆ సమయంలో విద్యుత్ అధికారులు కరెంట్ నిలిపివేయడంతో పెను ప్రమాదం తప్పింది. హై టెన్షన్ కరెంట్ వైర్ బీడింగ్ తెగిపోవడంతో ఘటన జరిగినట్లు ప్రాథమిక సమాచారం. ఫుట్‌పాత్‌పై పడుకున్న వ్యక్తుల వివరాలు తెలియాల్సి ఉంది. వారు బిక్షాటన చేసుకునే వారిగా తెలియవచ్చింది. ఇద్దరి మృత దేహాలు పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించిన ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## తెలుగు రాష్ట్రాలకు హెచ్చరిక.. రాబోయే 14 గంటల్లో అతి భారీ వర్షాలు

**హైదరాబాద్, జూన్ 15(నినాదం న్యూస్):** నైరుతీ రుతుపవనాలు తెలుగు రాష్ట్రాల వైపు చురుకుగా కదులుతోన్న వేళ భారత వాతా వరణ శాఖ కీలక ప్రకటన చేసింది. రాబోయే 14 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లుగా హెచ్చరించింది. ఈ మేర కు తెలంగాణ లోని వికారాబాద్, మేడ్చల్, సంగారెడ్డి, మెద క్, సిద్దిపేటతో పాటు జంట నగరాల్లో మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయి అధికారులు పేర్కొ న్నారు. దీంతో ఆయా జిల్లాల్లో ముందస్తు జాగ్రత్తగా ఎల్లో అలర్ట్ జారీ చేశారు. అదేవిధంగా పొరుగు రాష్ట్ర ఆంధ్రప్రదేశ్ లోని ప్రకా శం, పల్నాడు, ఎన్టీఆర్, బాపట్ల, విజయనగరం, శ్రీకాకు ళం, అల్లూరి సీతారామరాజు జిల్లాతో పాటు కోస్తాంధ్రా వ్యాప్తం గా భారీ వర్షాలు పడే చాన్స్ ఉందని ఐఎండీ తెలిపింది. ఉరుము లు, పిడుగలతో గంటకు 40 నుంచి 50 కి.మీ వేగంతో బల మైన



ఈదురుగాలులు వీస్తాయని భారత వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో లక్ష 93వేల కేసుల పరిష్కారం



**హైదరాబాద్, జూన్ 15(నినాదం న్యూస్):** జాతీయ లోక్ అదాలత్ లో రాష్ట్ర వ్యాప్తంగా నమోదైన కేసులలో లక్షా 93వేల పై చిలుకు కేసులు పరిష్కార మైనట్లు డీజీపీ జితేందర్ ఆదివారం ప్రకటనలో వెల్లడించారు. అందులో 6,294 కేసులు సైబర్ క్రైమ్ కి సబంధించినవిగా ఉన్నాయని వెల్లడిం చారు. దేశ వ్యాప్తంగా శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్ర మం జరగ్గా అందులో బాగాంగా రాష్ట్ర వ్యాప్తంగా నమోదైన కేసులకు సబం ధించి స్థానిక న్యాయస్థానాలలో , జిల్లా, రాష్ట్ర న్యాయస్థానలలో కేసు లు పరిష్కారం అయినట్లు తెలిపారు. మొత్తం ఎఫ్ఐఆర్ లు కేసులు: 22, 095, విపత్తు నిర్వహణ కేసులు 8,922,పెట్టీ కేసులు 84,601 మోటారు వాహన చట్టం కేసులు 71,527 పరిష్కరమైనట్లు వెల్లడించారు. సైబర్ క్రైమ్ బాధితులకు రూ.53.5 కోట్లు రిఫండ్ చేసినట్లు తెలిపారు.

# వలసదారుల శ్రమతో పేదరిక నిర్మూలన

**(16 జూన్ "అంతర్జాతీయ కుటుంబ చెల్లింపుల దినోత్సవం" సందర్భంగా)**

మన తెలుగు రాష్ట్రాల్లో ఎందరో కార్మిక శ్రామిక వర్గాలు అప్పుల భారాన్ని తగ్గించుకోవడ్డికి, తమ కుటుంబాలను అభివృద్ధి చేసుకోవడానికి, తమ స్వగ్రామంలో ఇల్లు కట్టుకోవడానికి దుబాయ్, సౌదీ అరేబియా లాంటి దేశాలకు కన్నీటి ధారలతో వలస వెళ్లడం చూస్తున్నాం. అదే విధంగా ఉన్నత విద్యార్హతలను కలిగిన యువత ఉన్నత ఉద్యోగాల వేటలో విదేశాలకు వలస వెళ్లడం కూడా జరుగుతుంది. ఇలాంటి వలసదారులు తాము కష్టపడి సంపాదించిన ధనాన్ని తమ ఊళ్లల్లో స్థిరపడిన కుటుంబ సభ్యులకు పంపడం ద్వారా ఆయా కుటుంబాల్లో ఆహార భద్రత, ఆరోగ్య పరిరక్షణ, పిల్లల విద్య, గృహ నిర్మాణాలు, అప్పులు తీర్చడం, కుటుంబ సమగ్రాభివృద్ధి జరగడం లాంటివి తరుచుగా చూస్తున్నాం. ఇలా విదేశాల్లో లేదా స్వదేశంలో ఇతర ప్రాంతాలకు జీవనోపాధులను వెతుక్కుంటూ వలసలు వెళ్లిన అభాగ్యుల శ్రమ తమ కుటుంబాలకు ఆశా దీపాలుగా పని చేస్తున్నాయి. ఈ విధంగా వలసలు వెళ్లి సంపాదించిన డబ్బును తమ స్వంత ఊళ్లల్లో ఉన్న కుటుంబాలకు పంపించంతో ఆయా కుటుంబాలు ఆనంద ఆయురారోగ్యాలతో గడపడాన్ని గమనించిన ఐరాస ప్రతి ఏట జూన్ 16న "అంతర్జాతీయ కుటుంబ చెల్లింపుల దినోత్సవం" లేదా "ఇంటర్నెషనల్ ఫ్యామిలీ రెమిటెన్సెస్ డే"ను ఘనంగా జరుగుపుకోవడం గత దశాబ్ద కాలంగా కొనసాగుతున్నది. ఈ దినోత్సవ వేదికగా వలసదారుల శ్రమను గుర్తించడం, వారికి ప్రభుత్వ చేయూతను ఇవ్వడం, వలసదారుల యోగక్షేమాలను చూసుకోవడం, ఆర్థిక ప్రగతిలో వారి పాత్రను అవగాహన పర్చడం లాంటివి జరగాలి.

**ఒక బిలియన్ వలసదారులు - 500 బిలియన్ల చెల్లింపులు:**

ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం నేడు ప్రపంచవ్యాప్తంగా ఒక బిలియన్ వలసదారులు 500 బిలియన్ డాలర్ల సంపాదనను తమ కుటుంబాలకు పంపించడం, ఆ కుటుంబాల్లో పేదరికం తగ్గుతూ, వారి జీవన ప్రమాణాలు పెరగడం జరుగుతోందని గమనించారు. ఈ వలసదారుల్లో 2.58 బిలియన్ల అంతర్జాతీయ వలసదారులు, 760 మిలియన్ల స్వదేశీ వలసదారులు ఉన్నారు. వలసదారులు పంపించే డబ్బు అధికంగా గ్రామీణ కుటుంబాల ఉన్నతికి ఉపయోగపడుతున్నాయి. మెక్సికో, చైనా, ఇండియా లాంటి దేశాల్లో వలసదారులు తమ కుటుంబాలకు పంపిస్తున్న చెల్లింపులు అధికంగా ఉన్నాయని తెలుస్తున్నది. వలసదారులు పంపించే ధనంతో దాదాపు 800 మిలియన్ల కుటుంబ సభ్యులు లబ్ధి పొందుతున్నారు. పిల్లల విద్య, పేదరిక నిర్మూలన, కుటుంబ ఆరోగ్యం, పోషకాహారం, గృహ నిర్మాణాలు, కుటుంబాలకు నిలకడ రావడం, అప్పులు తీరడం, అవకాశాలు మెరుగుపడడం, గ్రామీణ అభివృద్ధికి ఊతం ఇవ్వడం ఆర్థిక అసమానతలు తగ్గడం దీర్ఘకాలిక ప్రయోజనాలు కలగడం, కుటుంబ ఆర్థిక స్థితులు బలపడడానికి ఉపయోగపడుతూ ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరుకోవడానికి ఎంతగానో తోడ్పడుతున్నాయి. వలసదారులు తమ స్వదేశీ కుటుంబాలకు పంపించే చిన్న మొత్తం డబ్బులను పంపినప్పటికీ ఆ మొత్తం ఆయా కుటుంబాలు మెరుగైన జీవితాలను గడపడానికి ఉపకరిస్తున్నాయి. గత దశాబ్ద కాలంలో దాదాపు 5 ట్రిలియన్ డాలర్ల వలసదారుల చెల్లింపులు తమ కుటుంబాలకు చేరడం గమనించారు. 2030 నాటి ఈ చెల్లింపులు అదనంగా దాదాపు 4.4 ట్రిలియన్లు పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. తమ కుటుంబాలను, స్వగ్రామాలను, పిల్లల్ని వదిలి పొట్ట చేత పట్టుకొని విదేశాలకు లేదా తమ దేశంలో ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన ఆభాగ్యులు ఒంటి పూట తింటూ, అనారోగ్యకర వాతావరణంలో సహితం జీవిస్తూ, తమ పిల్లల బంగారు భవితను స్వప్నిస్తూ, సంపాదించిన ధనాన్ని తమ స్వదేశంలో ఉన్న కుటుంబాలకు పంపించడా ద్వారా దేశాభివృద్ధిలో ఎంతగానో దోహదపడుతున్నారని గమనిస్తూ, వారి సేవలను కొనియాడుదాం, వారి కుటుంబాలకు పెద్ద దిక్కుగా ఉంటూ సహకరిద్దాం.

**-డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

# జీవపరిణామానికి ఆధారభూతాలు జలపాతాలు





ప్రకృతి మనకు అందించిన అపురూపమైన వరాలలో జలపాతాలు ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉన్నాయి. అవి కేవలం శబ్దాల సముదాయంగా మ్రోగే నీటి ప్రవాహం కాదు %-% ప్రకృతి సౌందర్యానికి, వైవిధ్యానికి, ఆధ్యాత్మికతకు ప్రతీకలు. ప్రతి సంవత్సరం జూన్ 16న జరుపుకునే అంతర్జాతీయ జలపాత దినోత్సవం, ఈ సహజ అద్భుతాలను గౌరవించేందుకు, వాటి పరిరక్షణ కోసం చర్యలు తీసుకోవాలన్న సంకల్పాన్ని పునరుద్ఘాటించే సందర్భం. ఈ దినోత్సవానికి 2020లో ఆరంభమైన మూలాలు అధికారికంగానీ, ప్రభుత్వ ప్రోత్సాహంతోనుగానీ ప్రారంభం కాకపోయినా, సామాజిక మాధ్యమాల్లో ప్రకృతి ప్రేమికుల చైతన్యంతో విస్తృతంగా వ్యాప్తి చెందింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న జలపాతాల పట్ల అవగాహన పెంచేందుకు, వాటి పర్యావరణ ప్రాముఖ్యతను గుర్తించేందుకు ఇది ఒక సమిష్టి ప్రయత్నంగా మారింది. జలపాతాల వైశిష్ట్యం అనేకాంశాల్లో వ్యక్తమవుతుంది. వాటి భౌగోళిక నిర్మాణం, శబ్ద గంభీరత, చుట్టూ వ్యాపించే తేమ వాతావరణం అన్నీ కలసి మనసును ముద్రించే అనుభూతిని అందిస్తాయి. విక్టోరియా, నియాగ్రా, ఏంజెల్, ఇగ్వాజు వంటి ప్రపంచ ప్రఖ్యాత జలపాతాలు లక్షలాది పర్యాటకులను ఆకర్షిస్తే, భారత దేశంలో జోగ్, అధిరప్పిలీ, దుద్‌సాగర్, నోహ్‌కలికై వంటి అద్భుతాలు దేశీయ పర్యాటక రంగానికి దన్నుగా నిలుస్తున్నాయి. జలపాతాల చుట్టుపక్కల ప్రాంతాలు అరుదైన జీవవర్గాలకు నివాసంగా మారుతాయి. తేమతో కూడిన ప్రత్యేక వాతావరణం అనేక వృక్షజాతులు, ఉభయచరాలు, పక్షులు, కీటకాలను ఆశ్రయంగా నిలబెడుతుంది. ఇదే ప్రాంతాలు పర్యావరణ శాస్త్ర పరిశోధనలకు పుణ్యక్షేత్రాలుగా మారుతున్నాయి. అంతేకాదు, నదీ ప్రవాహం, భూగర్భ నిర్మాణం, తీవ్రమైన నీటి ఒత్తిడికి సంబంధించిన అనేక శాస్త్రీయ విశ్లేషణలకు ఈ జలపాతాలు సహజ ప్రయోగశాలలుగా పనిచేస్తాయి. భారతీయ సంప్రదాయంలో జలపాతాలు పునీత స్థలాలుగా భావించ బడతాయి. హిమాలయాల్లోని కొన్ని జలపాతాలు దేవతల నివాసంగా, తీర్థయాత్రలకు పుణ్యభూమిగా ప్రసిద్ధి పొందాయి. జలమంటేనే పవిత్రత అనే భావనతో, నదీ తటాలే పరిశుద్ధతకు ప్రతీకలుగా భావించే భక్తి సాంస్కృతిక శ్రద్ధ మన సంస్కృతిలో కనిపిస్తుంది. అయితే ఈ ప్రకృతి కానుకలు పలు ప్రమాదాలను ఎదుర్కొంటున్నాయి. పర్యాటక ఒత్తిడి, పరిశ్రమల ముట్టడి, ప్లాస్టిక్ వ్యర్థాలు, అరణ్య నిర్మూలన, గ్లోబల్ వార్మింగ్ వంటి సమస్యలు కొన్ని జలపాతాల స్వరూపాన్ని మార్చేస్తున్నాయి. కొన్ని జలపాతాలు అల్లుపడుతున్నాయి, మరికొన్ని తమ శక్తి కోల్పోతున్నాయి. ఇది మన నిర్లక్ష్యం వల్లే జరుగుతోంది. ఈ దినోత్సవం సందర్భంగా మనం తీసుకోవలసిన కొన్ని ముఖ్యమైన చర్యలు: జలపాతాల వద్ద చెత్త వేయక పోవడం, ప్లాస్టిక్ నిషేధానికి కట్టుబడటం. సూచించిన మార్గాల్లోనే ప్రయాణించి, వృక్షజాలాన్ని, జీవులను తారుమారు చేయకూడదు. ప్రతి నీటి చుక్క విలువైనదని గుర్తించి, దాన్ని నిర్లక్ష్యంగా వాడకూడదు. పర్యాటక అభివృద్ధిని ప్రకృతి పరిరక్షణకు అనుగుణంగా రూపొందించాలి. జలపాతాల పరిరక్షణలో నిమగ్నమైన స్వచ్ఛంద సంస్థలకు మద్దతు అందించాలి. జలపాతాల ప్రాముఖ్యతపై నూతన తరం యువతలో చైతన్యం కలిగించాలి. జలపాతాలను గౌరవించడం అంటే ప్రకృతిని గౌరవించడం. ఇవి కేవలం ప్రకృతి అలంకారాలు మాత్రమే కాదు జీవ పరిణామానికి ఆధారభూతాలు. వాటి సంరక్షణ మన బాధ్యత, మన భవిష్యత్తు కోసం మనం చేయవలసిన సమిష్టి కర్తవ్యం.

**-రామ కిష్టయ్య సంగన భట్ల సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**

# అక్షర ఏరువాక

ఎండకు భయపడి మూస్కున్న బడి తల్పులు
నేడు అక్షర ఏరువాకై తెరుచుకున్నయ్
ఇన్ని రోజులు బెంగ పడిన తరగతి గదులు
నేడు సీతాకోకల తోటి తబ్బిబ్బవుతున్నయ్
పసిపిల్లల పాదముద్రలు లేక గుండె పగిలిన
గ్రౌండ్ నేడు థౌజండ్ వాట్స్ బల్బులా
వెలిగిపోతుంది

చినుకుతోటి తరువులు చిగురు తొడిగి పుడమిని
మురిపెంగా ముద్దాడుతున్నాయి
పచ్చని ఆకులన్నీ సన్నటి గాలికి ఊగుతూ
బుడ్డలకు స్నేహ హస్తాలను అందిస్తున్నాయి
చెట్ల కొమ్మలు ఊగుతూ తమ భాషలో
పిల్లలకు సలాం చేస్తున్నాయి

ఎర్రటెండలో ట్రైనింగ్ లో మంచి ముచ్చట్లు
శెవులేసుకొని చిప్ కు మార్పులు చేసుకొని
జ్ఞాన ధారను లేత మనసు పొరల్లోకి
సెలైన్ లా ఎక్కించడానికి గురువులు
బార్డర్ లో సైనికుల్లా బడిలో అడుగిడారు
శుష్కిస్తున్న బడులను బతికించుకోవడానికి
కాళ్ళకు చక్రాలను కట్టుకొని
నెత్తిన సూర్యున్ని పెట్టుకొని
ఎండ తాపానికి గుక్కెడు గుక్కెడు నీళ్లను తాగి
బడిబాట లో ఏరుకొచ్చిన పిల్లలను
ఏ ప్రయివేటు గద్దలు ఎత్తుకపోతాయని
ఒక్కటే పానమంతా గాబరై గుబులైతాంది

రోజుకో మార్పు పూటకో కూర్పు
పైన సర్కార్ ఒత్తిడి కింద టీచర్లకు చిత్తడి
అడిగిందే అడుగుడూ గీసిందే గీసుడూ
గాడి తప్పిన పాలన మెలిపెడుతున్న వేదన
గియాల పంతుల్లు మస్తు పరేశానైతుండ్రు
నాకైతే కాడి కిందెత్తేసి కాగితాన్ని సర్కార్ శేతుల
పెట్టేసి సన్నాసులల్ల కల్వ బుద్ధైతాంది

**-తాటిపాముల రమేశ్ (తార)**
**7981566031**

# సిక్కుల ఐదవ గురువు గురు అర్జన్ దేవ్ సాహిబ్

(16 జూన్ "గురు అర్జన్ దేవ్ సాహిబ్ బలిదాన దినం" సందర్భంగా)

సిక్కు సమాజం కోసం తన ప్రాణాలను సహితం త్యాగం చేసిన మహోన్నత వ్యక్తిగా గురు అర్జన్ దేవ్ చరిత్ర పుటల్లో చిరస్థాయిగా నిలిచి పోయారు. ప్రతి ఏట 16 జూన్ రోజున గురు అర్జన్ దేవ్ సాహిబ్ బలిదాన దినాన్ని భక్తి పూర్వకంగా నిర్వహించుకోవడం, ఆయన్ని స్మరించుకోవడం అనాదిగా ఆచారంగా మారింది. ఈ రోజున సిక్కుల తమ మత గ్రంధాన్ని తొలి పేజీ నుంచి తుది పేజీ వరకు పూర్తిగా చదవడం, తీపి పదార్థాలను పంచడం, ఊరేగింపులు నిర్వహించడం జరుగుతుంది. ఈ రేజును కేవలం విచారకర పశ్చాత్తాప దినంగానే కాకుండా అతను చూపిన బాటలో నేటి తరం నడవాలనే సందేశం కూడా దాగి ఉందని గమనించాలి.

గురు అర్జన్ దేవ్ సాహిబ్ బలిదాన చరిత్ర:

మాత భాని గర్భాన 15 ఏప్రిల్ 1563న జన్మించిన గురు అర్జన్ దేవ్ సిక్కుల మతానికి మార్గదర్శకత్వం వహించిన 10 మంది సిక్కు గురువుల్లో ఒకడిగా, తన 18వ ఏటనే ఐదవ సిక్కు గురువుగా గుర్తింపు పొందారు. స్వర్ణ దేవాలయానికి పునాది వేసి,



నిర్మాణం చేపట్టిన గురు అర్జన్ దేవ్ తర్వాత హర్మిందర్ సాహిబ్‌లో ప్రతిష్టించిన "ఆది గ్రంథం"లో ఆధ్యాత్మిక కవిత్వం, సంగీత రాగాలను సంకలనం చేశారు. తమ ఆదాయంలో 10 శాతం దానం చేయాలంటూ హితబోధ చేశారు. 1605లో నాటి మొగల్ చక్రవర్తి జహంగీర్ ఈ దేశాన్ని ఇస్లామిక్ సామ్రాజ్యంగా మార్చలని చేసిన ప్రయత్నాలను వ్యతిరేకించి మత మార్పిడికి వ్యతిరేకంగా పోరాటం చేశారు. ప్రజలో పలుకుబడి, నమ్మకం కలిగిన గురు అర్జన్ దేవ్ చర్యలను అడ్డుకోవడానికి జహంగీర్ 1606లో గురు అర్జన్ దేవ్‌ను బంధించి లాహోర్ జైలులో వేశారు. గురు అర్జన్ దేవ్ పైన జరిగిన హింస ఊహాకందనిది. మండుతున్న వేడి ప్లేట్లపై కూర్చోబెట్టడం, శరీరంపై కాలుతున్న ఇసుక పోయడం లాంటి భయానక చర్యలను ఐదు రోజుల పాటు కొనసాగించారు. గురు అర్జన్ దేవ్‌ను రావి నది వద్దకు తీసుకువెళ్లిన తర్వాత తిరిగి ఆయన వెనక్కి రాలేదు, ఎవరికీ కన్పించలేదు. 16 జూన్ 1606న గురు అర్జన్ దేవ్ "రావి నది" సమీపాన చిత్ర హింసలకు గురై అమరత్వం పొందాడని, ఆ రోజున సిక్కుల గుమిగూడి ఊరేగింపులు, ఆరాధన వేడుకలు, శాంతియుత సమావేశాలు నిర్వహిస్తూ ఆయన చూపిన మార్గంలో నడవడం, ఆయన త్యాగాన్ని గుర్తు చేసుకోవడం తరతరాలుగా కొనసాగుతూ వస్తున్నది. మతం పట్ల గురు అర్జన్ దేవ్ సాహిబ్ చూపిన విశ్వాసం, మతం కోసం ప్రాణ త్యాగానికి కూడా వెనకాడకపోవడం, చిత్ర హింసలు పెట్టినా మతం మారడానికి అంగీకరించక పోవడం లాంటి లక్షణాలు నేటి సిక్కు మత పౌర సమాజానికి దారి దీపాలుగా మారాలి, ఆయన త్యాగాల పునాదులపై శాంతియుత సమాజ నిర్మాణం జరగాలని ఆశిద్దాం.

**-డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

# మనిషి జీవితంలో చివరికి మిగిలేది ఏమిటి?

శూన్యం అంటే ఏమీ లేదని అర్థం. మనిషి మరణానంతరం ఏం జరుగుతుందో ఎవరికీ ఏమీ తెలియదు. చివరకు మిగిలేది ఏమీ లేదని తెలిసినా, మనిషికి డబ్బు కోసం ఎందుకింత వెంపర్లాట? పోయేటప్పుడు తనతో ఎవరూ రారని తెలిసినా "నా వాళ్లు" అంటూ ఎందుకింత ఆరాటం? చితిమంటల కొలిమిలో తాను దహనమవుతున్నప్పుడు చుట్టూ ఏడుస్తున్న వారి రోదనలు కూడా వినిపించవని తెలిసిన మనిషికి ఎందుకింత గర్వం అనే ప్రశ్నలకు సమాధానం చెప్పడం కష్టం. మనిషి మరణానంతరం చివరికి మిగిలేది ఏమిటి అనే ప్రశ్నకు సమాధానం చెప్పడం కష్టమే కానీ 'శూన్యం' అని చెప్పడం మాత్రం సులభం. ఈ విషయం అర్థం కావాలంటే, ఫిజిక్స్ అరుణ్ కుమార్ రాసిన కవితా సంపుటి "శూన్యం" తప్పక చదవాల్సిందే. ఫిజిక్స్ అరుణ్ కుమార్ రచించిన "శూన్యం" కవితా సంపుటిలో మొత్తం 58 కవితలు కొలువుదీరగా అందులోని ప్రతి కవిత సామాన్య పాఠకులకు అనురక్తి కలిగించే విధంగా వ్రాయబడ్డాయి. ప్రతి కవితను పరిశీలించగా, అందులో ఒక్కో కవితను ఆయన రాసిన తీరు, మృదుమధురమైన పదప్రయోగం వర్ణనాతీతం అనిపిస్తుంది. పాఠకులను మంత్రముగ్ధులను చేసే సైన్స్ పదాలతో కవితలు రాయడమంటే అది ఫిజిక్స్ అరుణ్ కుమార్ కు మాత్రమే సాధ్యం అనే భావన ఏర్పడుతుంది. ఆయన వెలువరించిన "చరితకు నువ్వే ఓ ట్యాగ్ లైన్" కవిత ద్వారా నేటి యువతకు అమూల్యమైన సందేశాన్ని అందించారు. స్థాయీబేధం లేకుండా ఏ పోటీలో అయినా 'గెలుపు' మరియు 'ఓటమి' అనే రెండు పార్శ్వాలు ఉంటాయి. "గెలుపుతో పొంగి పోకు ఓటమితో కృంగిపోకు, రేపొకటుందని మరువకు" అనే నానుడిలా విజయం సాధించాలంటే అందుకు 'సాధన' ఎంతో అవసరం. లక్ష్యం చేరుకోవాలంటే నిరంతర తపస్సులా సాధన చేస్తే గానీ విజయం సాధించలేము. నిరంతర సాధన చేసిన వారికి మాత్రమే విజయం స్వాగతం పలుకుతుంది. సాధనకు పూనుకున్నప్పుడు ఎన్నో అవరోధాలు, ఆటంకాలు, దిగలాగే ప్రయత్నాలు ఎదురవుతాయి. "ఎన్ని ఆటంకాలు ఎదురైనా లక్ష్యం మీద స్పష్టత, ప్రయత్నంలో అకుంఠిత




దీక్ష అనునిత్య సాధనే విజయానికి బాట వేస్తుందని, నీ గమ్యం చేరేవరకు ప్రయాణించు.. నువ్వే భవిష్యత్తు తరాలకు ఓ భానుడివి" అంటాడు రచయిత అరుణ్. "నానమ్మ పెంచిన ప్రాణాలే" కవితను పరిశీలించగా, ప్రతి పాఠకుడు చిన్ననాటి మధుర స్మృతులను గుర్తు చేసుకునే విధంగా, తన బాల్యాన్ని మన కళ్ళ ముందు ఆవిష్కరించాడు. "నా బాల్యపు స్మృతులను నా బ్రెయిన్ మెమోరీ కార్డులో వెతకగా అసూయ, కోపం, స్వార్థం లేని పసిప్రాయం ఎంత బాగుందో.." అంటాడు.. నిజానికి అరుణ్ చెప్పిన మాట అక్షర సత్యమే కదా!. కోపం, స్వార్థం లేని చిన్ననాటి జ్ఞాపకాలతో మైమరిచిపోనివారు ఎవరుంటారు. పసిప్రాయంలో చేసిన చిలిపి పనులు గుర్తుచేసుకొని నవ్వుకోని వారు ఎవరుంటారు, ఎవరికైనా బాల్యం గొప్పదే. అంతేకాదు చంటి పిల్లలు అన్నం తినేందుకు మారాం చేస్తే "చందమామ రావే, జాబిల్లి రావే" అంటూ అమ్మ చందమామను చూపించగానే కడుపు నిండా భోజనం చేసినట్లు, చందమామ పాట ఎంతమధురమో! "ఆకాశంలో నక్షత్రాలను చూపిస్తూ.. మా తాత చెప్పిన కథ కూడా అంత మధురంగా ఉందని అంటాడు అరుణ్. "ప్రయివేటు టీచర్" కవితను పరిశీలించగా గురువు గొప్పతనం గురించి చాలామంది కవులు రాశారు కానీ గురువు ఆవేదనను అర్థం చేసుకొనేలా, అందరినీ ఆకట్టుకునేలా కవిత్వం రూపంలో రాసిన ఏకైక కవి ఫిజిక్స్ అరుణ్ కుమార్ అనే చెప్పాలి. గురువు గొప్పతనం గురించి మేధావులంతా గురువంటే దేశ నిర్మాణానికి గుండెకాయ అని.. జాతీయ జెండా మతసామరస్యానికి ప్రాణం పోసే తరువే గురువని పొగుడుతున్నప్పుడు గురువు పొందే ఆనందం మాటల్లో చెప్పలేనిది. అజ్ఞానంపై అక్షర సమరం చేస్తున్న గురువులను ప్రయివేటు టీచర్, ప్రభుత్వ టీచర్ అని రెండు పాయలుగా చీల్చడమే కాకుండా వారి జీతభత్యాలలో అత్యధిక వ్యత్యాసం ఉండటమనేది చాల బాధాకరమైన విషయాన్ని కవిత రూపంలో ఎంతో అద్భుతంగా పాఠకుడికి రసానందం కలిగే విధంగా మృదుమధురంగా "ప్రయివేటు టీచర్" కవితకు అక్షర రూపం కల్పించారు. అంతేకాకుండా కరోనా వైరస్ కాలంపై చేసిన సంతకపు దాడిలో ప్రయివేటు పంతులు బ్రతకడానికి బ్రతుకుపై గెలవడానికి కూరగాయలు అమ్ముతూ, రియల్ స్టేట్ ఎంప్లాయ్ గా ఇలా ఎన్నో పాత్రల చాటున ప్రయివేటు టీచర్ చాలీచాలని జీతంతో బతుకు పోరాటంలో పోరాడుతున్న తీరును ఎంతో చక్కగా వర్ణించారు. అయినా సరే విద్యార్థులకు మాత్రం ఆశయ పాఠాలు చెబుతూ మీరంతా కలాం గారిలా ఎదగండి అని వారి భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని ప్రయివేటు టీచర్ కు జరుగుతున్న అన్యాయంపై కవిత్వంతో పోరాటం చేస్తున్న కవి అరుణ్ కుమార్. వీరి పోరాటం ఫలించి ప్రయివేటు టీచరులందరికి న్యాయం జరుగుతుందని ఆశిద్దాం. "అమ్మ జాతీయ జెండాను ముద్దాడింది" కవిత సంపుటిని పరిశీలించగా దేశ రక్షణ కొరకు సైనికుడిగా వెళ్తూ తిరిగి వస్తానని చెప్పి వెళ్లిన కన్న కొడుకు కొన్నాళ్ల తరువాత ఓ మూటలో ఒక మాంసపు ముద్దై వస్తే వారి తల్లిదండ్రులు పడే ఆవేదన ని వర్ణించడం ఎవరికి సాధ్యపడదన్న విషయం మాత్రం నిజం. కానీ అరుణ్ రాసిన కవిత చదివితే తల్లి మనోవేదన పాఠకుడికి కొంతైనా అర్థం అవుతుంది. తిరిగి వస్తానని చెప్పి తల్లికి ఇచ్చిన మాట తప్పడమే కాకుండా తండ్రి దున్నే పొలంలో మట్టై మిగిలాడన్న వేదనలో కూడా ఆ తల్లి నా కొడుకు దేశం కోసం ప్రాణాలర్పించిన మరో భగత్ సింగ్ అంటూ రోదిస్తున్న ఆ తల్లి కళ్ళలో వెలుగునే చూస్తున్నారు జనం అంటాడు అరుణ్. దేశం కోసం వీరమరణం పొందిన జవాన్ ను కడసారి చూసేందుకు వచ్చిన జనాన్ని, వారు చేసే నినాదాలను చూస్తూ యావత్ దేశం కన్నతల్లి కన్నీటి వేదన చూసి గుండె చెరువవుతుంది. మట్టై మిగిలిన వీరుడు, ఓ మొక్కై మొలిచి ధీరుడిగా ఆ మొక్క దేశం కోసం ఓ యోధుడిలా ప్రకాశించమని, ప్రాణాలివ్వమని చెబుతుంది. అది అర్థం చేసుకున్న కన్నతల్లి మరోసారి జాతీయ జెండాను ముద్దాడింది అని ఈ కవిత సారాంశం. దేశ భద్రత కోసం బలైన సైనికుడా నీ త్యాగం మరువలేనిది. ప్రతి పాఠకుడు ఈ కవిత చదివిన తర్వాత సెల్యూట్ చేయాల్సిందే. అంత అద్భుతంగా వర్ణించాడు అరుణ్. ఫిజిక్స్ అరుణ్ కుమార్ రాసిన 58 కవితల్లో ప్రతి కవిత దేనికదె ప్రత్యేకమే. ప్రతి కవితను పాఠకుడు చివరిదాకా చదివి ఆనందించడంతో పాటు మధురానుభూతి చెందుతాడు. ప్రతి కవితలో చమత్కారమైన పద విన్యాసంతో పాఠకుడిని ఆకర్షించే నవరసాలు చొప్పించడం అరుణ్ కుమార్ రచనా నైపుణ్యానికి కలికితు రాయిగా నిలుస్తాయి. సమాజాభివృద్ధికి ఉపయోగపడే మరిన్ని కవితలు అరుణ్ కుమార్ కలం నుండి జాలువారాలని ఒక పాఠకుడిగా నా ప్రగాఢ ఆకాంక్ష.

**-వ్యాసకర్త**
**కోట దామోదర్,**
**మొబైల్ 9391480475**

# ఆదర్శ సంపాదకులు ఖాసా సుబ్బారావు

**జూన్ 16...ఖాసా సుబ్బారావు వర్ధంతి**



గాంధేయవాదానికి, నీతి నియమాలకు నిలువెత్తు దర్పణంగా, బతికిన ప్రముఖ పత్రికా సంపాదకుడు ఖాసా సుబ్బారావు. నెల్లూరు జిల్లా కావలి పట్టణంలో యాజ్ఞవల్క్య బ్రాహ్మణ (ప్రథమశాఖ) సామాన్య మధ్యతరగతి కుటుంబంలో రామాబాయమ్మ, సుందర రామారావు దంపతులకు 1896, జనవరి 23న జన్మించారు. ఖాసా హైస్కూలు విద్య నెల్లూరులో పూర్తి చేసి మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాల నుండి ఫిలాసఫీ ప్రధాన విషయంగా డిగ్రీ పుచ్చుకున్నారు. డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ మద్రాసు కాలేజీలో వీరికి గురువు. ఈయనపై డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ బోధనల ప్రభావం జీవితాంతం ఉంది. డిగ్రీ పూర్తి అయిన తరువాత న్యాయ శాస్త్రంలో పట్టా సంపాదించారు. కానీ కారణాంతరాల వల్ల న్యాయవాద వృత్తి చేపట్టలేదు. పూర్వీకులు మహారాష్ట్ర ప్రాంతం నుండి నెల్లూరుకు వలసవచ్చారు. భార్య భవానిబాయి, తల్లి రామాబాయమ్మ లతో కలిసి నెల్లూరు జిల్లా పల్లిపాడులో గాంధీజీ ప్రారంభించిన పినాకినీ సత్యాగ్రహ ఆశ్రమంలో ఉన్నారు. చతుర్వేదుల వెంకటకృష్ణయ్య, దిగుమర్తి హనుమంతరావు, బుచ్చిక్రిష్ణమ్మ, కొండిపర్తి పున్నయ్య తదితర ఆశ్రమ వాసులతో కలిసి సత్యం, అహింస, బ్రహ్మచర్యం మొదలయిన 11 సూత్రాలను ఆచరిస్తూ, నిర్మాణకార్యక్రమంలో పాల్గొన్నారు. రాజమండ్రి వెళ్లి ఉపాధ్యాయ శిక్షణ పొందాడు. నెల్లూరు జిల్లా కందుకూరు జిల్లా బోర్డు మాధ్యమిక పాఠశాల ప్రధానోపాధ్యాయ పదవిలో కొంతకాలం పనిచేశాడు. ఈ ఉద్యోగం అతనికి సంతృప్తిని ఇవ్వలేదు. రాత్రి వేళల్లో స్కూలు సమీపంలో ఉన్న 50 మంది వయోజనులకు చదువు చెప్పి వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాడు. స్వాతంత్ర్యోద్యమ క్రమంలో గాంధీజీ సహాయ నిరాకరణ ఉద్యమ సందర్భంలో ఖాసా సుబ్బారావు 1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని, సత్యాగ్రహ లక్ష్యాలను ప్రజలకు వివరించడానికి అనేక చోట్ల విస్తృతంగా పర్యటించారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నందుకు ఈయన 6 నెలల కఠిన కారాగార శిక్ష అనుభవించారు. 1931లో మద్రాసు చైనా బజారులో విదేశీ వస్తు బహిష్కరణ ఉద్యమంలో పాల్గొన్నప్పుడు పోలీసు లాఠీ దెబ్బలు తగిలి తీవ్ర రక్తస్రావం జరిగి మూర్ఛ పోయారు. ఈ సంఘటన బ్రిటీష్ పార్లమెంటులో ప్రకంపనలు సృష్టించింది. ఆ సంఘటనపై విచారణ జరిపిన ఏక సభ్య కమిషన్ లార్డ్ లూథియన్ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఖాసా సుబ్బారావును పరామర్శించి లాఠీచార్జ్ ను తీవ్రంగా ఖండించింది. 1942-44ల మధ్య ఈయన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని 20 నెలల కారాగార వాసం అనుభవించారు. మద్రాసు ప్రెసిడెన్సీలో నివసించే ఆంధ్రులు వివక్షకు గురయ్యే వారని టంగుటూరి ప్రకాశం భావించి మద్రాసాంధ్రులకు బాసటగా స్వరాజ్య పత్రికను స్థాపించి నడిపారు. ఉపాధ్యాయ వృత్తి తర్వాత 1921లో ఖాసా సుబ్బారావు మద్రాసుకు వెళ్ళి, ఓసారి జాతీయ భావాల ప్రచార కార్యక్రమంలో భాగంగా మద్రాసులోని స్వరాజ్య పత్రిక కార్యాలయానికి వెళ్లినప్పుడు అక్కడ ఉన్న టంగుటూరి ప్రకాశం పంతులు ఖాసా లోని దేశభక్తిని గమనించి తన బదులు స్వరాజ్య పత్రికలో సంపాదకీయం రాయడానికి సుబ్బారావును కోరారు. అది మొదలు సుబ్బారావు పత్రికా లోకంలో తన వైభవాన్ని విశేషంగా చాటు కున్నారు. భాష, భావ వ్యక్తీకరణ, స్పష్టత, నిర్భీతి లాంటి గుణాల వల్ల సుబ్బారావును పాఠక లోకం విశేషంగా అభిమానించింది. అప్పటి నుండి ఖాసాకు పత్రికా రంగంతో విడదీయరాని అనుబంధం ఏర్పడింది. అలా ఖాసా సుబ్బారావు చివరకు జర్నలిజం లోనే స్థిరపడి పోయారు. ఈ పత్రికకు ప్రకాశం పంతులు మేనేజింగ్ డైరెక్టర్‌గా, సంపాదకుడిగా వ్యవహరించాడు. కె.ఎం.ఫణిక్కర్ ఇన్‌ఛార్జ్ ఎడిటర్‌గా వ్యవహరించేవారు. ఖాసా సుబ్బారావుతో పాటు ఎస్.ఎన్.వరదాచారి, కోలవెన్ను రామకోటేశ్వర రావు, ఎం.చలపతిరావు మొదలైన వారు ఈ పత్రిక ఉప సంపాదకులుగా వ్యవహరించారు. జాతీయ భావాలు అధికంగా ఉన్న ఖాసాను ప్రకాశం పంతులు ఏరికోరి తన పత్రిక సంపాదకునిగా నియమించు కున్నారు. రాజాజీతో పాటు పలువురు రాజకీయ ఉద్దండులు ఆయన కలంపోటుకు గురయ్యారు. అయినప్పటికీ అందరూ ఆయన్ను ఎంతో గౌవించే వారు. అభిమానించే వారు. టంగుటూరి ప్రకాశం ఈ పత్రికలో పనిచేసే కార్మికులకు వేతనాలు చెల్లించలేక పోతే ఖాసా కార్మికుల పక్షాన నిలిచారు. కార్మికులకు వేతనాలు చెల్లించాలని ప్రకాశంకు ఘాటైన లేఖలు వ్రాసేవారు. ఆర్థిక సంక్షోభం వల్ల ఈ పత్రిక మూతబడింది.

**-రామ కిష్టయ్య సంగన భట్ల సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్... 9440595494**

# చినుకు పడితే చిత్తడే..

## • ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లేదెలా!



**అల్లవరం, జూన్15 (నినాదం న్యూస్):** అల్లవరం మండల కేంద్రంలో దాదాపు కార్యాలయాలన్నీ అక్కడే ఉన్నాయి. అన్నిటికంటే పేదలకు వైద్యసేవలు పొందే 30 పడకల ఆసుపత్రి అక్కడే ఉంది. అల్లవరం ప్రధాన రోడ్డు మార్గం నుంచి ఈ ఆసుపత్రి, తహసీల్దార్ తదితర కార్యాలయాలకు వెళ్లాలంటే సుమారు 200 మీటర్లు దూరం మరో రోడ్డు మార్గం ద్వారా వెళ్లాలి. మండల ప్రజలు ఇక్కడే అసలు సమస్యలు ఎదుర్కొంటున్నారు. నిత్యం ఇక్కడికి పదుల సంఖ్యలో రాకపోకలు సాగించే సామాన్య ప్రజలే కాదు. ఆసుపత్రి, ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది కూడా ఇటువైపుగా వెళ్లాలంటే నరకం చూస్తున్నారు. సుధీర్ఘకాలం క్రితం వేసిన రోడ్డు పూర్తిగా అధ్వానంగా మారడంతో ఇప్పుడు చినుకు పడితే చాలు చిత్తడిగా మారి ఆపై బురద మయంగా తయారవుతోంది. దీంతో నడిచి వెళ్లే వాళ్లు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా ద్విచక్ర వాహనాలపై వెళ్లేవారు అయితే జర్రున జారి పడుతున్నారు. ఈ ఆసుపత్రిలో వైద్యాధికారిగా పనిచేస్తున్న డాక్టర్ కూడా శనివారం ఇదే చేదు అనుభవాన్ని ఎదుర్కొన్నారు.

**పదేళ్ల క్రితం నిర్మించిన రోడ్డే దిక్కు..**

అల్లవరం ఆసుపత్రి, తహసీల్దార్ కార్యాలయాలకు వెళ్లే ఈరోడ్డును పదేళ్ల క్రితం మెటల్ రోడ్డుగా వేశారు. ఆ తర్వాత ఇటువైపుగా ఇన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నా ఎవ్వరూ పట్టించుకున్న పాపాన పోలేదు. దీంతో ఈ రోడ్డు అత్యంత దారుణంగా మారింది. చిన్నపాటి వర్షం వస్తే చాలు బురదతో నిండిపోయి జారిపడే పరిస్థితి ఏర్పడుతుంది. అయితే ఈ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన గత ప్రభుత్వ సమయంలో పలు సార్లు ప్రతిపాదనలు చేసిన నిధులు వెచ్చించక ఒక్క అడుగు ముందుకు పడలేదు..కూటమి ప్రభుత్వం వచ్చాక ఇటీవలే ఈ రోడ్డు అంచనాలు రూపొందించారు. కానీ నేటికీ కార్యరూపం దాల్చలేదు.

**తాత్కాలికంగానైనా చర్యలు కరవు..**

కీలకమైన ప్రభుత్వ కార్యాలయాలున్న ఈ రోడ్డు మార్గం వర్షాకాలంలో మరింత దారుణంగా మారుతుందని కార్యాలయాల సిబ్బంది, ప్రజలు వాపోతున్నారు. శాస్వత ప్రాతిపదికన రోడ్డు నిర్మించే వరకు అయినా తాత్కాలికంగాన్కెనా గ్రావెల్ వేసి బురద నుంచి తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులు తప్పించాలని కోరుతున్నారు. అయితే దీనిపై అధికారులను వివరణ కోరగా రోడ్డు అంచనాలు సిద్ధం అయ్యాయని, త్వరలోనే రోడ్డు నిర్మాణం చేపడతారని చెబుతున్నారు.

## కూటమి మోసాలపై వెన్నుపోటు పుస్తకం ఆవిష్కరణ



**అమరావతి, నినాదం న్యూస్:** ఏపీలో కూటమి ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తుందని ఆరోపిస్తూ కూటమి మోసాలపై వెన్నుపోటు అనే పుస్తకాన్ని వైసీపీ ఆదివారం ఆవిష్కరించింది. విశాఖపట్నంలోని వైసీపీ కార్యాలయంలో ఎంపీ బాబురావు, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, కేకే రాజు, గణేష్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ కూటమి ఏడాది పాలనవైఫల్యాలను , మోసాలను ఎండగడుతామని పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై కేసులు పెడుతుందని ఆరోపించారు. వైసీపీ నాయకులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలో రూ. లక్షా 50 వేల కోట్ల అప్పులు చేసి ప్రజలకు ఒరగబెట్టిందేమి లేదని పేర్కొన్నారు . పేద ప్రజలను మోసం చేయడంతో చంద్రబాబు దిట్ట అని విమర్శించారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని పేర్కొన్నారు. నాయకులు, అధికారుల తప్పిదం వల్ల ఏపీలో వైసీపీ ఓటమి పాలైందని స్పష్టం చేశారు.

## గోడ కూలి ఇద్దరు కార్మికులు మృతి

**అమరావతి, నినాదం న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌లో గోడ కూలిన ఘటనలో ఇద్దరు కూలిలు మృతి చెందారు. విజయనగరం జిల్లా చిన్నారావు, ఎర్రిబాబు అనే ఇద్దరు కూలిలు గోడను కూల్చివేస్తుండగా ప్రమాదవశాత్తు వారి మీద పడింది. దీంతో ఇద్దరు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులకు సమాచారం అందించడంతో అక్కడికి చేరుకుని మృతదేహాలను వెలికి తీయించారు. అనంతరం కేసు నమోదు చేసుకుని మృతదేహాలను ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు ఘటనా స్థలానికి చేరుకుని బోరున విలపించారు.

# పక్షులు వచ్చాయి.. పండుగ చేశారు

## • మన్యంలో విహంగాల కనువిందు..



**పార్వతీపురం, జూన్15 (నినాదం న్యూస్):** పార్వతీపురం మన్యం జిల్లాలో వలస పక్షుల రాకతో స్థానికులు ఘనంగా పండుగ జరిపారు. సీతానగరం మండలం చెల్లంనాయుడువలసలో రుతుపవనాల రాకను సూచించే సైబీరియా వలస పక్షులు సందడి చేస్తున్నాయి. ఈ పక్షులు ప్రతి ఏటా జూన్ రెండో వారంలో గ్రామానికి వచ్చి డిసెంబరులో తమ స్వదేశమైన సైబీరియాకు తిరిగి వెళతాయి. గ్రామ పరిసరాల్లోని చింత చెట్లపై స్థావరాలు ఏర్పాటు చేసుకుని ఆరు నెలల పాటు గ్రామస్థులకు కనువిందు చేస్తాయి. ఈ పక్షుల రాకతో వర్షాలు కురుస్తాయన్న నమ్మకం స్థానికుల్లో బలంగా ఉంది. గత రెండు రోజులుగా గుంపులు గుంపులుగా వచ్చి వలస పక్షులు చెట్ల పై స్థిరపడ్డాయి. గ్రామస్తులు నమ్మినట్లే పక్షులు రాగానే వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నాయి. సైబీరియా నుంచి వేల కిలోమీటర్లు ప్రయాణించి వచ్చిన ఈ పక్షులు చింత చెట్ల గుండీలను గూడుగా మలచుకుని తమ కిలకిల శబ్దాలతో పరిసరాలను ఉల్లాసంగా మార్చాయి. స్థానికులు ఈ పక్షులను రుతుపవన దూతలుగా భావిస్తారు. గ్రామంలోని పిల్లలు, వృద్ధులు ఈ అతిథులను చూసేందుకు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. ఈ పక్షుల రాకతో వర్షాకాలం ఆసన్నమైందని పంటలు సమృద్ధిగా పండుతాయని రైతులు విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ సంప్రదాయం దశాబ్దాలుగా కొనసాగుతోంది. పక్షుల రాకను గ్రామస్థులు ఒక పండుగలా జరుపుతున్నారు. పర్యావరణ సమతుల్యతలో ఈ వలస పక్షుల పాత్ర కీలకమనే అభిప్రాయంతో ఈ పక్షుల సంరక్షణకు స్థానికులు నడుం బిగిస్తారు. పక్షులకు హాని కలగకుండా చూడటంతో పాటు చెట్లను కాపాడటం, పక్షులకు ఆటంకం కలగకుండా చూడటం వంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ సైబీరియా పక్షులు కేవలం వలస పక్షులు మాత్రమే కాదు, తమ జీవన విధానంలో ఒక పాత్రగా మారిపోయాయి.

## తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న సినీ ప్రముఖులు



**తిరుమల, నినాదం న్యూస్:** తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో అన్ని కంపార్టుమెంట్లలో నిండి సేవా సదన్ వరకు క్యూలైన్లో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 20 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 91,720 మంది భక్తులు దర్శించుకోగా 44,678 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా రూ. 3.80 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు. కాగా ఆదివారం సినీ ప్రముఖులు శ్రీవారిని దర్శించుకున్నారు. నటుడు సుమన్, రాజేంద్రప్రసాద్ వేరువేరుగా స్వామివారి సేవలో పాల్గొన్నారు. టీటీడీ అధికారులు వీరికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

# నిద్రమత్తులో డాక్టర్..

## • ట్రీట్‌మెంట్ అందక అప్పుడే పుట్టిన బిడ్డ మృతి!



**అమరావతి, నినాదం న్యూస్:** ఓ వైద్యురాలి నిర్లక్ష్యం కారణంగా అప్పుడే పుట్టిన పసిబిడ్డ ప్రాణాలు కోల్పోయింది. పురిటి నొప్పులు వస్తున్నాయి ప్రసవం చేయాలని గర్భిణీ బంధువులు వెళ్లి ఎంత బతిమిలాడినా అటు వైద్యులు కానీ.. ఇటు సిబ్బంది కానీ నిద్రమత్తులో వినిపించుకోలేదు. ఇంతలో ప్రసవం జరిగి మగబిడ్డ పుట్టినప్పటికీ.. సరైన సమయంలో వైద్యం అందకపోవడంతో ప్రాణాలు దక్కలేదు. ఈ దారుణ ఘటన కాకినాడ జిల్లా తాళ్లరేవు సామాజిక ఆరోగ్యం కేంద్రం(సీహెచ్‌సీ)లో శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలంలోని పెద్దబొడ్డు వెంకటాయపాలేనికి చెందిన గర్భిణి చెక్కా మాధురికి నెలలు నిండటంతో శుక్రవారం ఉదయం తాళ్లరేవు సామాజిక కేంద్రంలో చేర్పించారు. శనివారం తెల్లవారుజామున మాధురికి నొప్పులు ఎక్కువయ్యాయి. ఆ సమయంలో మాధురి బంధువులు వెళ్లి వైద్యురాలు స్నేహలత, సిబ్బందిని లేపడానికి ప్రయత్నించారు. కానీ వారెవరూ నిద్రలేవలేదు. ఇంతలో మహిళా స్వీపర్ మంచం వద్దకు వెళ్లేసరికి మాధురికి మగబిడ్డను ప్రసవించింది. ఇది గమనించిన స్వీపర్ బిడ్డ పేగు కత్తిరించి సపర్యలు చేసింది. ఆ తర్వాత కొద్దిసేపటికి ఇద్దరు స్టాఫ్ నర్సులు, వైద్యురాలు వచ్చి బిడ్డను పరిశీలించారు. అప్పటికే బిడ్డలో ఎలాంటి కదలికలు లేకపోవడంతో పరిస్థితి విషమంగా ఉందని, కాకినాడ జీజీహెచ్‌కు తరలించాలని సూచించారు. కంగారుపడిపోయిన గర్భిణీ బంధువులు వెంటనే పసికందును తీసుకుని కాకినాడ జీజీహెచ్‌కు వెళ్లారు. అక్కడ శిశువును పరీక్షించిన వైద్యులు.. చాలాసేపటి క్రితమే మృతిచెందినట్లు నిర్ధారించారు. ఈ ఘటనపై గర్భిణి మాధురి కుటుంబసభ్యులు, బంధువులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తాళ్లరేవపు ఆస్పత్రి వద్ద ధర్నాకు దిగారు. శిశువు మృతికి కారణమైన వైద్యురాలు స్నేహలతను సస్పెండ్ చేయాలని, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు వారు ఆందోళన చేయడంతో కాకినాడ ఆర్డీవో మల్లిబాబు, ముమ్మడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు అక్కడకు చేరుకుని బాధితులతో మాట్లాడారు. న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు. కాగా, ఈ ఘటనపై విచారణ చేపట్టిన అధికారులు స్టాఫ్ నర్స్ ఎ.ఇందిరను సస్పెండ్ చేశారు. విచారణ నివేదిక ఆధారంగా మరిన్ని చర్యలు తీసుకుంటామని కాకినాడ ఆర్డీవో తెలిపారు.

# 20 ఏళ్లుగా ఆ కుటుంబానికి ఆసరాగా ఉన్న ఆవు మృతి..

## • ప్రత్యేక పూజలతో అంత్యక్రియలు



**ఏర్పేడు, జూన్15 (నినాదం న్యూస్):** హిందూ సంస్కృతిలో గోవు ఎంతో పవిత్రమైంది. అంతే కాదు గోవులో ప్రతి అణువు ఒక్కో దేవతగా చూసే వారందరికీ దైవస్వరూపం గా పరిగణిస్తారు. అందుకే గోవును గోమాతగా పూజిస్తారు. గోవు నుంచి పొందే పాలు, పెరుగు, వెన్న వంటి పదార్థాలు ఆరోగ్య కరమైనవే కాదు పవిత్రమైనవి. పోషక విలువలు ఉండేవిగా పరిగణిస్తారు. ఇక గోవు పేడ, మూత్రం కూడా వ్యవసాయంలో ఎరువుగా, క్రిమిసంహారకంగా ఉపయోగ పడుతుండగా, గోవును పూజిస్తే సకల సంపదలు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయన్నది నమ్మకం. రైతు కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉండే పాడి ఆవు మృతి తిరుపతి జిల్లాలో ఒక కుటుంబానికి తీరని విషాదాన్ని మిగిల్చింది. ఏర్పేడు మండలం వికృతమాల గ్రామానికి చెందిన శేఖర్ యాదవ్ అనే రైతు ఇంట్లో 20 ఏళ్లుగా ఉన్న ఆవు మృతి చెందింది. దాదాపు పాతికేళ్ళుగా పాల వ్యాపారంతో జీవనం సాగిస్తున్న శేఖర్ యాదవ్ ఇంట్లో ఆవు మృతి తీరని విషాదాన్ని మిగిల్చింది. పాలు అమ్ముతూ జీవనం సాగించే పాడి రైతు ఇంట్లోని ఆవు మరో 18 దూడలకు జన్మనిచ్చి ఆ కుటుంబానికి ఆర్థికంగా ఆసరానిచ్చింది. కుటుంబంతో ఒక్కటిగా బంధం ఏర్పరచుకున్న ఆవు మరణించడంతో ఆ కుటుంబానికి శోకాన్ని మిగిల్చింది. దాదాపు 2 దశాబ్దాలుగా పాడి రైతు శేఖర్ కుటుంబానికి అన్ని విధాల తోడుగా ఉన్న ఆవు మరణించడంతో అంత్యక్రియలు కూడా ఘనంగా నిర్వహించారు. ఆవు రుణం తీర్చుకోవాలనుకున్న శేఖర్ యాదవ్ కుటుంబ సభ్యులు మృతి చెందిన గోవుకు కుటుంబ సభ్యులతో పాటు చుట్టుపక్కల మహిళలు పూజలు నిర్వహించి అంత్యక్రియలు పూర్తి చేశారు. ఇన్నేళ్లుగా కుటుంబానికి ఎంతో సాయంగా ఉన్న గోమాత మృతితో శేఖర్ కుటుంబం కన్నీటి పర్యంతం కాగా, గోమాతకు వేడుకగా అంత్యక్రియలు నిర్వహించడంలో గ్రామస్థులు కూడా భాగస్వామ్యం అయ్యారు.

# ఒకే కుటుంబంలో 12 మంది పిల్లలకు తల్లికి వందనం..



**తిరుపతి, జూన్15 (నినాదం న్యూస్):** తల్లికి వందనం పేరుతో రాష్ట్రంలో తల్లుల్లో ఆనందాన్ని నింపింది ఏపీ సర్కార్. అర్హులందరికీ సూపర్ సిక్స్ లోని తల్లికి వందనం పథకాన్ని అమలు చేసింది. ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమంది అర్హులకు ఒక్కొక్కరికి రూ 13 వేలు చొప్పున బ్యాంకు ఖాతాలకు నగదు జమ చేసింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం అమలు చేస్తామని చెప్పిన మాట మేరకే నగదు జమ చేసింది. విద్యా సంవత్సరం ప్రారంభం రోజే పథకాన్ని అమలు చేసి ఊహించని సహాయం పేద కుటుంబాలకు చేసింది. ఇలా రాష్ట్రంలోని అమ్మల కళ్ళల్లో ఆనందం నింపిన ప్రభుత్వం అన్నమయ్య జిల్లా లోని ఒక ఉమ్మడి కుటుంబంలో 12 మంది పిల్లలను తల్లికి వందనం పథకానికి అర్హులుగా గుర్తించింది. కలకడకు చెందిన హసీనుల్లాకు నలుగురు కొడుకులు కాగా ఉమ్మడి కుటుంబంలో ఉన్న నలుగురు తల్లుల సంతానం 12 మందికి తల్లికి వందనం డబ్బులు జమ చేసింది. 12 మంది పిల్లలకు గాను మొత్తం రూ.1.56 లక్షల నగదు బదిలీ చేసింది. కలకడకు చెందిన టి.నసీన్, బి.ముంతాజ్, ఇరానీ, ఆసియా అనే తల్లుల అకౌంట్ లలో నగదు జమ అయింది. దీంతో ఆ కుటుంబంలో ఆనందానికి హద్దుల్లేకుండా పోయింది. పేదరిక కుటుంబానికి ఒకేసారి తల్లికి వందనం పేరుతో ఒకే ఇంటిలో 12 మందికి రూ.1.56లక్షలు రావడంతో హర్షం వ్యక్తం చేస్తూ సీఎం చంద్రబాబుకి ధన్యవాదాలు తెలిపారు కుటుంబ సభ్యులు.

# దేశంలోనే చంద్రబాబు నెంబర్ వన్ సీఎం

## • తేల్చి చెప్పిన టాలీవుడ్ హీరో సుమన్



**అమరావతి, నినాదం న్యూస్:** ప్రముఖ సినీ నటుడు సుమన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు తన అనుభవం, దార్శనికతతో రాష్ట్రాన్ని అభివృద్ధి మార్గంలో నడిపిస్తున్నారని సీనియర్ హీరో సుమన్ పేర్కొన్నారు. ఇవాళ(ఆదివారం) సుమన్ మీడియాతో మాట్లాడుతూ.. "సీఎం చంద్రబాబు ఒక విజనరీ. ఎలాంటి సంక్షోభం వచ్చినా పరిష్కరించగలిగే సమర్థుడు చంద్రబాబు అంటూ.. దేశంలోనే నెంబర్ వన్ సీఎం చంద్రబాబే" అని ఆయన తేల్చి చెప్పారు. ఈ తరుణంలో దెబ్బతిన్న రాష్ట్రాన్ని చక్కదిద్దాలంటే సీఎం చంద్రబాబు వల్లే సాధ్యం అవుతుందన్నారు. హైదరాబాద్‌ను ఆయన అభివృద్ధి చేసిన తీరు అందుకు నిదర్శనం. సీఎం చంద్రబాబు హైటెక్ సిటీ, శంషాబాద్ ఎయిర్ పోర్టు వంటి నిర్మాణాలతో ఒక ఆర్కిటెక్చర్ మ్యాప్‌ను ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు. నేడు ఏపీ అభివృద్ధి అంటే ఒక పరీక్ష వంటిదని.. దాదాపు ఎడారి వంటి ప్రాంతాన్ని సుభిక్షంగా తయారు చేయాలంటే ఆయనకు సమయం ఇవ్వాలి. ప్రజలందరూ అందుకు సహకరించాలి అని సుమన్ తెలిపారు. ఏది ముందు చేయాలి, ఏది తర్వాత చేయాలనేదానికి ప్రయారిటీ ఉంటుందని అన్నారు. ఈ క్రమంలో మనకు కావాల్సింది ఇప్పుడే జరగాలి అంటే కుదరదు, అందుకోసం వేచి చూడాలి అన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రధాని నరేంద్ర మోడీ సహకారం ఉంది అని సినీ నటుడు సుమన్ పేర్కొన్నారు. ఈ క్రమంలో ఎన్డీయే కూటమి హయాంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# పొగాకు బోర్డు ద్వారా రూ.150 కోట్లు కేటాయించండి



**అమరావతి, నినాదం న్యూస్:** పొగాకు కొనుగోళ్ల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసే రూ.300 కోట్లలో టొబాకో బోర్డు రూ.150 కోట్లు భరించేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కోరారు. ఉండవల్లి క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రితో కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఈ రోజు భేటీ అయ్యారు. రాష్ట్రంలోని వివిధ అంశాలపై ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి చర్చించారు. హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోళ్లు, పామాయిల్ పై దిగుమతి సుంకం తగ్గింపు, ఆక్వా ఎగుమతులు, మ్యాంగో పల్ప్ పై జీఎస్టీ తగ్గింపుపై అంశాలపై సీఎం.. కేంద్ర మంత్రికి వినతిపత్రం అందించారు. హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోళ్లు, పామాయిల్ పై దిగుమతి సుంకం తగ్గింపు, ఆక్వా ఎగుమతులు, మ్యాంగో పల్ప్ పై జీఎస్టీ తగ్గింపుపై చర్చ జరిగింది. టొబాకో బోర్డు ద్వారా ఏపీలో పొగాకు కొనుగోళ్ల నిమిత్తం రూ.150 కోట్లు కేటాయించాలని ముఖ్యమంత్రి కోరారు. పొగాకు ధరలు తగ్గిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వమే రూ.300 కోట్లతో 20 మిలియన్ కేజీలు కొనుగోలు చేస్తున్నట్టు వెల్లడించారు. బాపట్ల, గుంటూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో ఏడు చోట్ల పొగాకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని సీఎం వివరించారు. పొగాకు ఉత్పత్తి, మార్కెటింగ్ వంటి అంశాలను టొబాకో బోర్డు ద్వారా నియంత్రించేలా చట్టసవరణ చేయాలని కోరారు. ఆయిల్ పాం దిగుమతి సుంకాన్ని 10 శాతానికి తగ్గించడంపై పున రాలోచన చేయాలన్నారు. దిగుమతి సుంకం తగ్గించడం వల్ల రాష్ట్రంలోని పామాయిల్ రైతులకు సరైన ధర రావడం లేదని.. తీవ్రంగా నష్టపోతారని కేంద్ర మంత్రికి వివరించిచారు. దిగుమతి సుంకం తగ్గింపు నిర్ణయం.. కేంద్రం నిర్దేశించిన నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ లక్ష్యాలకు కూడా ఇబ్బందికరంగా ఉంటుందనే విషయాన్ని గుర్తు చేశారు. ఆక్వా ఎగుమతులపై అమెరికా విధించిన సుంకాల విషయంలో ఆ దేశంతో చర్చలు జరపాలని సూచించారు. సీఫుడ్ పై అమెరికా విధించిన 27 శాతం సుంకాలు ఏపీలోని 8 లక్షల మంది ఆక్వా రైతులపై ప్రభావితం చూపుతోందని వెల్లడించారు. ఏపీ ఆక్వా రైతులపై ఈ భారాన్ని తగ్గించేలా చొరవ తీసుకోవాలని కోరారు. అదేవిధంగా మ్యాంగో పల్ప్ పై జీఎస్టీని 12 నుంచి 5 శాతానికి తగ్గించాలన్నారు. ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లినట్టు పీయూష్ గోయల్ కు చంద్రబాబు నాయుడు చెప్పారు.

# అమ్మఒడిని ఒకసారి ఎగ్గొట్టారు

## • టీడీపీ నేత సంచలన వ్యాఖ్యలు



**అమరావతి, నినాదం న్యూస్:** ఎన్డీయే కూటమి ప్రభుత్వంపై వైసీపీ చేస్తోన్న విమర్శలను టీడీపీ నేత పట్టాభి రామ్ తిప్పికొట్టారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని తెలిపారు. సీఎం చంద్రబాబు రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్తున్నారని పట్టాభిరామ్ పేర్కొన్నారు. ఈ తరుణంలో గత ప్రభుత్వం పై టీడీపీ నేత పట్టాభి సంచలన వ్యాఖ్యలు చేశారు. గత వైసీపీ ప్రభుత్వం అమ్మఒడిని ఒకసారి ఎగ్గొట్టిందని, కోతలు పెట్టుకుంటూ అమలు చేసిందని ఆయన విమర్శించారు. టాయిలెట్ల నిర్వహణ పేరుతో రూ.2,178 కోట్లకు కోత పెట్టారని ఆరోపించారు. ఆ కట్ చేసిన డబ్బులు ఎక్కడికెళ్లాయో తెలియదని పట్టాభి రామ్ వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం చివరిసారిగా 42.61 లక్షల మందికి అమ్మఒడి ఇచ్చిందని, ఈ ప్రభుత్వం 67.27 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం ఇస్తోందని ఆయన వివరించారు. ఏపీలో సీఎం చంద్రబాబు ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూ, సంస్కరణలు తీసుకొచ్చారని టీడీపీ నేత పట్టాభి వెల్లడించారు.

# శిలాఫలకం ధ్వంసం..

## • వైసీపీ నేత జగన్మోహన్ అరెస్ట్



**కదిరి, జూన్15 (నినాదం న్యూస్):** ఏపీలోని శ్రీ సత్యసాయి జిల్లా కదిరిలో వైసీపీ నేతలు రెచ్చిపోయారు. గాండ్లపెంట మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన శిలాఫలకాలు ధ్వంసం అయ్యాయి. దీనిపై పోలీసులు విచారణ చేయగా, వైసీపీ నేతలే ధ్వంసం చేశారని నిర్ధారణ అయింది. ఈ క్రమంలో మాజీ ఎంపీపీ, వైసీపీ నేత జగన్మోహన్‌తో పాటు మరికొందరు ధ్వంసం చేసినట్లు పోలీసులు గుర్తించారు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు జగన్మోహన్‌తో పాటు పలువురిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. దీంతో ఫేక్ కేసు నమోదు చేశారంటూ ఆరోపిస్తూ.. పోలీస్ స్టేషన్ వద్ద వైసీపీ నేతలు హల్‌చల్ చేశారు. ఈ క్రమంలో శాంతిభద్రతలకు భంగం కలిగిస్తున్నారని పోలీసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్ ముందు రెచ్చిపోయిన వైసీపీ నేతలకు పోలీసులు ధీటుగా సమాధానం ఇచ్చారు.

# పథకాలపై ప్రశ్నిస్తే.. బెదిరిస్తున్నారు

## • మాజీ మంత్రి సంచలన వ్యాఖ్యలు



**అమరావతి, నినాదం న్యూస్:** ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం పై వైసీపీ నేత, మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలో ఇవాళ(ఆదివారం) హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో ఆయన మాట్లాడుతూ.. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడంలో విఫలమైందని బుగ్గన విమర్శించారు. పథకాల అమలు పై ప్రశ్నిస్తే బెదిరిస్తున్నారని ఆయన ఆరోపించారు. హామీలపై నిలదీస్తే తోక కట్ చేస్తామంటున్నారు. అక్రమంగా కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారని మాజీ మంత్రి బుగ్గన మండిపడ్డారు. సంపద సృష్టిస్తామని హామీలు ఇచ్చి, 30 శాతం అప్పులు పెంచారని దుయ్యబట్టారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు సూపర్ సిక్స్ హామీలను అమలు చేశామని అంటున్నారు. కానీ.. రాష్ట్రంలో ఉచిత బస్సు ప్రయాణం, రైతుబంధు, నిరుద్యోగ భృతి, మహిళలకు రూ.1500 హామీలను ఏమయ్యాయని బుగ్గన ప్రశ్నించారు. అమలు చేయాలేని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపోతే, రాష్ట్రంలో మద్యం తప్ప, ఏ వ్యాపారం సాగడం లేదని మాజీ మంత్రి బుగ్గన ఆరోపించారు. జీఎస్టీ వసూళ్లలో 24 శాతం ఆదాయం తగ్గిందని ఆయన విమర్శించారు.

# ఆ రోజును గుర్తు చేసుకుంటున్నాను.. నాన్న

## • వైఎస్ జగన్ ఎమోషనల్ కామెంట్స్



**అమరావతి, నినాదం న్యూస్:** ఫాదర్స్ డే సందర్భంగా పలువురు ప్రముఖులు, సెలబ్రిటీలు శుభాకాంక్షలు తెలియజేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఈ క్రమంలో ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ట్విట్టర్ వేదికగా ఫాదర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ తరుణంలో ఫాదర్స్ డే ని పురస్కరించుకుని తన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డిని మాజీ సీఎం వైఎస్ జగన్ స్మరించుకున్నారు. ఈ క్రమంలో "అన్ని విషయాల్లో మీరే నాకు ఆదర్శం. రోల్ మోడల్. నా ప్రతి అడుగులో మేరే స్ఫూర్తి. హ్యాపీ ఫాదర్స్ డే అని ట్విట్టర్ వేదికగా తెలిపారు. ఈ నేపథ్యంలో మీ చారిత్రాత్మక పాదయాత్ర రోజును గుర్తుచేసుకుంటున్నాను అని తండ్రితో ఉన్న ఫోటోను సోషల్ మీడియా వేదికగా వైఎస్ జగన్ పంచుకున్నారు. కాగా, 2003 ఏప్రిల్ 9న చేవేళ్లలో పాదయాత్ర ప్రారంభించిన దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి 68 రోజుల పాటు 1475 కి.మీ మేర నడిచి జూన్ 15న ఇచ్చాపురంలో ముగించారు.

# పూడికతీత పనులకు నిధులు మంజూరు

### • భూమిపూజ చేసి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే






**మణుగూరు, జూన్ 15 (నినాదం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో ఉన్న కోడిపుంజులు వాగు, కట్టుబాగు, మట్టు వాగు పూడికతీత పనులకు రాష్ట్ర ప్రభుత్వము భారీ ఎత్తులో నిధులు మంజూరు చేయడం జరిగింది. దీనిలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పూడికతీత పనుల కు భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ....... గత ఏడాది మణుగూరులో భారీ వరదలు వచ్చేందుకు సహకరించిన కోడిపుంజులు వాగు కట్టు వాగు మట్టు వాగు పొంగి పొర్లి మణుగూరు పట్టణంలోకి వరద బీభత్సం సృష్టించిందని అని పేర్కొన్నారు. దీంతో అనేకమంది ఇల్లు మునిగి నిరాశలైపోవడం ఈ ప్రాంతాన్ని కలిసివేసిందని ఆయన పేర్కొన్నారు. ఈ వరదలు బీభత్సానికి సుందరయ్య నగర్ శ్రీశ్రీ నగర్ చాపల మార్కెట్ స్టేట్ బ్యాంక్ ఏరియా తదితర ప్రాంతాల్లో వరదలు బీభత్సం సృష్టించి వారం రోజులు పాటు అతలాకుతులను చేసింది అని ఆయన పేర్కొన్నారు. ఇదే విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లగా ఆయన వెంటనే స్పందించి మూడు వాగుల్లో పూడికతీతపనులకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు. కోడిపుంజులు వాగు పూడికతీత పనులకు 60 లక్షలు మంజూరు కాగా, కట్టుబాగు పనులకు మరో 60 లక్షల రూపాయలు మంజూరు కాగా, మట్టు వాగు పనులకు 25 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ ఏడాది వరదలు రాకుండా అన్ని కట్టుదిట్టమైన ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. గత ఏడాది జరిగిన వరద బీభత్సాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ మూడు వాగుల్లో కూడికతీత పనుల కు భూమి పూజ చేసి ఈ రోజు నుంచే ప్రారంభించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. గత ఏడాది జరిగిన వరద బీభత్సానికి సింగరేణి సంస్థ, రాష్ట్ర ప్రభుత్వము ఉమ్మడి సహాయంతో ప్రతి ఇంటికి 6500 వరదసాహంగా అందించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. వరదల్లో చనిపోయిన వారికి ఐదు లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం తరఫున నష్టపరిహారం కూడా చెల్లించడం జరిగిందని ఆయన అన్నారు. వరదల్లో నష్టపోయి పూర్తిగా ఇల్లు కూలిపోయిన బాధితులకు ఈ ఏడాది అనగా 2025 సంవత్సరంలో బాధితులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నామని అని పేర్కొన్నారు. పూడికతీత పనులను ప్రారంభించి వచ్చే నెల జూలై మాసానికి వచ్చే వరదలను సమర్థవంతంగా ఎదుర్కొని ఈ వాగులు వంకలు ద్వారా నీరు ప్రవహించే విధంగా చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. ఎన్ని వరదలు వచ్చినా ఎంత వర్షం వచ్చినా ఇండ్లు మునగకుండా అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

పేదవారి సంక్షేమ కోసం సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని వేళలో ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే అర్హులైన వాళ్ళందరికీ తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని అలాగే నిరుపేదలందరికీ ఉచితంగా మూడు నెలలు సరిపోను బియ్యం కూడా అందించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన లక్ష్యమనిఅని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ డి ఈ లు జేఈలు పాల్గొనగా, మండల నాయకులు పీర్నాక్ నవీను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందించిన గురజాల గోపి



**మణుగూరు, జూన్ 15 (నినాదం న్యూస్):** మణుగూరు మండలం ఖమ్మం తోగు బుగ్గ గ్రామంలో శనివారం సాయంత్రం ఉరుములు మెరుపులతో కురిసిన వర్షం పిడుగుపాటుకు గురై మృతి చెందినకుంజ జగన్ (40) కుటుంబానికి రేణుక చౌదరి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గురజాల గోపి ఆదివారం ప్రగాఢ సానుభూతిని విచారణ వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి మానవ దృక్పథంతో మృతుడి కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబాన్ని ఆదుకున్నారు. ప్రకృతి వైపరీత్యాల్లో వచ్చే ప్రమాదంలో ముందుగానే గుర్తించి ఏజెన్సీ ప్రాంత వాసులు చెట్ల కిందకు వెళ్లకుండా సాధ్యమైన జాగ్రత్తలు చేపట్టాలని ఆయన సూచించారు. ఉరుములు మెరుపులతో వచ్చే వర్షం చాలా వరకు చెట్ల మీద పడటం దాని కింద ఆశ్రమం పొందుతున్న వ్యక్తులు చనిపోవడం జరుగుతుందని ఆయన విచారణ వ్యక్తం చేశారు. దీని నుండి రైతులు రైతు కూలీలు వర్షము పిడుగులు వచ్చే సందర్భంలో సురక్షితకు ప్రాంతాలకు వెళ్లి ప్రాణాలు రక్షించుకోవాలని ఆయన సూచించారు. ప్రకృతి వైపరీత్యాల బారినపడి కుటుంబ పెద్ద మృతి చెందితే వారి కుటుంబం బజార్న పడుతుందని ఆయన అన్నారు. ప్రకృతి వైపరీత్యాలు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలను దాతలు అంతా ముందుకు వచ్చి విశాల హృదయంతో ఆదుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## పుష్పాలంకరణ వేడుకలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**ఖమ్మం,జూన్ 15(నినాదం న్యూస్):** కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన కానుగుల వెంకటేశ్వర్లు -శ్రీలత ల కుమార్తెలు లాస్య శ్రీ, నిత్యశ్రీ ల పుష్పాలంకరణ వేడుక స్థానిక ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ పాల్గొని చిరంజీవులను అక్షింతలు వేసి చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. ప్రతి ఇంటికి ఆడపిల్లే లక్ష్మీదేవి అని, పుష్పాలంకరణ సమయానికి వచ్చిందంటే తల్లిదండ్రులు ఎంతో సంతోషిస్తారని ప్రతి కన్నతండ్రి కి బాధ్యతలు గుర్తుకు వస్తాయని, అన్నారు. చేరుకున్న బంధుమిత్రులతో ఇష్టా గోష్టి లో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు జమ అవుతాయని, ఈనెల చివరికల్లా స్థానిక సంస్థల ఎన్నికలు నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని, పూర్తిస్థాయిలో గ్రామ స్వరాజ్యం రావాలంటే, పథకాలు సక్రమంగా అమలు జరగాలంటే ఇతర పార్టీల వాళ్లు చెప్పే మాటలు, ప్రలోభాలకు లొంగిపోవద్దని ఎన్ని కష్ట నష్టాలు ఎదురైనా, ఇచ్చిన మాటకు కట్టుబడి రాజకీయాలు కులాలు వర్గాలు కతీతంగా పథకాన్ని అమలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బానోతు నరసింహ నాయక్, శీలం పుల్లయ్య,కొమ్మినేని వెంకన్న, పోతనబోయిన ఉపేందర్ పోతనబోయిన వెంకన్న కానుగుల కృష్ణ కానుగుల చిరంజీవి బంధుమిత్రులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలపై అవగాహన

**వైరా, జూన్ 15 (నినాదం న్యూస్):** గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని చదువుకుంటున్న యువకులు నిషేధిత మత్తు పదార్థాలైన గంజాయిని సేవిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్సై రామారావు హెచ్చరించారు.వైరా పోలీస్ స్టేషన్లో గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో గంజాయి సేవిస్తున్న యువతకు మత్తు పదార్థాల నిషేధంపై ఎస్సై పి రామారావు అవగాహన కల్పించారు. గ్రామీణ పట్టణ ప్రాంతాలలో ఇంటర్ డిగ్రీ బీటెక్ చదువుకున్న యువకులు నిషేధిత మత్తు పదార్థాలైన గంజాయి. మద్యం ను సేవిస్తూ చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారని అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. చిన్న వయసులోనే చెడు వ్యసనాలకు బానిస కావటం వలన కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని అన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి సమాజ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైరా పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు



**వైరా, జూన్ 15 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పుట్టినరోజు సందర్భంగా వైరా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ రాష్ట్రంలో పీపుల్స్ మార్చ్ పేరుతో రాష్ట్ర మొత్తం పాదయాత్ర చేసి ప్రజల సమస్యలు తెలుసుకొని ఈరోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజా సమస్యలపై దృష్టి సారించి ప్రజా సమస్యలను నెరవేర్చటమే కాకుండా సంక్షేమ పథకాలు నెరవేర్చుకు తన కంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకున్న భట్టి విక్రమార్క మల్లు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని. ప్రజలకు సుపరిపాలన అందించాలని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి ప్రజా సంక్షేమాన్ని ప్రజలకు చేరవేసే విధంగా ఆయన ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలగజేయాలని ఈ సందర్భంగా కోరుకుంటు న్నాము. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, రాష్ట్ర మార్క్ ఫైడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, పాలేటి నరసింహారావు, పొదిల హరినాథ్, పమ్మి అశోక్, మచ్చ బుజ్జి, గొల్లపూడి కృష్ణారావు, బిడికే రత్నం, ఆది ఆనందరావు, దార్న రాశేఖర్, చప్పిడి వెంకటేశ్వరరావు, వీరంశెట్టి సీతారాములు, నర్వనేని అశోక్, యన్నం వెంకట కోటిరెడ్డి, పణితి సైదులు, షేక్ సైదా, చెరుకూరి కిరణ్, కొల్లి రమేష్, నారపోగు రవి, మెరుగు వెంకటేశ్వర్లు, పువ్వాళ్ళ రాము, తుమ్మల సత్యం, దురిశెట్టి నరసింహారావు, పాసంగులపాటి రవి, తెళ్ళూరి వీరయ్య, చింతనిప్పు ప్రసాద్, ఇమ్మడి రామారావు, యం. వెంకటీ, గోసు రాధాకృష్ణ, గుర్లపూడి చార్లెస్, కారుమంచి జమలయ్య, ఐలూరి కోటిరెడ్డి, కారుమంచి దేవదాసు, వన్నవరపు ఏడుకొండలు, బండి వెంకటేశ్వర్లు, శీలం నాగిరెడ్డి, శీలం చంద్రశేఖర్ రెడ్డి, మోరంపూడి మధు, మిట్టపల్లి సతీష్, వేంసాని వెంకటేశ్వరరావు, ఇటుకల మురళి, నాగానబోయిన కృష్ణా, యంగల కృష్ణ, ఆవుల నాగబాబు, నర్వనేని బుజ్జి, కర్నాటి హనుమంతరావు, చింతనిప్పు శ్రీను, చింతనిప్పు కృష్ణారావు, తడికమళ్ళ నాగేశ్వరరావు, కొరివి కాటమరాజు, తడికమళ్ళ నాగార్జున, షేక్ పీర్ సాహెబ్, షేక్ సైదబాబు, ఎదునూరి శ్రీను (బుజ్జి), గూగుల్ విజయ్, షేక్ రహీం (పండు), వాంకుడోత్ భిక్య, టి నాగబాబు, సలీం, దుగ్గిరాల జాకోబ్, బుడిగి వెంకన్న, ఉపేంద్ర, మోరు శ్రీకాంత్, ముత్యాల కోటి, షేక్ అఫ్జల్, ఏదునూరి కోటయ్య, గాలి రాజీవ్ గాంధీ, గుడిమెట్ల అంజి, చత్తారు వీరభద్రం, వేల్పుల మురళి, మెరుగు రత్నరాజు, వంకాయల వెంకటేశ్వర్లు, ధరావత్ శంకర్ నాయక్, కోసూరి వెంకటరమణ, పెద్దప్రోలు లక్ష్మయ్య, కొమ్మన సత్యం, దొంతుబోయిన రామకృష్ణ, కంభంపాటి సత్యనారాయణ, తేజావత్ స్వామి, ఇనపనూరు వెంకటేశ్వర్లు, అమర్లపూడి ప్రభాస్, పొట్లపల్లి గోపి, ఉదయ్ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే

### • రఘునాధపాలెం మహాసభలో భాగం




**ఖమ్మం,జూన్ 15(నినాదం న్యూస్):** పదవులు ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని వి. వెంకటాయ పాలెం గ్రామంలో సిపిఐ రఘునాధపాలెం మండల మూడవ మహాసభ నిర్వహించారు. మహాసభల సందర్భంగా పార్టీ పతాకాన్ని సిపిఐ ఖమ్మం నియోజకవర్గ కార్యదర్శి ఎస్ కే జానీ మియా ఆవిష్కరించారు. అమరవీరుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జూల వెంకటేశ్వర్లు, లచ్చిరాం అధ్యక్షతన జరిగిన సభలో భాగం హేమంతరావు మాట్లాడుతూ కేంద్రాల్లోని మోడీ ప్రభుత్వం మతాన్ని అడ్డుపెట్టుకొని ప్రజల మధ్య చిచ్చుపెట్టేందుకు ప్రయత్నిస్తుందన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తుంది అని ఆయన తెలిపారు. పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్ చట్టాలను తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తుందన్నారు. వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర పన్నుతుందని అని భాగం ఆరోపించారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రతి ఏడాది బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ వస్తుందన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్రం పూర్తిగా విఫలమైందన్నారు పేదలను విస్మరించి దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు మోడీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, రైతు రుణమాఫీ తో పాటు రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి అన్నారు. ప్రజల పక్షాన నిరంతరం పోరాడేది కమ్యూనిస్టులేనని ఆయన తెలిపారు. రఘునాధపాలెం మండలం కమ్యూనిస్టు పార్టీ ఎన్నో పోరాటాలు నిర్వహించి ప్రజలకు అండగా నిలిచిందని భూమి లేని నిరుపేదలకు భూములు పంచిన ఘనత సిపిఐ దే అన్నారు. ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి పోరాటాలు సాగించాలన్నారు.సిపిఐ సహాయ కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం సిపిఐ ఎనలేని పోరాటాలు సాగించిందన్నారు రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో సిపిఐ సత్తా చాటాలని అందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి పోరాట కార్యాచరణ చేపట్టాలన్నారు ఈ సభలో రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరావు,, పగడాల మల్లేష్,సిపిఐ మండల కార్యదర్శి శాఖమూరి శ్రీనివాసరావు,సహాయ కార్యదర్శి భాగం ప్రసాద్,వన్ టౌన్ కార్యదర్శి వరదా నర్సింహారావు,ధరవత్ మాంగిత్యా, జామ్లా, గ్రామ శాఖ కార్యదర్శి రావెళ్ల సురేష్ , మండలి గురవయ్య, గరిడి రాంబాబు, రావేళ్ల వాసు,శాఖమూరి సుధాకర్, శంకర్, చీనా,గాడిచర్ల వసత్యనారాయణ, పావురాల రాముడు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల నుండి యువత విముక్తి కావాలి



**ఖమ్మం,జూన్ 15(నినాదం న్యూస్):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదు వారి వైఫల్యాలను ప్రశ్నించకుండా యువతకు డ్రగ్స్ గంజాయి ఇతర మత్తు పదార్థాలకు యువతనుబానిసలు చేస్తున్నారని పివైఎల్ ఖమ్మం జిల్లా మాజీ కార్యదర్శి కే శ్రీనివాస్ అన్నారు దేశంలో కోట్లాదిమంది యువకులు, ఉపాధి లేక రోడ్లపై మిస్సయిలుగా తిరుగుతున్నారని యువతకు ఉపాధి అవకాశాల కోసం యువత ఉద్యమించాలని వారు అన్నారు పాలకులు మతవిద్వేషాలతో ప్రజల మధ్య వైరుధ్యాలు పెంచడం జరుగుతుందని ఆరు ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. ఈరోజు ఖమ్మం జిల్లా రఘునాధపాలెం మండలం పెద్దర్లపూడి గ్రామంలో ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) ఖమ్మం డివిజన్ జనరల్ కౌన్సిల్ సిహెచ్ ధరుణ్ మాలోత్ బాలు జె భరత్ అధ్యక్షతన జరిగిన కౌన్సిల్లో కే శ్రీనివాస పాల్గొని మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో ఖనిజ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పడానికి ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నాయని వారిని అడ్డుకోవడంలో యువత ముందుండాలని వారు పిలుపునివ్వడం జరిగింది. పివైఎల్ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రేమ్ సింగ్ రాకేష్ మాట్లాడుతూ డిగ్రీ పట్టాలు పొందిన యువత ఉద్యోగాలు లేక బెట్టింగ్లకు డ్రగ్సులకు బానిసలై తిరుగుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. రాష్ట్రంలో లక్షలాది ప్రభుత్వ కొలువులు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని వారు విమర్శించారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి టి ఝాన్సీ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలం బిస్తున్నాయని నిత్యవసరకులధరలు విపరీతంగా పెరుగుతున్నాయని మహిళలపై అత్యాచారలు రోజురోజుకు పెరంతున్నాయని వారిని అరికట్టనులో పాలకులు వైఫల్యం చెందారనివారన్నారు పాలకులు అనురసిస్తున్న విధానాలపై యువత ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ జనరల్ కౌన్సిల్లో పిఓడబ్ల్యూ ఖమ్మం జిల్లా కార్యదర్శి ఆవుల మంగతాయి పివైఎల్ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి జె భరత్ జిల్లా నాయకులు మాలోత్ బాలు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి కే లక్ష్మణ్ ధరణ్ కనకరాజు మాక్క రవి తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం విద్యార్థులు చదువులో రాణించి ఉన్నతస్థాయిలో స్థిరపడాలి

### • గోపా రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర అధ్యక్షులు డా.బండి సాయాగౌడ్



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 15 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ నగరంలోని న్యూ అంబేద్కర్ భవన్ లో గౌడ అఫీషియల్స్, అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గౌడ విద్యార్థిని విద్యార్థులకు టెన్త్,, ఇంటర్మీడియట్ లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించి జ్ఞాపికలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బండి సాయా గౌడ్ హాజరై మాట్లాడుతూ గౌడ సంఘం విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఉత్తమంగా చదివి ఆర్థిక పరిస్థితి బాగాలేని పేద విద్యార్థులకు గౌడ సంఘం హాస్టల్లో వసతితో పాటు ఉచిత విద్యకు సహకారం అందిస్తామన్నారు. అనంతరం గోపా రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎస్ఎస్ఆర్ విద్యా సంస్థల చైర్మన్ మారయ్య గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో చదువాలని, గౌడ విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుకు సాగాలన్నారు. అనేక మంది గౌడ విద్యార్థులకు సహాయ సహకారుల అందించానని, భవిష్యత్తులో గౌడ పేద విద్యార్థులకు ఎలాంటి సహాయ కార్యక్రమాలు అందించడానికి ముందుంటా నన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, చక్రధర్ గౌడ్, ఎస్ ఎస్ ఆర్ విద్యా సంస్థల చైర్మన్ మారయ్య గౌడ్, సత్య గౌడ్, వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం




**భీమదేవరపల్లి జూన్ 15 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరు లోని ఏకే విశ్వనాథరెడ్డి జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలలో ఆదివారం రోజు 2002-2004 ఇంటర్మీడియట్ చదువుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సమ్మేళనంలో నాటి విద్యార్థులు వారి యొక్క మధుర స్మృతులలో గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్ గా తెలుగు ఉపన్యాసకులు శ్రీధర్ల కుమారస్వామి హాజరైనారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ భూపతి శ్రీకాంత్, అధ్యాపకులతో పాటు గోవర్ధన్,చిరంజీవి అశోక్ ,రమేష్,స్వాతి,రమ్య ,నవ్య రజిత ,స్నేహలత, అనూష తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం

### • మాజీ జెడ్పీటీసీ గుమ్మడి సోమయ్య



**మంగపేట, జూన్ 15 (నినాదం న్యూస్):** మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులందరికి ఇండ్లు ఇచ్చే భాద్యత కాంగ్రెస్ పార్టీదని, లబ్దిదారులు ఎవ్వరు అధైర్య వడవద్దని మాజీ జడ్పీటీసీ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. గత కొంత కాలంగా మండలంలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఇందిరమ్మ ఇండ్లపై అనవసరపు రాద్దాంతం చేసి అమాయక ప్రజలను రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతం రాష్ట్ర వ్యాప్తంగా ఇండ్లులేని నిరుపేదల గురించి సర్వే నిర్వహించి ఆ సర్వేలో ఇల్లులేని నిరుపేదలను గుర్తించినట్టు తెలిపారు. ప్రభుత్వ పాలసీలో బాగంగా నియోజక వర్గానికి సంవత్సరానికి 3500ల ఇండ్లను మంజూరి చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ములుగు నియోజక వర్గానికి రాష్ట్ర పంచాయితీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క చొరవతో నియోజక వర్గానికి నాలుగు వేల ఇండ్లు మంజూరీ అయ్యాయని తెలిపారు. మొదటి విడతగా ఆయా గ్రామాలలోని ఇండ్లులేని, మట్టిగోడల ఇండ్లు ఉన్నవారిని గుర్తించి ఇండ్లను జూరీ చేయడం జరిగిందన్నారు. మరి కొన్ని ఇండ్లను విడతల వారిగా మంజూరీ చేయడం జరుగుతుందని తెలిపారు. లబ్దిదారులందరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరి చేస్తామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారని, మాట ఇస్తే తప్పక చేసే నాయకురాలు సీతక్క అన్నారు. మొదటి విడతలో వచ్చిన ఇండ్లను చూసి లబ్దిదారులు కాంగ్రెస్ పార్టీని, పార్టీ నాయకులను నిందిస్తున్నారని అన్నారు. అర్హులైన ప్రతీఒక్కరికి ఇండ్లను ఇచ్చే భాద్యత కాంగ్రెస్ దేనని అందుకు కట్టుబడి ఉన్నామని అన్నారు. మొదటివిడతలో వచ్చిన ఇండ్లను చూసి బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు.

## హెల్మెట్ బరువు కాదు బాధ్యత

### • భద్రత పాటిస్తే సురక్షితం : ఎస్సై టీ.వీ.ఆర్ సూరి



**మంగపేట, జూన్ 15 (నినాదం న్యూస్):** హెల్మెట్ బరువు కాదు బాధ్యత అని, ప్రతీ ఒక్కరూ రోడ్డు భద్రత పాటిస్తే సురక్షిత ప్రయాణాలు సాగించవచ్చని మంగపేట ఎస్సై టీ.వీ.ఆర్ సూరి సూరి అన్నారు. ఆదివారం మండలంలోని కమలాపురంలో మంగపేట ఎస్సై టీ.వీ.ఆర్ సూరి ఆధ్వర్యంలో వాహనదారులకు, ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై టీ.వీ.ఆర్ సూరి మాట్లాడుతూ సాధారణంగా అతి వేగం, మద్యం సేవించి, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలను నడపడం వంటి కారణాలతో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతుంటాయని అన్నారు. నిర్లక్ష్య డ్రైవింగ్ తో విలువైన ప్రాణాలు కోల్పోవద్దని ఆటో డ్రైవర్లకు, యువతకు సూచించారు. రోడ్డు భద్రత నియమాలను ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా పాటించినట్లయితే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. బైక్ రేసింగ్లు చేయరాదని, లైసెన్స్ లేకుండా వాహనాలను నడుపరాదని, వాహనాలకు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనంపై ముగ్గురు వ్యక్తులు ప్రయాణించరాదని అన్నారు. కార్లు తరహా వాహనాలలో ప్రయాణించే వారు సీటు బెల్ట్ ధరించి రక్షణ పొందాలని సూచించారు. ప్రయాణాలు చేసేటప్పుడు కనీస జాగ్రత్తలు పాటించాలని, రోడ్డుకు ఎడమ వైపు ప్రయాణించాలని సూచించారు. మంగపేట పోలీస్ పరిధిలో ఇటీవల జరిగిన లోక్ అదాలత్ లో 70 మందికి డ్రంక్ అండ్ డ్రైవ్ విషయంలో ములుగు మెజిస్ట్రేట్ ఫైన్ వేశారని, పది మందికి మూడు రోజులు జైలు శిక్ష విధించారని తెలిపారు. ప్రతీ ఒక్కరూ వాహన చట్టాలను గౌరవిస్తూ ప్రయాణం సాగించాలని, వేగం వద్దు ప్రాణం ముద్దు అని అన్నారు. రోడ్డు భద్రతపై తోటి వారికి అవగాహన కల్పించాలని తెలిపారు.

## టిడిపి సీనియర్ నాయకుడి మృతి బాధాకరం

- టిడిపి పార్టీ మండల అధ్యక్షులు చేపల శ్రీనివాసరావు



**కోదాడ (అనంతగిరి), జూన్ 15 (నినాదం న్యూస్):** అనంతగిరి మండలం గొండ్రియల గ్రామానికి చెందిన టిడిపి పార్టీ సీనియర్ నాయకులు మాజీ నీటి సంఘం చైర్మన్ నెల్లూరు కృష్ణయ్య మృతి బాధాకరమని ఆ పార్టీ మండల అధ్యక్షులు చేపల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం గ్రామంలో వారి పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు నరేష్, తిరుమల రావు, బండారు జగనయ్య, నెల్లూరు మహేష్, రాజు ,నెల్లూరు ,వెంకటేశ్వర్లు, బాబు, శ్రీరాములు ,భద్రయ్య తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఒడి బియ్యం వేడుకలు



**చింతపల్లి, జూన్ 15( నినాదం న్యూస్):** మండల కేంద్రానికి చెందిన మహిళలు కొంతమంది ఒక జట్టుగా ఏర్పడి ప్రతి మాసంలోనూ ఒక దేవతామూర్తికి ఒడిబియ్యం వేడుకలను నిర్వహించడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో నాగర్ కర్నూల్ జిల్లా చారగొండ మండలం శిరసనగండ్ల గ్రామంలోని కొండపై కొలువు తీరిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం శ్రీ సీతమ్మ వారికి ఒడిబియ్యం వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మండల కేంద్రానికి చెందిన మహిళలు సుమారు 30 మంది పాల్గొన్నారు.

## ఘనంగా ఉప ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



**మల్లాపూర్, జూన్ 15 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదినం సందర్భంగా ఆదివారం మల్లాపూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ ఎలాల జలపతి రెడ్డి, ఎల్క కమలాకర్, మరిపెల్లి మల్లయ్య, ఎర్ర భూమయ్య, బండారి రమేష్, కొంపల్లి రాకేష్, రామ, లక్ష్మణ్, నూతిపెల్లి రాజం, గోపిడి శేఖర్ రెడ్డి, విజయ్, పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం

- వారం రోజులలో రైతులకు పూర్తి స్థాయిలో రైతు భరోసా నిధులు జమ
- తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి






**ఖమ్మం, జూన్15(నినాదం న్యూస్):** ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం మంత్రివర్యులు తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. బచ్చోడు గ్రామంలో బచ్చోడు నుండి ఉర్లగొండ డొంక వరకు 3 కోట్ల 15 లక్షలతో, రాజారాం గ్రామంలో రాజారాం నుండి జూపెడ వరకు 2 కోట్ల 42 లక్షలతో నిర్మించనున్న 2.2 కిలోమీటర్ల పొడవు బీటీ రోడ్డు పనులకు, సోలిపురం గ్రామంలో సోలిపురం నుండి హలావత్ తండా వయా దర్గా వరకు కోటి 83 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి సోలిపురం గ్రామంలో ఉన్న హజ్రత్ మన్సూర్ షావలి దర్గాను దర్శించుకొని చాదర్ సమర్పించారు. కాకరవాయి గ్రామంలో పీక్యా తండా నుండి కాకరవాయి వరకు 3 కోట్ల 15 లక్షలతో నిర్మించనున్న 3 కిలో మీటర్ల మేర బీటి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ బచ్చోడు నుంచి ఉర్లగొండ డొంక వరకు 3.2 కిలో మీటర్ల మేర 3 కోట్ల 15 లక్షలతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసుకున్నామని, 4 రోజులలో పని ప్రారంభించి, ప్రస్తుత సీజన్ ముగిసే లోపు బీటీ రోడ్డు నిర్మాణం పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. బచ్చోడు గ్రామంలో ఇప్పటి వరకు 6 కోట్ల విలువైన అభివృద్ధి పనులు పూర్తి చేసామని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదల ప్రభుత్వం గత పాలకుల సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్నామని అన్నారు. 200 యూనిట్ల వరకు పేదలకు ఉచిత గృహ విద్యుత్ సరఫరా, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు, ఆరోగ్య శ్రీ పథకం పరిమితి 10 లక్షలకు పెంపు, గురుకులాల్లో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంపు, సన్న వడ్లకు క్వింటాల్ 500 రూపాయల బోనస్, ఉగాది నుండి రేషన్ ద్వారా సన్నబియ్యం పంపిణీ, నూతన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం రైతులకు పెట్టుబడి క్రింద 10 వేల రూపాయలు అందిస్తే, ఇందిరమ్మ ప్రభుత్వం 12 వేల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేస్తుందని, రాబోయే వారం రోజుల్లో రైతు భరోసా నిధులు జమ అవుతాయని అన్నారు.

మన ఇందిరమ్మ ప్రభుత్వం మొదటి 10 నెలల్లో 21 వేలకోట్ల రూపాయలు రుణమాఫీ పూర్తి చేశామని అన్నారు. గత ప్రభుత్వం చేసిన భారీ అప్పులను చెల్లిస్తూ పేదల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తున్నామని అన్నారు. రాబోయే 3 సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని, అర్హులందరికీ దశల వారీగా తప్పనిసరిగా ఇందిరమ్మ ఇల్లు అందుతుందని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, టి.జి.ఎన్.పి.డి.సి.ఎల్. ఎస్ఇ శ్రీనివాసా చారి, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, తిరుమలాయపాలెం మండల ఎంపీడీఓ సిలార్ సాహెబ్, తహసీల్దార్ విల్సన్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా తైక్వాండో అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటు

- అధ్యక్ష కార్యదర్శులుగా అజ్మత్ ఖాన్, వినోద్




**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 15 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటయింది. టైక్వాండో అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి మీర్ వాహజ్ అలీ ఈ ఎన్నికలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ తమ సంఘానికి గుర్తింపునిచ్చిందని ఆయన వెల్లడించారు. అయితే నిజామాబాద్ జిల్లా నుంచి గత ఐదు సంవత్సరాలుగా ఎంతోమంది క్రీడాకారులను టైక్వాండో క్రీడారంగంలో ప్రోత్సహిస్తూ వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దుతున్నారన్నారు. అదే స్ఫూర్తితో రాబోవు రోజుల్లో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో నిజామాబాద్ జిల్లా క్రీడాకారులను తీర్చిదిద్దాలని నూతన కార్యవర్గాన్ని సూచించారు. టైక్వాండో క్రీడారంగాభివృద్ధి కోసం తమ వంతు సహాయ సహకారాలను నిజామాబాద్ జిల్లా అసోసియేషన్ కు ఎల్లవేళలా అందిస్తామన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని శాలువాతో సత్కరించి అభినందించారు. అదేవిధంగా నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి వహాజ్ అలీని ఘనంగా సత్కరించారు. ఈ ఎన్నికలకు ఎలక్షన్ ఆఫీసర్గా ఫుట్బాల్ కోచ్ జి. నాగరాజు వ్యవహరించారు. ఒలంపిక్ అసోసియేషన్ అబ్జర్వర్ గా అబ్దుల్ ఉమర్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో నెట్ బాల్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు జి. వెంకటేశ్వరరావు, జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సి. ఎస్. జయపాల్ తదితరులు పాల్గొన్నారు.

**నూతన కార్యవర్గం ఇదే..**

తైక్వాండో అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గంలో చైర్మన్ గా డాక్టర్ రమేష్ పవర్, అధ్యక్షునిగా మహమ్మద్ అజ్మత్ ఖాన్, ప్రధాన కార్యదర్శిగా వినోద్ నాయక్, కోశాధికారిగా వినోద్, ఉపాధ్యక్షులుగా వాగ్మా రే సుభాష్, శ్యామ్, మంజునాథ్, వినోద్ రెడ్డి, రాము, సంయుక్త కార్యదర్శు లుగా ప్రశాంత్ కుమార్, బుచ్చన్న, మురళి, వినోద్, ప్రవీణ్, సంతోష్ లను నూతన కార్యవర్గంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అయితే పూర్తి కార్యవర్గాన్ని త్వరలో నియమిస్తానని అధ్యక్షుడు అజ్మత్ ఖాన్ వెల్లడించారు..

## లయన్స్ యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ చైర్మన్‌గా జిలకర విజయానంద్



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 15 (నినాదం న్యూస్) :** లయన్స్ యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ చైర్మన్ గా జిల్కార్ విజయానంద్ నియమితులయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ 320D ప్రిలిమినరీ క్యాబినెట్ సమావేశంలో 2025- 26 గవర్నర్ లయన్ అమర్నాథ్ రావు, 2025- 26 సంవత్సరానికి యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ కార్యక్రమాల జిల్లా చైర్మన్ గా జిల్కార్ విజయానంద్ ను నియమించారు. ప్రస్తుతం జోన్ చైర్మన్ గా లయన్స్ క్లబ్ ఇందూర్ కు పూర్వాధ్యక్షులుగా విజయానంద్ వ్యవహరించారు. మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాలను వివరించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహింపజేయాలని ఈ సందర్భంగా అమర్నాథ్ రావు యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ చైర్మన్ విజయానంద్ కు సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా వైస్ గవర్నర్ నరసింహరాజు, జిల్లా కోశాధికారి మర్రి ప్రవీణ్, జిల్లా కేబినెట్ అధికారులు డికొండ యాదగిరి, లక్ష్మీనారాయణ, కరిపె రవీందర్, రమేష్ కులకర్ణి పాల్గొన్నారు.

# కత్రం ఫౌండేషన్ సేవలు అభినందనీయం

- కత్రం ఆరోగ్య సేవ వాహన ప్రారంభం కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మావతి




**కోదాడ,జూన్ 15 (నినాదం న్యూస్):** కత్రం చారిటబుల్ ఫౌండేషన్ పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. ఆదివారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో కత్రం శ్రీకాంత్ రెడ్డి అభిజ్ఞ రెడ్డి దంపతుల కుమారుడు శివ్ కార్తికేయ రెడ్డి తొలి పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన కథం ఆరోగ్య సేవ వాహన ప్రారంభోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థలు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు అయితే పేదలకు మరింత మేలు జరుగుతుందన్నారు ప్రజల కోసం పనిచేస్తామనే వారికి తన వంతు సహకారం అన్నివేళలా ఉంటుందన్నారు శ్రీకాంత్ రెడ్డి ఉన్నత స్థానానికి ఎదిగి పేదలకు విద్య వైద్యం అందించేందుకు చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు పత్రం ఆరోగ్య సేవలు ఒక్క కోదాడ నియోజక వర్గానికి కాకుండా రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని సూచించారు తొలి పుట్టిన రోజు జరుపుకుంటున్న శివ కార్తికేయ కు ఆశీస్సులు అందజేశారు ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ తోటి వారి కోసం నేను సైతం అంటూ తన వంతు బాధ్యతగా పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందించాలని కృషి చేస్తున్నానన్నారు. భవిష్యత్తులో కత్రం ఆరోగ్య సేవలు రాష్ట్రం అంతా విస్తరించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రస్తుతం వైద్య సేవలు కోదాడ నియోజకవర్గంలోని కోదాడ, అనంతగిరి, చిలుకూరు, నడిగూడెం మండలాల్లో లోని గ్రామాలకు ఈ వాహనం ద్వారా ఉచితంగా వైద్య సేవలు మందులు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు వంగవీటి రామారావు కోదాడ ప్రముఖ వైద్యులు డాక్టర్ సుబ్బారావు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల అనంతగిరి మండలం మాజీ ఎంపీపీ చందూరు వెంకటేశ్వరరావు మాజీ సర్పంచులు ఎర్నేని బాబు పార సీతయ్య సత్యబాబు కత్రం ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీకాంత్ రెడ్డి అభిజ్ఞ రెడ్డి మాజీ జెడ్పీటిసి ఉమా శ్రీనివాస్ ఆర్డీఓ సూర్యనారాయణ ఏమి ఓ సలీం షరీఫ్ మడియాల భరత్ రెడ్డి మడియాల సత్యనారాయణ రెడ్డి కత్రం కిరణ్ రెడ్డి మోహన్ రెడ్డి బాబుజి రెడ్డి కత్రం సీతారామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై.. హరీష్‌రావు వ్యాఖ్యలు తగదు

- రాయపూడి వెంకట్ నారాయణ



**కోదాడ,జూన్ 15(నినాదం న్యూస్):** నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పై మాజీ మంత్రి హరీష్ రావు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని ఉమ్మడి నల్గొండ జిల్లా తెలంగాణ మలిదశ ఉద్యమం కారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు,కాంగ్రెస్ నాయకులు రాయపూడి వెంకట్ నారాయణ అన్నారు. బనకచర్ల ప్రాజెక్టుపై మీడియా సమావేశంలో మాట్లాడిన హరీష్ రావు తన స్థాయికి తగ్గట్టుగా మాట్లాడకుండా ఇష్టం వచ్చినట్లుగా మంత్రి ఉత్తంపై మాట్లాడడం సరికాదన్నారు. ఇదే విషయమై ఆదివారం హరీష్ రావు వ్యాఖ్యలను ఖండించారు... తెలుగు రాష్ట్రాల మధ్య జల జగడాలకు ఆద్యం పోసింది గత ప్రభుత్వంలోని మీ పార్టీ నాయకుడు, ముఖ్యమంత్రి కేసీఆర్ కారకుడున్నారు. ఆయన చేసిన కుట్రలు కుతంత్రాలు చీకటి ఒప్పందాలతోనే తెలంగాణ సాగునీటి రంగానికి తీవ్రమైన అన్యాయం జరిగిందని ఇదే విషయమై మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సైతం ఆరోపించినట్లుగా గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ భాయ్ భాయ్ అంటూ కృష్ణ నది జలవిషయంలో లోపాయి కారు ఒప్పందలతో తీవ్ర అన్యాయం చేశారంటూ... ఇదే విషయమే మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రస్తావిస్తే ఓర్వలేక ఆయనపై ఆరోపణలు అర్థహితమైన మాటల దాడికి దిగుతున్నారని ఇది మీ స్థాయికి తగ్గట్టుగా లేదన్నారు. ఏపీ జలదోపిడికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుంటే... రాష్ట్రానికి జరుగుతున్న నష్టం పై విపక్ష పార్టీలైన బిజెపి టిఆర్ఎస్ స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. తక్షణమే మీ వాక్యాలను ఉపసంహరించుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

## అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు



**నర్సంపేట, జూన్ 15(నినాదం):** నియోజకవర్గంలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాదవరెడ్డి అన్నారు. నల్లబెల్లి మండలంలో నారక్కపేట,రాంపూర్,మేడపల్లి గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లకు ఆదివారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి భూమి పూజ చేసి ముగ్గులు పోయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ ఇందిరమ్మ కల సాకారం చేసేందుకే పలు సంక్షేమ పథకాలను తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదన్నారు. లబ్దిదారులు ఎమ్మెల్యే మాదవరెడ్డికి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు చిత్యాల తిరుపతి రెడ్డి,జిల్లా మునిందర్, మండల నాయకులు పాల్గొన్నారు.

## దొడ్డా మోహన్ రావు సేవలు అమోఘం



**నర్సంపేట, జూన్ 15(నినాదం):** మానవతావాది ,ప్రముఖ పారిశ్రామికవేత్త డాక్టర్ దొడ్డమోహన్ రావు చేసిన సేవలు అమోగమని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త డా. దొడ్డ మోహన్ రావు గుండెపోటుతో శనివారం రాత్రి హైదరాబాద్ లో మరణించడం జరిగింది. మోహన్ రావు పార్తీహ దేహంపై పెద్ది పూలమాల వేసి నివాళులు అర్పించి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది మాట్లాడుతూ తను పుట్టి పెరిగిన నర్సంపేట ప్రాంత అభివృద్ధికోసం , సేవా కార్యక్రమాల కోసం తన దాతృత్వాన్ని చాటుకున్న గొప్ప మానవతావాది అని పేర్కొన్నారు. తన స్వగ్రామం చెన్నా రావుపేట మండలంలో ని లింగగిరి గ్రామంలో చెన్నకేశవస్వామి ఆలయాన్ని పునర్నిర్మించి,గుట్టా చుట్టూ భక్తుల కోసం అనేక మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేశాడన్నారు. పేదల వివాహాలకై కళ్యాణ మండపం , గ్రామస్తుల కోరిక మేరకు గ్రామ అభివృద్ధికి తన వంతు తోడ్పాటును అందించారన్నారు. రాష్ట్రంలోమొదటిసారిగా కెసిఆర్ ప్రభుత్వం చేపట్టిన మిషన్ కాకతీయ కార్యక్రమానికి మొదటి దాతగా లింగగిరి గ్రామంలో చెరువులను అభివృద్ధి చేశారన్నారు. నర్సంపేట పట్టణంలోని జిల్లా హాస్పిటల్,మెడికల్ కళాశాల నిర్మాణానికి 20 ఎకరాల స్థలాన్ని అందించి పేద ప్రజల వైద్యం కోసం తన మానవతా హృదయాన్ని చాటారన్నారు. మాదన్నపేట గ్రామాన్ని దత్తత తో పాటు కట్టపైన శివాలయాన్ని పునర్మించి తన దైవభక్తిని చాటుకున్నారన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి గొప్ప సహాయ సహకారాలు అందించిన మానవతవాదిని కోల్పోవడం దురదృష్టకరమని, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానన్నారు. ఆయన కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే పెద్ది తెలిపారు.

## చిన్నారికి బీఆర్ఎస్ నేతల ఆశీర్వాదం



**మహాముత్తారం, జూన్ 15(నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం నర్సింగాపూర్‌లో జరిగిన ఓ చిన్నారి నూతన వస్త్రాలంకరణ, కర్ణవేదన వేడుకల్లో బీఆర్ఎస్ నేతలు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. నర్సింగపూర్ గ్రామానికి చెందిన తిప్పనపెల్లి శైలజ-చక్రపాణి కూతుర్ల నూతన వస్త్రా పుష్పలంకరణ, కర్ణావేదన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు లక్కీరెడ్డి ప్రశాంత్ రెడ్డి, మండల మాజీ కోఆప్షన్ మెంబెర్ మీర్జా సాలర్ బేగ్, గ్రామశాఖ అధ్యక్షలు తిప్పనపెల్లి సురేందర్, గ్రామయూత్ అధ్యక్షులు ఉమ్మల్ల రత్నాకర్ తో పాటు తదితరులు పాల్గొని చిన్నారికి ఆశీర్వాదం అందజేశారు.

## ఆర్యవైశ్యులు అని రంగాల్లో అగ్రస్థానంలో నిలవాలి

- ఆర్యవైశ్యులకు మంత్రి ఉత్తం, నేను ఎంతో రుణపడి ఉంటాం
- ఆర్యవైశ్య భవన నిర్మాణానికి సహకరిస్తా..
- ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి




**కోదాడ,జూన్ 15 (నినాదం న్యూస్):** ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో అగ్ర స్థానంలో నిలవాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం అన్నారు. ఆదివారం స్థానిక గుడు గుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గత 30 ఏళ్లుగా మంత్రి ఉత్తం తోపాటు తనకు ఆర్యవైశ్య సంఘాలతో విడదీయని అనుబంధం ఉందని ఆత్మీయ భావాన్ని వ్యక్తం చేశారు. ఆర్యవైశ్యుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానన్నారు. ఆర్యవైశ్య భవన నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గం ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కోదాడ వైశ్యులు రాజకీయ చైతన్యంలో అగ్రస్థానంలో ఉంటారని కొనియాడారు. అనంతరం నూతన అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఇమ్మడి సోమనర్సయ్య, కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్ తో పాటు కార్య వర్గానికి రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ, మహిళా విభాగంలో ఆర్యవైశ్య మహిళా అధ్యక్షురాలుగా గరినే ఉమామహేశ్వరి, ప్రధాన కార్యదర్శిగా విజయలక్ష్మి, కోశాధికారిగా వెంకటలక్ష్మి తోపాటు కార్యవర్గాన్ని రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఉప్పల శారద, జిల్లా రాజకీయ విభాగ చైర్మన్ కక్కిరిని శ్రీనివాస్ మీడియా విభాగ చైర్మన్ వంగవీటి శ్రీనివాసరావు ఎన్నారై విభాగం చైర్మన్ ఇరుకుల చెన్నకేశవరావు వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నాగేశ్వరరావు లచే ఇరుకుల్ల రామకృష్ణ ప్రమాణ స్వీకారం చేయించారు.

## దొడ్డ మోహన్ రావు మృతికి ఘన నివాళి



**నర్సంపేట, జూన్ 15(నినాదం):** నర్సంపేట పట్టణంలోని అమరవీరుల స్తూపం నందు కీర్తిశేషులు దొడ్డ మోహన్ రావు చిత్రపటానికి ఆదివారం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నర్సంపేట నియోజకవర్గం అభివృద్ధికి వారూ చేసిన సేవలను స్మరించుకోవడం జరిగింది. నియోజకవర్గ ప్రజలకు నిరుపేదలకు ఆధునిక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కళాశాల మరియు జిల్లా హాస్పిటల్ నిర్మాణానికి కావాల్సిన 20 ఎకరాల భూమిని దాతగా అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ, సర్పంచ్ నల్ల మనోహర్ రెడ్డి గారు బీఆర్టీయు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు,పార్టీ ప్రధాన కార్యదర్శి వేనుముద్దల శ్రీధర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్స్ బండి రమేష్, మండల శ్రీనివాస్, ఎండి పాషా, పెండెం వెంకటేశ్వర్లు, గందె చంద్రమౌళి, పుల్లూరు స్వామి గౌడ్, పెండ్యాల యాదగిరి, అప్పల సుదర్శన్, చుక్క అనిల్, బీరం నాగిరెడ్డి, సంపంగి సాలయ్య, ఐలోని శ్రీను, గిరగాని సాంబయ్య గౌడ్, మునిగాల కళాధర్ రావు, బగ్గి రాజు, తాబేటి శంకర్ గౌడ్, నల్ల రవీందర్ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**నర్సంపేట, జూన్ 15(నినాదం):** చెన్నారావు పేట మండలం అమీనాబాద్ గ్రామానికి చెందిన మామిండ్ల లచ్చుమ్మ కొమురయ్య దంపతుల కుమారుడు దయాకర్-శాలినిల రిసెప్షన్దంపతుల వివాహ రిసెప్షన్ వేడుక ఆదివారం జరిగింది. ఈ వేడుకలకు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పాల్గొని నూతన వధూవరులని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పీసీసీ సభ్యులు పాలయి శ్రీనివాస్,పెండెం రామనంద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి,మాజీ ఎంపీపీ వీరా రెడ్డి ,వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్,మురహరి రవి, దామోదర్ దిలీప్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

- ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**కుత్బుల్లాపూర్, జూన్15 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాల యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, యాదవ సంఘ సభ్యులు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ను కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలి శారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. అందుకు ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. పలు ప్రాంతాల్లో జరగబోయే శుభకార్యక్రమాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## సీనియర్ సిటిజన్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : ఎమ్మెలే





**నాచారం, జూన్15 (నినాదం న్యూస్ ) :** సీనియర్ సిటిజన్ ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ సమావేశం నాచారం లోని హెచ్ఎంటి నగర్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కోదండ రామ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు నరహింహ, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, ఎల్లారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత



**చేవెళ్ల జూన్ 15( నినాదం న్యూస్):** ఆధ్యాత్మికతోనే మానసిక ప్రశాంతత ఉంటుందని కర్ణం గణపతి రావు పేర్కొన్నారు. ఆదివారం చేవెళ్ల మండలంలోని తంగడపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ టెంపుల్ నిర్మాణం కోసం తంగడపల్లి గ్రామానికి చెందిన్న గణపతి రామారావు కీర్తి శేషులు కిషన్ రావు. (కర్ణం పంతులు). ఒక్క లక్ష రూపాయలు (1.00.000/-)విరాళంగా ఇచ్చారు. ఈ నేపథ్యంలో మాట్లాడుతూ ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రసాదంత అని, ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని హనుమాన్ టెంపుల్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు



- ఓయు జేపీసీ చైర్మన్ గడ్డం శ్రీనివాస్



**జవహర్ నగర్, జూన్15 (నినాదం న్యూస్) :** పేదల పెన్నిధి పేదల మనిషి, ఆపదలో మేమున్నామంటూ ఆపన్న హస్తాన్ని అందించే, గొప్ప మనిషి తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అని ఓయూ జెపిసి చైర్మన్ డాక్టర్ గడ్డం శ్రీనివాస్ తెలిపారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాజీ నగర్ లో ఆదివారం తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఓయూ చేసి చైర్మన్ డాక్టర్ గడ్డం శ్రీనివాస్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వందనం సమర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పేదల మనిషి ఆపన్న హస్తము అందించే అభినవ రాముడు మన మల్లు భట్టి విక్రమార్క అని కొనియాడారు. ఆయన జన్మదిన వేడుకలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిర్వహించడం ఆనందంగా ఉందని ఈ వేడుకలకు కాంగ్రెస్ శ్రేణులు అందరూ హాజరు కావడం ముదాబావమని అన్నారు. ఈ కార్యక్రమానికి జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, ఓబీసీ సెల్ అధ్యక్షుడు పసుపులేటి వీర భాస్కర్, జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ మొగిలిపాక వెంకటేష్, భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి నాయకులు మహంకాళి బిక్షపతి, సుంకరి శ్రీనివాస్, జయశంకర్, శ్రీనివాస్ చారి, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా కుషాయిగూడలో ఫాదర్స్ డే వేడుకలు



**కాప్రా, జూన్15 (నినాదం న్యూస్) :** కుషాయిగూడ లోని అన్నపూర్ణ ఎస్టేట్లో ఫాదర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారంరోజు ఫాదర్స్ డే సందర్భంగా హరిత ఇంజనీరింగ్ వ్యవస్థాపకులు వాసిరెడ్డి శివ ప్రసాద్ తో కలసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హరిత ఇంజనీరింగ్ కంపెనీ లో పని చేసిన ఉద్యోగ కార్మికులు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి ప్రసాద్ ను శాలువ తో ఘన సన్మానించారు. ఈ కార్యక్రమంలో సి .వసంత్ కుమార్, (చిట్టిబాబు) యన్ . కృష్ణ ప్రసాద్, యన్ .అప్పారావు, యన్. సతీష్ బాబు, యన్. మధు, వి. శివ, వి. శేఖర్, యన్ సాంబశివరావు, సి హెచ్. నాగమల్లి, గుంటూరు శ్రీనివాసరావు, ఎస్ ఆర్ శ్రీను, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు

## ఆపత్కాలంలో ఆదుకుంటూ రోగుల్లో భరోసా నింపుతున్న సీఎం రిలీఫ్ ఫండ్

- పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** ముఖ్యమంత్రి సహాయ నిధి ఆపత్కాలంలో ఆదుకుంటూ రోగుల్లో భరోసా నింపుతున్నదని, రోడ్డు ప్రమాదాలు, వివిధ వ్యాధులతో బాధపడుతున్నవారికీ రాష్ట్ర సర్కార్ కొండంత ధైర్యాన్నిస్తున్నదని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలువురు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా 6 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.2,20,000 ఆర్థిక సహాయానికి సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి బాధిత కుటుంబాలకి అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని, ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పునరుద్ఘాటించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుం టున్నదని అన్నారు. అనారోగ్యంకు గురై ఆర్థిక స్తోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు, అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని తెలియచేశారు. దీనిలో భాగం గానే నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటి వరకు ఎన్నో వందలాది కుటుంబాలను ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకున్నామని తెలిపారు. ఈ సంద ర్భంగా వైద్య చికిత్సకి సహకారం అందిం చిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీకి బాధితుల కుటుంబ సభ్యులు ప్రత్యేక కృత జ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, నరేష్ ముదిరాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

- కార్పొరేటర్ రాజు జితేంద్రనాథ్



**అల్వాల్, జూన్ 15 (నినాదం న్యూస్) :** విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి మన్ననలను పొందాలని మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ పేర్కొన్నారు. ఆదివారం అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం 133 డివిజన్ పరిధి గోపాల్ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన కిడ్జీ స్కూల్ కి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. పాఠశాలలో నర్సరీ నుండి పదవ తరగతి వరకు అర్హులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన అందించి విద్యార్థులకు మంచి విద్యను అందిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం డి రావిరాజు, జి లక్ష్మీనారాయణ, డి శ్రీనివాసులు, బి రాజు, రవీందర్ రెడ్డి, స్థానిక నాయకులు సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, కొండల్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, జనార్ధన్, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజల సంక్షేమం,అభివృద్ధికి అండగా ఉంటా : కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, జూన్15 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నియోజకవర్గం ప్రజలతో కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజల నుండి వచ్చిన ఆహ్వానాలు, వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు.కూన శ్రీశైలం గౌడ్ గారి ప్రత్యేక చొరువతో జోఫ్లో కంపెనీ కార్మికుల పలు సమస్యలు పరిష్కారమైన సందర్భంగా జోఫ్లో యూనియన్ సభ్యులు కూన శ్రీశైలం గౌడ్ కు పుష్ప గుచ్చుబందించి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ గారు మాట్లాడుతూ సన్న బియ్యం, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు,రాజీవ్ యువ వికాస్ పథకాల ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. పేదల ఆకలి తీర్చే ఏకైక ప్రభుత్వం ఈ ప్రజా ప్రభుత్వం మాత్రమేనని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమనికి పెద్దపీత వేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, మహిళా నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్సీ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల జూన్ 15(నినాదం న్యూస్):** మాజీ ఎమ్మెల్సీ మాగం రంగారెడ్డి అనారోగ్య కారణంగా ఇటీవల కాలంలో మరణించిన నేపథ్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య,మేడ్చల్ జిల్లా,అంతాయిపల్లి గ్రామంలో జరిగిన దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని, రంగారెడ్డి గారి చిత్రపటానికి పూలు నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## శిల్పకళకు ఆద్యుడు విశ్వకర్మ

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, జూన్15 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సూరారం 129 డివిజన్ సూరారం గ్రామంలోని విశ్వకర్మ కాలనీలో నూతనంగా ఏర్పాటుచేసిన విరాట్ విశ్వకర్మ భగవాన్ విగ్రహాన్ని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విశ్వకర్మ ప్రాచీన శిల్పకళకు ఆద్యుడని అన్నారు. ప్రతీ సంవత్సరం విశ్వకర్మ జయంతి కుత్బుల్లాపూర్ లో ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్ర మంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, సుభాష్ నగర్ డివిజన్ కార్పొరేటర్ జి. హేమలతా సురేష్ రెడ్డి, విశ్వకర్మ కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సదానందం, పోచమ్మ దేవాలయం చైర్మన్ ఎస్.జీవన్ రెడ్డి, శ్రీ విరాట్ విశ్వబ్రాహ్మణ సేవ సంఘం అధ్యక్షులు పి.కృష్ణమాచారి, కార్యనిర్వహక అధ్యక్షులు కమ్మరి లక్ష్మణా చారి, సమ్మి రెడ్డి, వాసుగుప్త, పెంటాచారి, సోమచారి,రామాచారి, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కనకచారి, కస్తూరి బాల్ రాజ్, కమలాకర్, ఏవీ శేషా చారి, తెలంగాణ సాయి తదితరులు పాల్గొన్నారు.

## అల్వాల్ సర్కిల్ ముదిరాజ్ సంగం ఎన్నికలు



**అల్వాల్, జూన్15 (నినాదం న్యూస్) :** అఖిల భారత ముదిరాజ్ మహా సభ అధ్యక్షులు, శ్రీ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్న ,జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ కాసాని విరేష్ ముదిరాజ్, అన్న ఆదేశాల మేరకు,గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు శ్రీ తోట సురేందర్ ముదిరాజ్ రాష్ట్ర యువత అధ్యక్షులు శ్రీ శ్రీకాంత్ ముదిరాజ్ సూచన మేరకు మల్కాజిగిరి నియోజక వర్గం కమిటీ ముఖ్య సమావేశం నిర్వహించడం జరిగింది, ఆదివారం ఉదయం 8,3 ,అల్వాల్ అధ్యక్షులు, శ్రీ వెంకన్న ముదిరాజ్ నివాసం దగ్గర ఈ సమావేశం నిర్వహించడం జరిగింది,133,134,135, డివిజన్లకు ఇంచార్జ్ లుగా,అనిల్ కుమార్ ముదిరాజ్ గారిని, సంగీత ముదిరాజ్ అందరి అభిప్రాయమేరకు, నియమించడం జరిగింది, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహా సభ, మల్కాజిగిరి నియోజక వర్గం లోని 9 డివిజన్ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి లుతో పాటు కుల బంధువులు అధిక సంఖ్యలో పాల్గొ నడం జరి గింది, అనిల్ కుమార్ ముదిరాజ్ వెంకన్న ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్ కావాలి చంద్ర శేఖర్ముదిరాజ్, చింతల సాయిబాబా ముదిరాజ్, సుజాత ముదిరాజ్,సరస్వతి ముదిరాజ్, రాజేష్ముది రాజ్, రాజు ముదిరాజ్,శ్రీనివాస్ ముదిరాజ్, సుధాకర్ ముదిరాజ్, దుంపల శేఖర్ ముదిరాజ్,సుకన్య ముదిరాజ్,పరమేశ్ ముదిరాజ్, మహిళా సభ్యులు,కుల పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది,ఈట లక్ష్మి నారాయణ ముదిరాజ్, అధ్యక్షులు చింతల శ్రీశైలం ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి నియోజక వర్గం తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహా సభ ఆధ్వర్యంలో నిర్వహించారు.

## మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం



**మహేశ్వరం, జూన్ 15 (నినాదం న్యూస్) :** చార్మినార్ నవాబ్ సాహెబ్ కుంట డివిజన్ పరిధిలోని కొనసాగుతున్న మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని బహదూర్ పురా నియోజకవర్గం ఎమ్మెల్యే మొహమ్మద్ ముబీన్ తెలిపారు. కొద్దిరోజు లుగా నవాబ్ సాహెబ్ కుంట లో మురుగు పారుతుండటంతో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం కలుగు తున్న విషయం తెలిసిందే. జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులు.. సమన్వయంతో స్థానికంగా సమస్య పరిష్కార చర్యలు చేపట్టారు. ఆదివారం కార్పొరేటర్ అబ్దుల్ అన్నాన్, స్థానిక నాయకులు సీనియర్ పఠాన్ ఖాన్ జిహెచ్ఎంసి అధికారుల తో కలిసి రోడ్డు డ్రైనేజీ మురుగు చేపడుతున్న పనుల స్థాయిలో పర్యటించారు. మరోమారు సమస్య తలెత్తకుండా శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. మురుగు పారుదలకు స్థానిక ప్రజలు తీరే కారణమని గుర్తించారు. వ్యర్థ ఆహార పదార్థాలను నేరుగా మురుగులోకి వదులుతున్నట్లు తేలడంతో, ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ.. డివిజన్ ను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని, ప్రజల సమస్య పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. కాంట్రాక్టర్లు డ్రైనేజీ రోడ్డు మంచినీరు ప్రజల సమస్య తలెత్తకుండా చూడా లని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మోదీ పాలనలోనే.. దేశం సు సంపన్నమైంది

- జేయంసీ ఈస్ట్ బీజేపీ అధ్యక్షుడు జోగారావు



**జవహర్‌నగర్, జూన్ 15(నినాదం న్యూస్):** మోదీ పాలనలోనే దేశం సంపన్నమైందని రైతు లను రాజుగా చేసిన ఘనత బీజేపీ కేదక్కు తుందని, గత కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో స్కాములకు తెరలేపి ప్రజలను పట్టించుకున్న పాపనపోలేదని జవహర్ నగర్ ఈస్ట్ బీజేపీ అధ్యక్షుడు జోగారావు దుయ్యబట్టారు. జవ హర్ నగర్ కార్పొరేషన్ పరిధిలోని బీజేపీ కార్యాలయంలో ఈస్ట్ బీజేపీ అధ్యక్షుడు జోగా రావు ఆధ్వర్యంలో మోదీ పాలనలో దేశ అభివృద్ధిపై వివరిస్తూ ఆదివారం విలేకరుల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా జోగారావు మాట్లా డుతూ ఆపరేసన్ సింధూర్ ప్రపంచ దేశాలలో దేశప్రతిష్టతను మరింత పెంచా రని, 2047 వరకు వికసిత్ భారత్గా పురోగమించడానికి ప్రధాని మోదీ ముందస్తు ప్రణాళికలు వేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహిపాల్ రెడ్డి, యాదగిరి.వెంకన్న, అనిస్గుప్తా, శ్రీధర్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉపముఖ్య మంత్రి బట్టి విక్రమార్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన భీమ్ భరత్



**చేవెళ్ల, జూన్15 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి వర్యులు గౌరవనీయులు శ్రీ భట్టి విక్రమార్క జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రజా భవన్ లో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం రీఛార్జ్ పామేన భీమ్ భరత్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం శాలువ తో ఘనంగా సత్కరించి,పూల బుకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిపారు.ఈ నేపథంలో భగవంతుని ఆశీస్సులతో సంపూర్ణ ఆయురారోగ్యాలతో ప్రజా సేవలో రాష్ట్రానికి మరింత సేవలందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి షాబాద్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింలు చెన్నయ్య,మొయినాబాద్ మండలం అధ్యక్షులు మానయ్య ఫిషర్ మెన్ అధ్యక్షులు బిక్షపతి షాబాద్ మాజీ సర్పంచ్ రవీందర్ ,చేవెళ్ల షాబాద్ మండల మహిళా అధ్యక్షురాలు స్వరూప,షాబాద్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పానుగంటి సురేందర్,బుచ్చయ్య వేణు గోపాల్ మద్దూరి మల్లేష్ దామర్లపల్లి మాజీ సర్పంచ్ బర్ల యాదయ్య మన్మర్రి అడ్వకేట్ నర్సింలు సత్య నారాయణ , కొమర బండ గ్రామ అధ్యక్షులు సుభాష్ చంద్ర బోస్ గారు,సత్యం, అస్మాత్ మద్దూరి మల్లేష్ మాధవ రెడ్డి చేవెళ్ల నియోజకవర్గం ఏ బ్లాక్ ఉప అధ్యక్షురాలు అశ్విని అరుణ , బోడంపాడు నవీన్ ప్రకాష్ గారు బాలరాజ్ కొమరబండ దేవాలయ చైర్మన్ వెంకటయ్య రామ స్వామి తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# పేదల సంక్షేమమే మోడీ ప్రభుత్వ 11 ఏళ్ల ప్రయాణం

- ఆపరేషన్ సింధూర్‌తో దేశం సత్తా ఏంటో ప్రపంచానికి చూపించిన మోడీ
- బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దుర్శెట్టి సంపత్



కరీంనగర్, జూన్ 15(నినాదం న్యూస్):2014 లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం , 11 ఏళ్లలో భారతదేశ దిశా దశ మార్చిందని , భారత వైభవాన్ని విశ్వ వేదికపై నిలబెట్టిందని , సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రధాని మోదీ 11 ఏళ్ల ప్రయాణం విజయవంతంగా కొనసాగుతుందని బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దురిశెట్టి సంపత్ అన్నారు. భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం-సంకల్ప సాకారం పేరిట చేపట్టిన ప్రోగ్రాంలో భాగంగా శనివారం రోజున గన్నేరువరం మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో సంకల్ప సభ జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ,వాగ్దానాలన్నీ కార్యాచరణగా మార్చి, సంక్షేమం నుండి సంరక్షణ వరకు 11 ఏళ్ల కాలంలో, ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ తో నాయకత్వం అంటే ఏమిటో దేశానికి, ప్రపంచానికి ప్రధాని మోడీ చూపెట్టారని తెలిపారు. మేకిన్ ఇండియా , ఆత్మ నిర్భర్ భారత్ తో , వికసిత్ భారత్ లక్ష్యంగా మోడీ ప్రభుత్వ పాలన కొనసాగుతుం దన్నారు. అన్నదాతలకు అండగా నిలుస్తూ, నారీ శక్తికి పట్టంకట్టి, యువశక్తికి పగ్గాలిచ్చి , రక్షణ రంగంలో మేటిగా నిలిచి, అంతరిక్షాన పట్టు సాధించి, విద్యా వ్యవస్థకు మెరుగులు దిద్ది, ఎన్నో చారిత్రక సాహసోపేత నిర్ణయాలతో దేశాన్ని పరుగులు పెట్టిస్తు, విశ్వ గురువుగా భారతదేశాన్ని తీర్చిదిద్దుతున్న ఘనత ప్రధాని మోదీ దే నన్నారు. ప్రజల ఆశీర్వాదం, విశ్వాసం, నమ్మకంతోనే దేశంలో వరుసగా మూడోసారి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తెలిపారు. ప్రజా ఆశీస్సులతో తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనన్నారు. కాంగ్రెస్ పార్టీ పై తీవ్ర ప్రజా వ్యతిరేకత ఉందన్నారు. అబద్ధపు మాటలు, మోసపూరిత హామీలతో ప్రజలందరినీ కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. ఇకరాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పని అయిపోయిందని తెలిపారు. బిఆర్ఎస్ అవుట్డేటెడ్ పార్టీ అయిందన్నారు. తెలంగాణ ప్రజలు ఈ రెండు పార్టీలను విశ్వసించే పరిస్థితి లేదని, అందుకేప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నారని , మోడీ ప్రభుత్వ పాలన పట్ల విశ్వాసంతో ఉన్నారని తెలిపారు.

# ఎలగందుల శ్రీనివాస్‌కు సుమన్ టీవీ డాక్టర్ అవార్డు




.కరీంనగర్, జూన్ 15(నినాదం న్యూస్):సుమన్ టీవీ తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన అనుభవజ్ఞులైన డాక్టర్లు వారు చేస్తున్న సామాజిక సేవ ప్రాతిపదికన సుమారు 500 మంది డాక్టర్లను గుర్తించి ఈరోజు హైదరాబాదులోని హైటెక్స్ లోని నోవాటెల్ హోటల్ నందు జరిగిన కార్యక్రమంలో సుమన్ టీవీ డాక్టర్- 2025 అవార్డులను ఘనంగా ప్రధానం చేసింది. ఈ అవార్డులలో నగరానికి చెందిన డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ వైద్య వృత్తిలో లేపరోస్కోపిక్ లేజర్, జనరల్ సర్జరీ విభాగాలలో గత రెండున్నర దశాబ్దాలుగా రోగులకు వారు చేస్తున్న సేవలకు, సామాజిక పరంగా అలయన్స్ క్లబ్ ట్రస్ట్ స్థాపన అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ నందు రెండుసార్లు ఇంటర్నేషనల్ డైరెక్టర్ గా వారు అందిస్తున్న విశిష్ట సేవలకు గాను సుమన్ టీవీ ఆదివారం రోజున ప్రముఖ విశ్రాంత జాయింట్ డైరెక్టర్ శ్రీ వివి లక్ష్మీనారాయణ, ప్రముఖ ప్రసిద్ధ వైద్యులు డాక్టర్ కాసు ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా సుమన్ టీవీ డాక్టర్ 2025 అవార్డును అందించడం జరిగింది. డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ కు ఈ అవార్డు రావడం పట్ల కరీంనగర్ నకు చెందిన డాక్టర్లు ఎడవల్లి విజయేందర్ రెడ్డి, ఎడవల్లి శైలజ, డాక్టర్ జగన్మోహన్ రావు, డాక్టర్ వి.మంగీలాల్, డాక్టర్ బి.సునీల్ రాజ్, డాక్టర్ విజయ మోహన్ రెడ్డి, డాక్టర్ రఘురామన్, డాక్టర్ రామ్ కిరణ్, డాక్టర్ అమిత్, డాక్టర్ టి. కె.కె. నాయుడు, డాక్టర్ అరుణ్ కటారి, డాక్టర్ బండారి రాజ్ కుమార్, డాక్టర్ జి. ప్రశాంత్, డాక్టర్ వై. నరేంద్ర, డా.రమణాచారి, డాక్టర్ శేష శైలజ, డాక్టర్ పద్మజ వెన్నెల హాస్పిటల్, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, డాక్టర్ కృష్ణ చైతన్య, డాక్టర్ సాయి మేఘన, సాయి ప్రీతం రేడియాలజిస్ట్ డాక్టర్ నరేందర్ రెడ్డి, అలాగే అలయన్స్ క్లబ్ ప్రముఖులు ఇంజనీర్ కోల అన్నారెడ్డి, కొండా వేణు మూర్తి, కెప్టెన్ మధుసూదన్ రెడ్డి, ఈద కుమారస్వామి, గాలిపల్లి నాగేశ్వర్, అచీవర్స్ వెంకటేశ్వర్లు, పులాల శ్యామ్, మెండి శ్రీలత, సాగర్ రెడ్డి, చంద్రశేఖర్, సుద్దపల్లి ప్రసాద్, అల్లాడి ఆనంద్ కుమార్, సుధగోని మాధవి - కృష్ణ గౌడ్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# దుద్దిళ్ల శ్రీనుబాబుకు స్వాగతం పలికిన సుడా చైర్మన్



.కరీంనగర్, జూన్ 15(నినాదం న్యూస్): పిసిసి ప్రధాన కార్యదర్శిగా ఇటీవల నియమితులైన దుద్దిళ్ల శ్రీనుబాబు మంథని వెళ్తున్న క్రమంలో బైపాస్ రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి సన్మానించడం జరిగింది.గత ఇరవై సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలంగా పని చేస్తున్న, శ్రీనుబాబు కు పిసిసి లో స్థానం కల్పించడం పట్ల కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎండి తజొద్దీన్, కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్,కాంపెల్లి కీర్తి కుమార్,పెద్దిగారి తిరుపతి, కొట్టే ప్రభాకర్,దన్న సింగ్,సిరాజ్, ఖమ్రుద్దీన్, జూపాక సుదర్శన్, మీరజ్, ఇమామ్,ముల్కాలా కవిత, అస్తపురం తిరుమల, హసీనా,జ్యోతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ లబ్ధిదారుల లిస్టును పునః పరిశీలించాలి



.జమ్మికుంట, జూన్ 15 (నినాదం న్యూస్): జమ్మికుంటలో ఆదివారం జనతాదళ్ ( సెక్యులర్ ) పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి మాట్లాడుతూ పట్టణం లోని ఇందిరానగర్ అయ్యప్ప టెంపుల్ ప్రాంతంలో గతంలో చాలామంది ప్రభుత్వం ద్వారా ఇళ్ల స్థలాలను పొంది ఉన్నారని కొంతమందికి సొంత స్థలాలు ఉండి ఇండ్లను నిర్మించుకొని ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారులను తప్పదోవ పట్టించే విధంగా ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుల్లో లబ్ధి పొందాలని చూస్తున్నారని గత ప్రభుత్వాల నుండి లబ్ధి పొందిన వారే మళ్లీ ఇందిరమ్మ ఇళ్ళ పట్టాలు మరొకసారి పొంది ప్రభుత్వంలోని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసేందుకు ప్రయత్నిస్తున్న కారణంగా కరీంనగర్ జిల్లా కలెక్టర్, జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి దృష్టి సారించి ప్రభుత్వ ఖజానాకు గండి పడకుండా చూడాలని ఇందిరమ్మ పథకం అట్టడుగు వర్గాల నిజమైన అర్హులకు దక్కేందుకు ప్రభుత్వ పెద్దలు కృషి చేయాలని వాసు వడ్లూరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఘనంగా బట్టివిక్రమార్క జన్మదిన వేడుకలు



.కరీంనగర్, జూన్ 15(నినాదం న్యూస్):ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క జన్మదిన వేడుకలు నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఇందిరా చౌక్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క కు ప్రజల యొక్క అవసరాలు పరిస్థితులపై పూర్తి అవగాహన ఉందన్నారు.ప్రతిపక్ష నాయకులుగా పాదయాత్ర చేసి ఆనాడు ప్రజల గుండెల్లో నిలిచి పోయారని ప్రజల యొక్క ఆకాంక్ష లు తెలిసిన నాయకుడు భట్టివిక్రమార్క అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్,ఎండి తాజ్,కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్, దండి రవీందర్, దన్నాసింగ్,షభానా మహమ్మద్, ఊరడిలత, ముల్కల కవిత, తిరుమల,కీర్తి కుమార్, కిషన్,బషీర్,సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే టికెట్ యాదవులకే కేటాయించాలి

- భారత యాదవ సమితి రాష్ట్ర నాయకులు గెల్లు రాజు యాదవ్



జమ్మికుంట, జూన్ 15 (నినాదం న్యూస్) : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ముఖ్య పాత్ర పోషించిన యాదవ కులస్తులకు కాంగ్రెస్ పార్టీ లో ఇప్పటివరకు తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడం చాలా బాధాకరం అని భారత యాదవ సమితి రాష్ట్ర నాయకులు గెల్లు రాజు యాదవ్ అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే స్థానంలో యాదవ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి టికెట్ కేటాయించి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని చాటుకోవా లని ఆయన అన్నారు. ఇటీవల అనారోగ్య కారణాల వల్ల చనిపోయిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే టికెట్ స్థానిక నాయకుడు యాదవుల ముద్దుబిడ్డ నవీన్ యాదవ్ కి కేటాయించి యాదవులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని భారత యాదవ సమితి తరపున కాంగ్రెస్ పార్టీని కోరడం జరిగింది.

# మడిపల్లి గ్రామ ముస్లిం మజీద్ కమిటీ ఎన్నిక



.జమ్మికుంట, జూన్ 15 (నినాదం న్యూస్) : జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామ ముస్లిం మజీద్ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షుడిగా మహమ్మద్ యాకూబ్ అధ్యక్షుడిగా మహమ్మద్ రఫీ ఉపాధ్యక్షుడిగా మహమ్మద్ రజాక్ సెక్రటరీగా మహమ్మద్ మహమూద్ జనరల్ సెక్రటరీగా మహమ్మద్ సాదిక్ కోశాధి కారిగా మహమ్మద్ రహమాన్ గౌరవ అధ్యక్షులుగా ముహమ్మద్ యాకూబ్ సలహాదారులుగా మహమ్మద్ అజ్మీర్ కమిటీ సభ్యులుగా అల్లావుద్దీన్ జాఫర్ చాంద్ పాషా రియాజ్ నబిసాబ్ అజీజ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ ముస్లిం ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మజీద్ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం కుల పెద్దలు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు

.జమ్మికుంట, జూన్ 15 (నినాదం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య ఆధ్వర్యంలో స్థానిక పాత అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గూడపు సారంగపాణి, మదన్ రావు, మహ్మద్ సజ్జు, రాజేశ్వరరావు, గుండారపు సాయి, రాచపల్లి సాగర్, మానుపాటి సూర్య, పొన్నగంటి రవీం దర్, ఉడుగుల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



.కరీంనగర్, జూన్ 15(నినాదం న్యూస్): కరీంనగర్ పట్టణంలోని కోతి రాంపూర్ లోగల ప్రభుత్వం ఉన్నత పాఠశాలకు చెందిన 2004 - 2005 సంవత్సరానికి చెందిన పదవ తరగతి విద్యార్థులు ఆదివారం రోజున ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసుకు న్నారు. ఈ సందర్భంగా వారికి విద్యాబు ద్ధులు నేర్పిన గురువులను ఆహ్వానించారు. మొదటగా పాఠ శాల ఆవరణలో వేదిక వద్ద గల సరస్వతి మాత చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా సమావేశానికి వచ్చిన ప్రతి ఒక్క గురువుకు పుష్పగుచ్ఛాన్ని అందించి ఘన స్వాగతం పలికారు. 20 సంవత్సరాల తరువాత ఇలా ఒకే వేదికపై కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. విద్యా ర్థులు. అదేవిధంగా విద్యాబుద్ధులు నేర్పిన విద్యార్థులు ప్రస్తుతం వివిధ స్థాయిలో ఉండి ఉన్నతమైన స్థితిలో జీవిస్తున్నందుకు గర్వకారణంగా ఉందన్నారు. ఆనాటి గురువులు. పాఠశాలలో చదివినటువంటి కాలంలో చేసిన అల్లరి పనులను, గుర్తు చేసుకున్నారు. ఒకరికొకరు గత స్మృతులను నెమరువేసుకుంటూ, ఆప్యాయంగా పలకరించుకొని బాగోద్వేగాలకు లోనయ్యారు. వారి కుటుంబ సభ్యులను పరిచయం చేసుకున్నారు. విద్యార్థి దశలో ఉన్నప్పుడు చేసినటువంటి మంచి కార్యక్రమాలను ఉపాధ్యాయులు అభినందించి నటువంటి సంగతులను నెమరు వేసుకున్నారు. అదేవిధంగా ప్రస్తుతం ఉన్నతంగా జీవించడంలో విద్యార్థి దశలో తీర్చిదిద్దిన ఉపాధ్యాయులకు రుణపడి ఉంటామని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ధ్వార మానవ సంబంధాలు బలపడతాయాని రాబోవు తరానికి ఒక మంచి సందేశం కూడ ఇచ్చినవాళ్ళము అవుతామన్నారు. 20 సంవత్సరాల నుండి ఉపాధ్యాయులు నేర్పిన క్రమశిక్షణ వారి కుటుంబ సభ్యుల సమక్షంలో పంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం గురువులను శాలువాతో సత్కరించి వారికి జ్ఞాపికలను అందజేశారు.

# ట్రాక్ పై వాహనాలు.. వాకర్స్ ఇబ్బందులు

- వాహనాల పార్కింగ్ లేక స్టేడియం లోపల ట్రాక్ అడ్డంగా పార్కింగ్
- జిల్లా క్రీడా అధికారి నిత్యం అందుబాటులో ఉన్నా ఉపయోగం మాత్రం శూన్యం
- కలెక్టర్, మునిసిపల్ కమీషనర్ స్టేడియంపై చొరువ చూపాలి, కుక్కల బెడద లేకుండా చూడాలి



.కరీంనగర్, జూన్ 14 (నినాదం న్యూస్): స్వచ్ఛమైన గాలి, పచ్చని చెట్ల మధ్య నిత్యం ఉదయం వేళ నడకకు వెళ్లేవారికి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ మైదానం అనువుగా ఉన్నప్ప టికీ అవస్థలు మాత్రం తప్పడం లేదు. మైదానం లోని ఒక చోట పార్కింగ్ చేసుకునే అవకాశముంది. కానీ కొందరు నడకదారిలోనే వాహనాలను పార్కింగ్ చేయడంతో వాకింగ్ చేసే ఎదుర్కొవాల్సి వస్తోంది. వారికి ఇబ్బందిగా మారింది. వాహనాలను లోపల ఇష్టారాజ్యంగా తిప్పడంతో వాయుకాలుష్యం నిత్యం రాద్దీగా ఉండే అంబెద్కర్ స్టేడియంలో ఎవరి తీరు ఏమున తీరే అన్నా చందంగా ఉన్నది స్టేడియంలో రోజు రెండు వేల మంది వాకింగ్, జాగింగ్, అథ్లెటిక్స్ ట్రైనింగ్ లాంటివి చేసే దానికి వస్తుంటారు స్టేడియం లోపల స్విమ్మింగ్ ఫుల్ , బాడ్ మెంటిన్, నేర్చుకోనే వారికి ఇండోర్ స్టేడియం, హాకీగ్రౌండ్, బాస్కెట్ బాల్, వాలీబాల్ వసతులు ఉన్నవి నిత్యం వచ్చే వాకర్స్ కు క్రీడాకారులకు సరియైన సూచనలు ఇచ్చేవారు లేక రోజు స్టేడియంలో జిల్లా క్రీడా అధికారి డిఎస్డిఓ శ్రీనివాస్ గౌడ్ వుంటారు స్టేడియంలో ఎలాంటి ఇబ్బంది ఉన్నది వాకింగ్ ట్రాక్ పై వాహనాలు తీసుకొని రాకుండా సంబంది త కోచ్ లకు సూచనలు ఇవ్వాలనే బాధ్యత లేకుం డా, ఇద్దరు వాచ్ మేన్స్ ఉన్నా స్టేడియంలో అన్ని గేట్లను తెరిచి ఉంచడం తో వాకింగ్ వచ్చే మహిళ లు, సినియర్ సిటిజన్స్, ఎంతో ఇబ్బందిగా ఉన్న దని, ట్రాక్ పై కుక్కలు చేరి ఇబ్బంది చేస్తున్న పట్టిం చుకొనే వారే లేరు దానితో కుక్కలు కరుస్తాయి అనే భయం తో మహిళలు భయబ్రాంతులకు గురవుతు న్నారు నగరానికి నడిబొడ్డున ఉన్నా ఇంత పెద్ద స్టేడియంలో వసతులు ఉన్నా, జిల్లా అధికారి రోజు పొద్దున, సాయంత్రం వచ్చి స్టేడియంలో పర్యవేక్షణ చేసిన పని మాత్రం సూన్యం.అని నిత్యం వచ్చే వాకర్స్, మహిళలు అంటున్నారు. దీనిపై కలెక్టర్, మునిసిపల్ కమీషనర్ ప్రత్యేక శ్రేద్ధ చూపాలని, కుక్కల బేడుద, వాహనాల పార్కింగ్ విషయం లో పరిష్కారం చూపాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఉస్మానియా యూనివర్సిటీ

# జంతుశాస్త్ర విభాగం ప్రొ.మాదవికి అభినందనలు



.శామీర్ పేట జూన్15(నినాదం న్యూస్) : ఉస్మానియా విశ్వావిద్యాలయం జంతుశాస్త్ర విభాగం ప్రొఫెసర్ ఏం. మాధవి. ఇటీవల జరిగిన చైనాలోని జియాన్ పట్టణంలో ఏంటమలోజికల్ సొసైటీ ఆఫ్ చైనా వారు నిర్వహించిన ఇంటర్నేషనల్ ఫోరమ్ ఫర్ సర్వీలన్స్ అండ్ కంట్రోల్ ఆఫ్ మోస్క్విటోస్ అండ్ వెక్టర్ బోర్న్ డీజీసెస్ కాన్ఫరెన్స్ లో ప్రత్యక్షంగా పాల్గొని మన దేశీయ స్థానిక మొక్కలైన కాలోట్రోపీస్ ప్రొసీర (ఎర్ర జిల్లేడు) కథరాంథస్ రోసీయా (బిళ్ళ గన్నేరు) మొక్కల పత్రాల కాషాయం నుంచి సేకరించిన రసాయనలతో దోమలను నియంత్రించి డెంగీ మరియు చికెన్ గున్యా రోగాలను అరికట్టవచ్చని తన పరిశోదనాల ద్వారా నిరూపించిన ప్రదర్శనకు గాను ఏంటమలాజికల్ సొసైటీ ఆఫ్ చైనా వారు రెండు గౌరవపత్రాలు, ప్రశంస పత్రం ఇచ్చి గౌరవించారు. అలాగే మార్చిలో శ్రీలంకలోని జఫ్నా విశ్వ విద్యాలయం లో జరిగిన అడ్వాన్సుడ్ మెటీరియల్ ఫర్ క్లీన్ ఎనర్జీ అండ్ హెల్త్ అప్లికేషన్స్ అంతర్జాతీయ కాన్ఫరెన్స్ లో పాల్గొని ప్లాంట్ ఎక్స్ట్రాక్ట్స్ ఆస్ మోసక్విటో లార్విసైడ్స్ ( మొక్కల నిష్కర్షణలు దోమల నాశనకారులు) అనే అంశం మీద తన పరిశోదన ప్రదర్శన ఇచ్చారు. తన పరిశోదనలతో ఉస్మానియా విశ్వవిద్యాలయ జంతుశాస్త్ర విభాగం నుండి మన దేశ ప్రఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పుతున్నారంటు జంతుశాస్త్ర రీసెర్చ్ స్కాలర్స్ యాదగిరి, గోపాల్, సంధ్య అభినందనలు తెలిపారు.

# అంతర్గంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహణ



.జగిత్యాల జిల్లా, జూన్ 15 (నినాదం న్యూస్) జాతీయ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారి ఆదేశాల మేరకు.. ఆది వారం రోజు ఉదయం వేళలో.. ఐఎంఏ జగిత్యాల జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో.. ఆవో గావ్ చలో కార్యక్రమ నిర్వహణలో భాగంగా జగిత్యాల జిల్లాలోని జగిత్యాల రూరల్ మండలం లోని అంతర్గం గ్రామంలో గల స్థానిక ప్రభుత్వ పాఠశాల యందు అంతర్గం గ్రామాన్ని దత్తత గ్రామంగా తీసుకోని గ్రామంలో గల స్థానిక ప్రజలకు ఉచిత వైద్య శిబిరం లను ఎంతో ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాల నియోజక వర్గ శాసన సభ్యుడు డాక్టర్ సంజయ్ కుమార్ హాజరు అయి కార్యక్రమ వివరాలతో పాటు పలు వైద్య పరీక్షల వివరాలను వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకోని తానే స్వయంగా పలు వైద్య పరీక్ష రిపోర్ట్ లను పరిశీలించి, కార్యక్రమ తధానంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి తమ అమూల్యమైన సందేశాన్ని ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో వారితో పాటు, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్ లతో పాటు, ఐఎంఏ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షుడు డాక్టర్ హేమంత్, కార్యదర్శి ఆకు తోట శ్రీనివాస్, కోశాధికారి కోట గిరి సుధీర్, సీనియర్ వైద్యురాలు డాక్టర్ పద్మిని, డాక్టర్ నాగరాజు, వైద్య సిబ్బంది డాక్టర్ రాజ శేఖర్, డాక్టర్ స్వరూప, డాక్టర్ రజిత, డాక్టర్ విజయ్, డాక్టర్ గీతిక, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ నవీన్, డాక్టర్ శ్రవణ్, డాక్టర్ పూర్ణ చంద్ర, డాక్టర్ సాయి కిరణ్, డాక్టర్ అర్జున్, డాక్టర్ ధీరజ్ లతో పాటు, వైద్య సిబ్బంది, అధికారులు, ప్రజా ప్రతి నిధులు, సీనియర్ నాయకులు, గ్రామ ప్రజలు, రైతులు, మహిళలు, యువత, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అవని



## కేవలం పండ్లతో కాలేయం- మూత్రపిండాల్ని

# డీటాక్స్ చేయడం ఎలా?

పండ్లలో ఒక ప్రత్యేకత ఉంది. వాటి ప్రకాశవంతమైన రంగులు, సహజ తీపికి మించి, కొన్ని పండ్లు ముఖ్యంగా కాలేయం, మూత్రపిండాలకు శక్తివంతమైన నిర్విషీకరణ ప్రయోజనాలను అందిస్తాయి. ఈ రెండు అవయవాలు శరీరం నుండి హానికరమైన పదార్థాలను ఫిల్టర్ చేయడానికి తెరవెనుక అవిశ్రాంతంగా పనిచేస్తాయి,. కానీ వాటికి కూడా మద్దతు అవసరం. అనేక ఆరోగ్య ధోరణులు వస్తూ పోతూ ఉన్నప్పటికీ, కాల పరీక్షలో నిలిచేవి ప్రకృతి స్వంత నివారణలు. కొన్ని పండ్లను ప్రతిరోజూ తినేటప్పుడు, శరీరం విషాన్ని మరింత సమర్థవంతంగా తొలగించడంలో సహాయపడుతుంది. కాలేయం, మూత్రపిండాలు మెరుగ్గా పనిచేయడానికి సహాయపడే శాస్త్రీయంగా మద్దతు ఇచ్చే కొన్ని పండ్లు ఇక్కడ ఉన్నాయి. ఇవి యాదృచ్ఛిక ఎంపికలు కాదు. ప్రతి ఒక్కటి దాని ప్రత్యేకమైన సమ్మేళనాలు, అంతర్గత శుభ్రపరచడంపై నిజమైన ప్రభావం కోసం ఎంపిక చేశారు నిపుణులు.



### బ్లూబెర్రీస్..

బ్లూబెర్రీలను వాటి యాంటీఆక్సిడెంట్ శక్తి కారణంగా సూపర్‌ఫుడ్‌లు అని పిలుస్తారు. బ్లూబెర్రీస్‌లో ఆంథోసైనిన్‌లు పుష్కలంగా ఉన్నాయి. అనేక అధ్యయనాలలో కాలేయ-రక్షణ ప్రభావాలను చూపించిన సహజ మొక్కల వర్ణద్రవ్యం. బ్లూబెర్రీల రోజువారీ తీసుకోవడం జంతువులలో కాలేయ ఫైబ్రోసిస్, ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడిందని ఒక అధ్యయనం కనుగొంది. మూత్రపిండాలకు, ఈ చిన్న బెర్రీలు వాపును తగ్గించడంలో సహాయపడతాయి. వయస్సు సంబంధిత పనితీరు క్షీణతను నెమ్మదిస్తాయి.



### ద్రాక్ష..

రెస్వెరాట్రాల్, విటమిన్ సి వంటి యాంటీఆక్సిడెంట్లతో నిండిన ద్రాక్ష, కాలేయ పునరుత్పత్తిని ప్రోత్సహిస్తుంది. మూత్రపిండాలను ఆక్సీకరణ నష్టం నుండి రక్షిస్తుంది. ఇవి రక్త శుద్ధీకరణకు కూడా తోడ్పడతాయి.



### బొప్పాయి...

బొప్పాయి జీర్ణక్రియకు మంచిది. కథలో అది ఒక భాగం మాత్రమే. బొప్పాయిలో పపైన్ అనే జీర్ణ ఎంజైమ్ ఉంటుంది. కానీ ఇందులో ఫ్లేవనాయిడ్లు కూడా ఉన్నాయి. ఇవి కాలేయం అమ్మోనియా, భారీ లోహాల వంటి హానికరమైన పదార్థాలను బయటకు పంపడంలో సహాయపడతాయి. సాంప్రదాయ వైద్యం తరచుగా కాలేయాన్ని శుభ్రపరచడానికి బొప్పాయి విత్తనాలను ఉపయోగిస్తుంది. అంతేకాకుండా.. దాని అధిక నీటి శాతం, సహజ మూత్రవిసర్జన ప్రభావం మూత్రవిసర్జనను ప్రోత్సహించడం ద్వారా మూత్రపిండాల పనితీరుకు మద్దతు ఇస్తుంది. ఇది విషాన్ని ఫిల్టర్ చేయడానికి అవసరం.



### ఎర్ర ద్రాక్ష...

ద్రాక్ష గుండెకు ఆరోగ్యకరమైనది. కానీ ఎర్ర ద్రాక్ష ఇంకా చాలా ఎక్కువ అందిస్తుంది. వాటి తొక్కలు రెస్వెరాట్రాల్‌తో నిండి ఉన్నాయి. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సి డెంట్, ఇది కాలేయంలో వాపును తగ్గించే సామర్థ్యాన్ని చూపించింది. దెబ్బతిన్న కాలేయ కణాల పునరుత్పత్తిని ప్రోత్సహించింది. వాస్తవానికి పరిశోధనలు రెస్వెరాట్రాల్ నిర్విషీకరణ మార్గాలలో పాత్రను నిర్ధారించాయి. వాటిలో పొటాషియం కూడా ఉంటుంది. ఇది మూత్రపిండాలు అదనపు సోడియం ను బయటకు పంపడానికి, మూత్రపిండాల్లో రాళ్ల ప్రమాదాన్ని తగ్గించడానికి సహాయపడుతుంది.



### దానిమ్మ...

దానిమ్మపండ్లు రక్త ప్రసరణకు మంచివి. కానీ అవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడం ద్వారా మూత్రపిండా లకు కూడా ప్రయోజనం చేకూరుస్తాయి. దానిమ్మ రసంలో అధిక యాంటీఆక్సిడెంట్ కంటెంట్ ఉండటం వల్ల డయాలసిస్ రోగులలో మూత్రపిండా ల నష్టాన్ని తగ్గించింది. ఈ పండులోని పాలీఫెనాల్స్ కాలేయంలో మంటను తగ్గించడంలో కూడా సహాయ పడతాయి. కొవ్వు పేరుకుపోవడాన్ని తగ్గించడంలో సహాయపడతాయి, ఇది కొవ్వు కాలేయ వ్యాధితో ముడిపడి ఉన్న పరిస్థితి.



### నిమ్మకాయ...

నిమ్మకాయ నీరు శరీరాన్ని నిర్విషీకరణ చేస్తుంది. అన్ని విషాలను బయటకు పంపదు. కానీ దానిలోని సిట్రిక్ ఆమ్లం కాలేయం పిత్తాన్ని ఉత్పత్తి చేయడానికి సహాయపడుతుంది. ఇది జీర్ణక్రియ, విషాన్ని విచ్ఛిన్నం చేయడంలో సహాయపడే కీలకమైన ద్రవం. నిమ్మకాయలు మూత్ర సిట్రేట్‌ను పెంచడం ద్వారా మూత్రపిండాల్లో రాళ్లను నివారించ డంలో కూడా సహాయపడతాయి. ఉదయం నిమ్మకా యతో నీరు తాగడం వల్ల కాలక్రమేణా కాలేయం, మూత్రపిండాల పనితీరుకు సున్నితంగా మద్దతు ఇవ్వవచ్చు. ఇది ఆశ్చర్యకరమైన లోతుతో కూడిన చిన్న రోజువారీ ఆచారం.



### ఆపిల్స్...

రోజుకు ఒక ఆపిల్ తింటే డాక్టర్ దూరంగా ఉంటారు. ఈ సామెత వెనుక ఒక విషయం ఉంది. ఆపిల్స్‌లో పెక్టిన్ అనే ఒక రకమైన కరిగే ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థలోని టాక్సిన్స్, భారీ లోహాలతో బంధించి, కాలేయంపై భారాన్ని తగ్గిస్తుంది. మూత్రపిండాల విషయానికొస్తే.. ఆపిల్స్ శరీరంలో సరైన యాసిడ్-బేస్ బ్యాలెన్స్‌ను నిర్వహించడానికి సహాయపడతాయి. పొటాషియం తక్కువగా ఉంటుంది. మూత్రపిండాల పనితీరు తగ్గిన వారికి ఇవి అనుకూలంగా ఉంటాయి. ఫైబర్, యాంటీఆక్సిడెంట్ల కలయిక మొత్తం క్లెన్సింగ్ సిస్టమ్ సమర్థవంతంగా పనిచేయడానికి సహాయపడుతుంది.

# బీకేర్ ఫుల్..

## విటమిన్ సప్లిమెంట్లను వీటితో కలిపి తీసుకున్నారంటే కథ కంచికే !



విటమిన్లు మన శరీరానికి చాలా అవసరం. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడమే కాకుండా, శరీరం ఆరోగ్యంగా పనిచేయడానికి కూడా సహాయపడతాయి. చాలా మంది విటమిన్ల లోపాన్ని భర్తీ చేయడానికి మల్టీవిటమిన్లు లేదా ఇతర సప్లిమెంట్లను తీసుకుంటూ ఉంటారు. అయితే కొందరు తెలియకుండానే విటమిన్ సప్లిమెంట్లను ఇతర మందులతో కలిపి తీసుకుంటూ ఉంటారు. దీని వల్ల తీవ్రమైన దుష్ప్రభావాలు ఏర్పడతాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఒక్కోసారి ప్రాణాంతకం కూడా కావచ్చని అంటున్నారు. ఏ మందులు, విటమిన్లను కలిపి తీసుకోకూడదో ఇక్కడ తెలుసుకుందాం.. విటమిన్లు, ఔషధాల మధ్య జరిగే రసాయన ప్రతిచర్యలు శరీరంలో అనేక సమస్యలను కలిగిస్తాయి. కొన్ని విటమిన్లు మెడిసిన్ ప్రభావాన్ని తగ్గిస్తాయి లేదంటే పెంచుతాయి. దీని కారణంగా మెడిసిన్ దాని ప్రభావాన్ని సక్రమంగా చూపడంలో విఫలం అవుతుంది. ఇది శరీరంపై వివిధ ప్రభావాలను చూపుతుంది. కొన్ని సమ్మేళనాలు కాలేయం, మూత్రపిండాలను అవసరమైన దానికంటే ఎక్కువగా పని చేయమని బలవంతం చేస్తాయి. దీంతో ఆయా అవయవాలను దెబ్బతీస్తాయి.

ఏ మందులు, విటమిన్ సప్లిమెంట్లతో కలిపి తీసుకోకూడదంటూ..?

ముఖ్యంగా విటమిన్ E, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు వంటి కొన్ని సప్లిమెంట్లు గుండె సంబంధిత మందులతో కలిపి తీసుకున్నప్పుడు రక్తపోటు అసమతుల్యతకు కారణమవుతాయి. రక్తాన్ని పలుచబరిచే మందులతో విటమిన్ కె ట్యాబ్లెట్లు తీసుకోకూడదు. విటమిన్ K రక్తం గడ్డకట్టడానికి సహాయపడుతుంది. అయితే రక్తాన్ని పలుచబరిచే మందులు వీటితో తీసుకుంటే అవి రక్తాన్ని మరింత పలుచగా చేస్తాయి. రెండింటినీ కలిపి తీసుకోవడం వల్ల మందుల ప్రభావం తగ్గుతుంది. యాంటీబయాటిక్స్ + ఐరన్/కాల్షియం సప్లిమెంట్లు కలిపి తీసుకోకూడదు. ఐరన్, కాల్షియం యాంటీబయాటిక్స్‌ను శరీరం పూర్తిగా గ్రహించడానికి అనుమతించవు. అందుకే ఇన్ఫెక్షన్ నయం కాదు.

దయాబెటిస్ మందులు + విటమిన్ B3 మందులు కలిపి తీసుకోకూడదు. విటమిన్ B3 శరీరంలో రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది. ఇది దయాబెటిస్ మందుల ప్రభావాన్ని తగ్గిస్తుంది. యాంటాసిడ్లు + ఐరన్ సప్లిమెంట్లు కూడా కలిపి తీసుకోకూడదు. యాంటాసిడ్లు ఐరన్ శోషణను తగ్గిస్తాయి. ఇది రక్తహీనత, బలహీనతకు కారణమవుతుంది. కాబట్టి వైద్యుడిని సంప్రదించకుండా ఎప్పుడూ మందులు, సప్లిమెంట్లను కలిపి తీసుకోకూడదు. ముఖ్యంగా మల్టీవిటమిన్లు తీసుకుంటున్నప్పుడు అప్పుడప్పుడు రక్త పరీక్ష చేయించుకోవడం మంచిది. మందులు, విటమిన్ సప్లిమెంట్లకు మధ్య కనీసం 2 గంటల విరామం తీసుకోవాలి. అవసరమైతే వైద్యుడిని సంప్రదించడం మంచిది.

## మెట్లు ఎక్కడం వల్ల..

# క్రియేటివ్ ఆలోచనలు..

తాజా సర్వేలో నమ్మలేని నిజాలు..



కాలం మారింది.. ఆధునిక యుగంలో సాంకేతికంగా అన్నీ పరికరాలు అందుబాటులోకి వచ్చాయి.. శారీరక శ్రమకు బదులుగా స్మార్ట్‌గా ఆలోచిస్తున్నారు. మెట్లను ఎక్కడం కంటే లిఫ్ట్ లేదా ఎస్కలేటర్ లో వెళ్లడానికి చాలామంది ఇష్టపడుతుంటారు.. ఎస్కలేటర్, లిఫ్ట్ ఉపయోగించకుండా.. మెట్లు ఎక్కడం వల్ల ఎన్నో లాభాలున్నాయంటున్నారు వైద్య నిపుణులు.. దీనికి సంబంధించి ఎన్నో పరిశోధనలు జరిగాయి.. అయితే, రోజుకు కొన్ని మెట్లు ఎక్కిన అది మన శరీరానికి, మనసుకు సహాయపడుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. రోజు మెట్లు ఎక్కి - దిగడం వల్ల గుండె ఆరోగ్యాన్ని, మెదడు శక్తిని మెరుగుపరుస్తుందని పరిశోధకులు చెబుతున్నారు.. కొన్ని మెట్లు ఎక్కిన అది జ్ఞాపకశక్తితో పాటు క్రియేటివిటీ ఆలోచనలకు సహాయపడుతుందని తాజాగా మరో సర్వే రిపోర్ట్ వెల్లడించింది. సీనియర్ సిటిజన్స్ మెట్లు ఎక్కితే అది వారి బ్యాలెన్స్, శరీర బలాన్ని మెరుగుపరచడంలో సహాయ పడుతుందని.. వారు పడిపోయే ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుందని పరిశోధకులు అంటున్నారు. మెట్లు ఎక్కడం అనేది ఒక వ్యాయామం. చిన్నచిన్న కదలికలు కూడా గుండె, ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఇంట్లో, ఆఫీసులలో ఇలా మెట్లు ప్రతిచోట ఉంటాయి. ప్రతిచోట లిఫ్ట్‌తో పాటు ఎస్కలేటర్ కూడా ఉంటుంది.. కానీ మెట్లు ఎక్కడం - దిగడం చేస్తే మనకు చాలా ఈజీగా వ్యాయామాన్ని చేసినట్టు అవుతుంది. ఇతర వ్యాయామాలు చేయడం కంటే మెట్లు ఎక్కడం వల్ల కొన్ని ప్రత్యేక ప్రయోజనాలు ఉన్నాయని కెనడాలోని యూనివర్సిటీ ఆఫ్ బ్రిటిష్ కొలంబియాలో ఆరోగ్య పరిశోధకుడు అలెక్సిస్ తెలిపారు. మన శరీరాన్ని మెట్లను ఎక్కడం - దిగడం కోసం మాత్రమే ఉపయోగిస్తే.. ఒక గంట పాటు వర్కౌట్ చేయాల్సిన అవసరం ఉండదని ఆయన తెలిపారు. వేగంగా నడవడంతో పోలిస్తే మెట్లు ఎక్కడం వల్ల హృదయ స్పందన రేటు పెరుగుతుంది. ఆక్సిజన్ ఎక్కువ వినియోగించేలా చేస్తుంది. ఎందుకంటే మెట్లు ఎక్కడ గురుత్వాకర్షణకు వ్యతిరేకంగా పనిచేయడం అని అలెక్సిస్ తెలిపారు. ఇది ప్రధానంగా బాడీలోని కింది భాగానికి బాగా పనిచేస్తుంది. నడుము కింది భాగం బలంగా ఉంటే మంచి ఆరోగ్యానికి సంకేతమని ఆయన తెలిపారు. తొడ కండరాలు మెట్లు ఎక్కడం వల్ల కుచించక పోతాయి. కిందికి దిగితే కండరాలు సాగుతాయని వివరించారు.. దీనివల్ల ఆరోగ్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. యంగ్ ఏజ్‌లో ఉన్నవారు మెట్లు ఎక్కిన తర్వాత అది వారి ఆలోచన నైపుణ్యాలను ఎలా ప్రభావితం చేస్తుందో స్వీడన్ లోని హూమియా వర్సిటీ సైకాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ ఆండ్రియాస్ బృందం పరిశీలించింది. మెట్లు ఎక్కడం వల్ల సామర్థ్యం మెరుగుపడుతుందని వారు కనుగొన్నారు. జపాన్‌లో జరిపిన మరో అధ్యయనంలో లిఫ్ట్ ఉపయోగించిన వారి కంటే రెండు మూడు ఫ్లోర్లు మెట్లు ఎక్కిన వ్యక్తులు.. వారి వారి అనారోగ్య సమస్యలను త్వరగా పరిష్కరించుకుంటారని తేలింది.

# విమాన ప్రయాణికులకు అలెర్ట్..

### ఆ సీట్లకు పెరుగుతున్న డిమాండ్..!



అహ్మదాబాద్‌లో లండన్‌కు వెళ్తున్న ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయిన తర్వాత జరిగిన ప్రమాదంలో 241 మంది ప్రయాణికులు మరణించారు. అయితే ఈ ప్రమాదంలో ఓ వ్యక్తి అనూహ్యంగా బతికాడు. ముఖ్యంగా అతడు అత్యవసర గేట్ పక్కన సీటులో ఉండడంతో బతికి బయటపడ్డాడని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. అహ్మదాబాద్‌లోని ప్రభుత్వ వైద్య కళాశాలపై విమానం కూలిపోయినప్పుడు అత్యవసర నిష్క్రమణకు సమీపంలో ఉన్న 11 ఏ సీటులో కూర్చున్న విశ్వష్‌కుమార్ రమేష్ ప్రాణాలతో బయటపడ్డాడు. అయితే ట్రావెల్ ఏజెన్సీలు, బుకింగ్ ఏజెంట్ల li అత్యవసర నిష్క్రమణల దగ్గర సీట్లు కోరుతూ ప్రయాణికుల నుండి డిమాండ్ పెరుగుతోంది. అహ్మదాబాద్ ప్రమాదంలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ సహా అందరు ప్రయాణికులు మరణించారు. కానీ 11ఏ ప్రయాణీకుడు అద్భుతంగా బయటపడ్డాడు. 11ఏ సీటు ప్రయాణికుడు ప్రాణాలతో బయటపడడం 'అద్భుతం'గా అభివర్ణిస్తున్నారు. ప్రజలు సాధారణంగా అత్యవసర నిష్క్రమణల పక్కన సీట్లలో కూర్చోవడం మానేస్తారు. ఎందుకంటే క్యాబిన్ సిబ్బంది ఈ సీట్లలో ఉన్నవారికి టేకాఫ్‌కు ముందు ప్రత్యేక సూచనలు ఇస్తారు. విమానం కూలిపోయినప్పుడు అత్యవసర నిష్క్రమణల పక్కన ఉన్న సీట్లు అదనపు భద్రతను అందించవని విమానయాన నిపుణులు చెబతున్నారు. ప్రజలు ఊహిస్తున్నట్లుగా తగినంత లెగ్‌రూమ్‌ను అందించవచ్చు. కానీ ప్రయాణికుల్లో అంతగా ప్రాచుర్యం పొందలేదు. ఎయిర్ ఇండియా విమానం ప్రమాదం తర్వాత ప్రయాణికులు అత్యవసర ద్వారాల పక్కన సీట్లు అడుగుతున్నారని ట్రావెల్ ఏజెంట్లు సూచిస్తున్నట్లు పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. విశ్వష్‌కుమార్ బతికి బయటపడ్డ తర్వాత ప్రయాణీకులు అత్యవసర నిష్క్రమణల పక్కన సీట్ల కోసం అదనపు డబ్బు చెల్లించడానికి సిద్ధంగా ఉన్నారని నివేదికలు చెబుతున్నారు. విమానంలో ఎగ్జిట్ సీట్ల సంఖ్య క్యారియర్‌పై ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు బోయింగ్ 787, 777, ఎయిర్‌బస్ A350 లలో ఓవర్‌వింగ్ డోర్ ఎగ్జిట్‌లతో సహా మల్టీ ఎమర్జెన్సీ ఎగ్జిట్‌లు ఉన్నాయి. సగటున అవి కాన్ఫిగరేషన్‌ను బట్టి ఎగ్జిట్ వరుసలలో 12 నుంచి 24 సీట్లు కలిగి ఉంటాయి. బోయింగ్ 787 కాన్ఫిగరేషన్లలో ముఖ్యంగా డ్రీమ్‌లైనర్ సిరీస్‌లో సీట్ 11ఏ తరచుగా "మిస్సింగ్ విండో" సీటుగా ఉంటుంది.

## భారతదేశంలోనే

# అతిపెద్ద బంగారు నిక్షేపం..!

### కేజీఎఫ్ కాదు, హట్టి కాదు..



శతాబ్దాలుగా భారతదేశంలో బంగారం ఆకర్షణ కేంద్రంగా ఉంది. కర్ణాటకలోని కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ (KGF), హుట్టి బంగారు గనులు దేశ బంగారు ఉత్పత్తిలో ప్రధాన పాత్ర పోషించాయి. అయితే, భారతదేశంలో అతిపెద్ద బంగారు నిక్షేపం కర్ణాటకలో కాదు, బీహార్‌లోని జముయి జిల్లాలో ఉందనే ఆశ్చర్యకర విషయం గత నాలుగేళ్ల క్రితమే వెలుగులోకి వచ్చింది. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (GSI), ఇతర ప్రభుత్వ సంస్థల అంచనా ప్రకారం.. బీహార్ రాష్ట్రంలో 222.8 మిలియన్ టన్నుల బంగారు నిల్వలు ఉన్నాయి. ఇది భారతదేశంలో అతిపెద్ద బంగారు నిక్షేపంగా నిలిచింది. దీంతో జముయ్ జిల్లాలోని ఈ బంగారు నిక్షేపం బీహార్‌ను దేశంలోని ఖనిజ సంపదలో అగ్రస్థానానికి చేర్చింది. బంగారు ఉత్పత్తికి, బంగారు నిల్వలకు మధ్య వ్యత్యాసాన్ని అర్థం చేసుకోవడం ముఖ్యం. కర్ణాటకలోని హుత్తి, కోలార్ వంటి ప్రదేశాలు బంగారు తవ్వకాల నుండి ఉత్పత్తికి ప్రసిద్ధి చెందాయి. అయితే, బీహార్‌లోని జముయ్‌లోని బంగారు నిక్షేపంలో ఇంకా పూర్తిగా తవ్వకాలు జరగలేదు. ఈ నిక్షేపం భూగర్భంలో విస్తారంగా బంగారం పేరుకుపోవడాన్ని సూచిస్తుంది. ఇది భవిష్యత్తులో దేశ ఆర్థిక వ్యవస్థకు గణనీయంగా దోహదపడుతుందని నిపుణులు చెబుతున్నారు. దీంతో జముయి బంగారు నిల్వలు భారతదేశ బంగారు ఉత్పత్తిని పెంచే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. ఈ నిక్షేపాన్ని వీలైనంత త్వరగా తవ్వితే బీహార్ బంగారం ఉత్పత్తిలో కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలతో పోటీ పడగలదు. అదనంగా, ఈ నిక్షేపం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కూడా పెంచుతుంది. భారీగా ఉద్యోగాలు కల్పించే అవకాశం కూడా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. బీహార్‌తో పాటు, రాజస్థాన్ (125.9 మిలియన్ టన్నులు - భూకియా-జాగ్‌పూర్ బంగారు బెల్ట్), కర్ణాటక (103 మిలియన్ టన్నులు - హట్టి, ), ఆంధ్రప్రదేశ్ (15 మిలియన్ టన్నులు - రామగిరి), ఉత్తర ప్రదేశ్ (13 మిలియన్ టన్నులు - సోన్‌భద్ర) రాష్ట్రాలలో గణనీయమైన బంగారు నిల్వలు ఉన్నాయి. అయితే, జముయ్ బంగారు నిక్షేపం వీటన్నింటినీ అధిగమించి అతిపెద్దది. బీహార్‌లోని జముయ్ జిల్లాలోని బంగారు నిక్షేపం భారతదేశ ఖనిజ సంపదలో కొత్త కోణాన్ని తెరిచింది. ఈ నిక్షేపాన్ని పూర్తిగా వినియోగించుకోవడం వల్ల దేశం బంగారు ఉత్పత్తి పెరుగుతుంది. ఆర్థిక శ్రేయస్సుకు దారితీస్తుంది. జముయి బంగారు తవ్వకం భవిష్యత్తులో భారతదేశ బంగారు మార్కెట్‌ను మార్చే సామర్థ్యాన్ని కలిగి ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.



నినాదం నిఖార్సైన జర్నలిజం

# మార్కెట్

## ఇరాన్-ఇజ్రాయెల్ ఉద్రిక్తతలతో భారత్‌పై ప్రభావం

ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు మళ్లీ పెరుగుతున్నాయి. ఈసారి పరిస్థితులు మరింత అధ్వాన్నంగా మారాయి. ముఖ్యంగా పశ్చిమాసియా ప్రాంతంలో మాత్రమే కాకుండా, భారత్ లాంటి దేశాలను కూడా ప్రభావితం చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎందుకంటే ప్రపంచ ఆర్థికవ్యవస్థకు కేంద్రమైన హార్ముజ్ జలసంధి ఈ ప్రాంతంలోనే ఉంది. ఇది అత్యంత ఇరుకైన, కీలకమైన జలమార్గం. దీని ద్వారానే ప్రపంచంలోని సముద్రమార్గ చమురులో మూడింట ఒక వంతు సరఫరా అవుతోంది.

**హార్ముజ్ జలసంధి ప్రపంచ చోక్‌పాయింట్**

పర్షియన్ గల్ఫ్, ఒమన్ గల్ఫ్ మధ్య ఉన్న ఈ సముద్ర మార్గం ప్రపంచ ఇంధన సరఫరాలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇక్కడ సమస్యలు తలెత్తితే, చమురు ధరలు పెరగడమే కాకుండా సరఫరా వ్యవస్థలో సవాళ్లు ఎదురవుతాయి. ప్రపంచ వాణిజ్యంలో కీలకమైన చోక్ పాయింట్ అయిన హార్ముజ్ జలసంధిని మూసివేస్తే భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా ఇంధన ఆధారిత ఆర్థికవ్యవస్థలను ప్రభావితం చేస్తుంది. వెల్త్ మేనేజ్‌మెంట్ సంస్థ జూలియస్ బేర్‌లో ఎకనామిక్స్, నెక్స్ట్ జనరేషన్ రీసెర్చ్ హెడ్ నార్బర్ట్ రకర్ ప్రకారం, 'భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు మళ్లీ పెరుగుతున్నాయి. ఇరాన్‌పై ఇజ్రాయెల్ సైనిక దాడులు ఈ ప్రాంతంలో మరిన్ని భయాలను పెంచుతున్నాయి. చమురు ఇలాంటి సంఘర్షణలకు ఎక్కువ ప్రభావితమవుతుంది. దానివల్ల ఇతర వస్తువుల ధరలు పెరుగుతాయి. రాబోయే రోజులు, వారాలు ఈ పెరుగుదల కొనసాగవచ్చు, ఆ తర్వాత కూడా ఎంత దూరం వెళుతుందో చెప్పలేమని' అన్నారు. ఈ పరిస్థితుల వల్ల భారత్ ఈ ముప్పును ఎక్కువగా ఎదుర్కొనవచ్చు. ఎందుకంటే, చమురు దిగుమతుల్లో మూడింట రెండు వంతులు, లిక్విఫైడ్ నాచురల్ గ్యాస్ (ఎల్ఎన్‌జీ) దిగుమతుల్లో దాదాపు సగానికి పైగా హార్ముజ్ జలసంధి ద్వారానే రవాణా అవుతోంది. ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారి, మూసివేత లేదా అంతరాయం ఏర్పడితే, భారత్ ప్రత్యామ్నాయ వనరులు, మార్గాలను వెతక్కోవలసి వస్తుంది. ఫలితంగా అధిక ఖర్చులు, లాజిస్టికల్ సవాళ్లు ఎదురవుతాయి. నష్టాలను తగ్గించడానికి నిల్వలను పెంచాల్సిన అవసరం ఉంది.

**చమురు ధరలు, ద్రవ్యోల్బణ సమస్యలు**

ఘర్షణలు పెరిగితే చమురు ధరలు బ్యారెల్‌కు 120 డాలర్లకు పెరగవచ్చు. ద్రవ్యోల్బణం మళ్లీ పెరిగే అవకాశం ఉంది. భారత్ కరెంట్ ఖాతా లోటు కూడా పెరుగుతుందని జేపీ మోర్గాన్ హెచ్చరించింది. ఎక్కువ కాలం, ఖరీదైన నౌకల రీ-రూటింగ్ కారణంగా ముడి చమురు ధరలు పెరగడం వల్ల షిప్పింగ్ కంపెనీలకు నిర్వహణ ఖర్చులు పెరుగుతాయి. తద్వారా సరకు రవాణా ఛార్జీలు, డెలివరీ సమయాలు పెరుగుతాయి.

**ఇంటి ఖర్చులు, పరిశ్రమలపై ఒత్తిడి**

చమురు ధరల పెరుగుదల వల్ల మన దేశంలో ఇంటి ఖర్చులు, వ్యాపారాలపై తీవ్ర ప్రభావం పడుతుంది. పెరుగుతున్న ఇంధన ఖర్చులు వినియోగదారుల బడ్జెట్‌ను తగ్గిస్తాయి, జీవన వ్యయాన్ని పెంచవచ్చు. అదనంగా, ముడి చమురుపై ఆధారపడిన పరిశ్రమలు పెరిగిన ఉత్పత్తి ఖర్చులను భరించక తప్పదు. హార్ముజ్ జలాల్లో నావిగేట్ చేసే షిప్పింగ్ ఓడలకు బీమా ప్రీమియంలు పెరగడం, ప్రపంచ వాణిజ్య ఖర్చులపై మరింత ఒత్తిడి పెంచుతాయి.

# జీవో నెంబర్ 49ని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలి

**-ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు**



**.కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జూన్ 15(నినాదం న్యూస్):** కొమురం భీం టైగర్ కన్జర్వేషన్ రిజర్వు జీవో (జీవో నం.49)ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు డిమాండ్ చేశారు. ఇటీవల జీవో విడుదల చేసి కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాను కన్జర్వేషన్ రిజర్వ్‌గా ప్రకటించడంపై సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు ఆదివారం పత్రికా విలేకరుల సమావేశంలో స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి సంప్రదింపులు లేకుండా ఏక పక్షంగా, ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 49 ను తీసుకువచ్చి కుమురం భీం జిల్లాలోని రైతులకు, గిరిజనులకు, గిరిజనేతరులకు తీరని అన్యాయం చేసిందని విమర్శించారు. ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గాల్లోని దాదాపు 4 లక్షల ఎకరాల అటవీ ప్రాంతాన్ని కన్జర్వేషన్ రిజర్వ్‌గా ప్రకటించడంతో అభివృద్ధి పూర్తిగా కుంటుపడి, ప్రజలు తిరగలేని పరిస్థితి దాపురిస్తుందన్నారు. ఇప్పటికే పంచాయతీరాజ్ మరియు ఆర్ అండ్ బి రోడ్లకు కనీసం మరమ్మతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఇంకా కన్జర్వేషన్ రిజర్వు పేరిట అటవీ అనుమతులు వచ్చే పరిస్థితి ఉండదన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు వేయలేని పరిస్థితి ఉందని, తాగునీటికి బోరింగులు వేయనీయకుండా అటవీ అధికారులు అడ్డుకుంటున్నారని విమర్శించారు. ఇక టైగర్ కన్జర్వేషన్ రిజర్వు పేరిట అటవీ అధికారులు పెట్రేగి పోయి ప్రజల మాన ప్రాణాలతో చెలగాటం ఆడతారన్నారు. జీవో నంబర్ 49పై ఆదివాసీ సంఘాలు ఆందోళన చేస్తుంటే, కనీసం మాట మాత్రం కూడా గిరిజన ఇంచార్జి మంత్రి అయిన సీతక్క మాట మాత్రం స్పందించక పోవడం అన్యాయమన్నారు. ఇక్కడి ప్రజలకు సమాధానం చెప్పలేక మంత్రి ఆదిలాబాద్ నుంచి నిజామాబాద్ పారిపోయారని ఎద్దేవా చేశారు. ఇంత జరుగుతున్నా జిల్లాకు చెందిన కాంగ్రెస్ నాయకులు స్పందించకపోవడం వారి డొల్లతనాన్ని తేట తెల్లం చేస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం గ్రామాల్లోకి వచ్చే కాంగ్రెస్ నాయకులను ఎక్కడికక్కడ నిలదీసి అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. రేపటి నుండి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయాల ముందు జీవో నెంబర్ 49 ప్రతులను దహనం చేసి తహసీల్దార్ లకు జీవో 49ను రద్దు చేయాలని వినతి పత్రాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జీవో నంబర్ 49 (కుమురం భీం కన్జర్వేషన్ రిజర్వు)కు వ్యతిరేకంగా జిల్లాలో గిరిజన సంఘాలు మరియు అఖిల పక్షాలు జేఏసిగా ఏర్పడి జీవో నెంబర్ 49ను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకునే వరకు పోరాటాలు సాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. దశలవారీగా ఈ ఉద్యమాన్ని తీవ్రతరం చేసి కాంగ్రెస్ పార్టీ మెడలు వంచైనా ఈ జీవోను విరమింప చేస్తామని తెలిపారు. అనంతరం జీవో నంబర్ 49 ప్రతులను భాజపా నాయకుల తో కలిసి దహనం చేసి కాంగ్రెస్ డౌన్ డౌన్ , జీవో 49ను రద్దు చేయాలని అంటూ నినాదాలు చేశారు. భాజపా జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, పట్టణ అధ్యక్షులు ఆర్మీ శివ, మాజీ ఎంపిపి కొప్పుల శంకర్, మండల అధ్యక్షులు పుల్ల అశోక్, మాజీ ఎంపిటిసి గణపతి, తిరుపతి, గజ్జల లక్ష్మణ్ పాల్గొన్నారు.

# రైతు భరోసా విడుదల కార్యక్రమం



**.మంథని జూన్ 15 (నినాదం న్యూస్):** రైతులకు పెట్టుబడి సాయంగా రైతు భరోసా విడుదల కార్యక్రమం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాజేంద్ర నగర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆడిటోరి నుండి ప్రత్యక్ష ప్రసారం సోమవారం ఉంటుందని వ్యవ సాయ సహాయ సంచకులు అంజ ని మిశ్ర ఆదివారం ఒక ప్రకట నలో పేర్కొన్నారు. రైతు భరోసా కి సంబంధించిన విధివిధానాలు ప్రత్యక్ష ప్రసారం కార్యక్రమంలో వివరిస్తారని, అందుబాటులో ఉన్న రైతులందరూ తమ తమ దగ్గరలో గల రైతు వేదికల వద్ద మధ్యాహ్నం మూడు గంటలకు ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం వీక్షించగలరని ఆమె సూచించారు. రైతు భరోసా దరఖాస్తు చేయని రైతులు కొత్త పాస్ బుక్ , ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు వ్యవసాయ విస్తరణ అధికారికి నెల 20 లోపు సమర్పించ గలరని ఆమె తెలిపారు.

# సభ్యుల సహకారంతో గంగ పుత్ర సంఘ అభివృద్ధికి కృషి



**.సుల్తానాబాద్, జూన్ 15 (నినాదం న్యూస్):** సంఘ సభ్యుల సహకారంతో గంగపుత్ర సంఘ అ భివృద్ధికి తన వంతు కృషి చేస్తానని గంగపుత్ర సం ఘ అధ్యక్షుడు మాదరబోయిన రాజేంద్ర ప్రసాద్ హామీ ఇచ్చారు. ఆదివారం సుల్తానాబాద్ మం డల కేంద్రంలోని గంగపుత్ర భవన్ లో గంగపుత్ర సంఘ సభ్యుల సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో సంఘ అధ్యక్షుడిగా మాదర బో యిని రాజేంద్రప్రసాద్, గౌరవ అధ్యక్షుడిగా కుర్న మైసయ్య,ప్రధాన కార్యదర్శిగా వేణుగోపాల్, ఉ పాధ్యక్షులుగా గరిగే నరేందర్, కోశాధికారిగా జరి గే బాలకిషన్, ఆర్గనైజర్ కా ర్యదర్శిగా పెద్దపల్లి శేఖర్, సహాయ కార్యదర్శిగా పూర్ణ రఘుపతి, సల హాదారులుగా గరిగే శ్రీనివాస్, పారుపల్లి గుణప తి, కుర్న కిషన్, నలుగుల సత్తయ్య, రాజేందర్ ను ఎన్నుకున్నారు.

# తహసీల్దార్ కార్యాలయానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



**.గోదావరిఖని జూన్ 15 (నినాదం న్యూస్) :** పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రజల కోసం మౌలిక సదుపాయాల అభివృద్ధిలో మరో కీలక ఘట్టం ప్రారంభమైంది. దాదాపు రూ.1 కోటి వ్యయంతో నిర్మించబోయే తహశీల్దార్ కార్యాలయం కోసం ఆదివారం ఘనంగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం నియోజకవర్గ శాసన సభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ హాజరై భూమిపూజ చేశారు. వారితో పాటు వారి సతీమణి మనాలి ఠాకూర్ ఉన్నారు. ఈ కార్యాలయం 7 విభాగాల గదులు, ఆధునిక సదుపాయాలు, ప్రజలకు సౌకర్యవంతమైన సేవలందించేందుకు అవసరమైన మౌలిక సౌకర్యాలతో నిర్మించనున్నారు. దీని నిర్మాణం పూర్తయ్యే తరువాత మండల స్థాయిలో ప్రజలకు తమ భూమి, రెవెన్యూ, పాస్బుక్, రెగ్యులర్ నమోదు, రిజిస్ట్రేషన్ వంటి ప్రభుత్వ సేవలు మరింత వేగవంతంగా, పారదర్శకంగా లభించే అవకాశం కలుగుతుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే మాట్లాడుతూ, పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధే నా ధ్యేయం. ప్రతి మండల కేంద్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడమే నా కృషి. ఈ తహశీల్దార్ కార్యాలయం ద్వారా ప్రజలకు తక్షణ సేవలు అందుబాటులోకి వస్తాయి. ఇది ప్రజాసేవకు, పారదర్శక పాలనకు మార్గదర్శకమవుతుంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక అధికారులు, గ్రామ సర్పంచ్‌లు, రెవెన్యూ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల ప్రతినిధులు, స్థానిక పెద్దలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజలు హర్షాతిరేకాలతో ఎమ్మెల్యే కి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన రెవెన్యూ శాఖ అధికారులకు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజల కోసం కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. పాలకుర్తి అభివృద్ధి పథంలో మరో ఘట్టం ఇది! ప్రజల భాగస్వామ్యంతో ఇది మరింత విజయవంతం అవుతుంది!

# నకిలీ విత్తనాల పట్టివేత



**.ఆసిఫాబాద్, జూన్ 15 (నినాదం న్యూస్):** అక్రమంగా తరలిస్తున్న నకిలీ విత్తనాలను ఆదివారం సాయంత్రం వాంకిడి పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం ఆర్టీఏ కార్యాలయం వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో మహారాష్ట్ర నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సులో అనుమానాస్పదంగా కనిపించిన మహారాష్ట్ర కు చెందిన పల్లపు వినోద్ వద్ద తనిఖీ చేయగా 7 కేజీల నకిలీ పత్తి విత్తనాలు పట్టుబడ్డాయి. దిని విలువ సుమారు 20 వేలు ఉంటుందన్నారు. అతని అదుపులో తీసుకుని విచారిస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# ఆపరేషన్ కగార్‌ని వెంటనే నిలిపివేయాలి




**-న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి చాంద్ పాషా**

**.ఆసిఫాబాద్, జూన్ 15 (నినాదం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం మావోయి స్టుల హత్యాకాండ కోసం చేపట్టిన ఆపరేషన్ కగారిని వేంటనే నిలిపివేసి. మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపారని న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి చాంద్ పాషా. సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆపరషన్ కగారిని వ్యతిరేకిస్తూ ఈ నెల 17న హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే మహాధర్నా పోస్టర్లను ఆదివారం వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు 2026 మార్చి 31 లోపు దేశంలో నక్సలైట్ లేకుండా చేస్తామని చెప్పిన కేంద్రం. ఆపరేషన్ కగారి పేరుతో ఇప్పటికే 540 చట్టవిరుద్ధంగా హత్యా మార్చారని ఆరోపించారు. పాకిస్థాన్ తో శాంతి చర్చలకు సిద్ధపడిన మోడీ. భిన్న రాజకీయ అభిప్రాయాలు కలిగి ఉన్న మావోయిస్టులతో ఎందుకు శాంతి చర్చలు జరపడం లేదని ప్రశ్నించారు. ఆపరేషన్ కగారిని ఆపి వేంటనే మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపారని డిమాండ్ చేశారు.

# తల్లిదండ్రులకు సేవ చేయడం ఎంతో పుణ్యం



**.పెద్దవంగర, జూన్ 15 ( నినాదం న్యూస్):** కన్న తల్లిదండ్రులకు సేవ చేయడం ఎంతో పుణ్యమని, ఆ పుణ్యమే మన పిల్లలకు శ్రీరామరక్ష అని లయన్స్ క్లబ్ సభ్యులు అన్నారు. ఆదివారం ఫాదర్స్ డేని పురస్కరించుకొని పెద్దవంగర లయన్స్ క్లబ్ లో మెంబర్లుగా ఉన్న ఎడవెల్లి మధుసూదన్ రెడ్డి తండ్రియైన ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డిని, జలగం సతీష్ తండ్రియైన జలగం చంద్రయ్యలను లయన్స్ క్లబ్ సభ్యులు ముత్తినేని శ్రీనివాస్, తంగళ్ళపల్లి మల్లికార్జున చారి, అనపురం రవి, రాపోలు శ్రీనివాస్, ఏదునూరి సిరి శ్రీనివాస్ శాలువాలతో ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా పుత్రులు తండ్రులకు పాదాభివందనం చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు నిర్వహించ డంలో ముందంజలో ఉంటుందన్నారు.

# సింగరేణిలో పెరుగుతున్న రాజకీయ జోక్యం



**.మంచిర్యాల ప్రతినిధి, జూన్ 15(నినాదం న్యూస్):** సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగిపోతుందని టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నస్పూర్ మున్సిపల్ పరిధిలోని బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో శ్రీరాంపూర్ ఏరియా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సింగరేణిలో పెరిగిన రాజకీయ జోక్యాన్ని తగ్గించాలని , మెడికల్ బోర్డును వెంటనే పెట్టాలని డిమాండ్ చేశారు. సింగరేణి ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు రిటైర్డ్ కార్మికులకు వారి యొక్క ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని సింగరేణి వ్యాప్తంగా అన్ని సింగరేణి ఆసుపత్రులలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని అన్ని ఆసుపత్రులలో స్పెషలిస్ట్ వైద్యులను అందుబాటులో ఉంచాలని, కార్మికుల రిఫరల్ సౌకర్యాన్ని సులభతరం చేయాలని పేర్కొన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి వచ్చినటువంటి వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించాలని వాటి నుండి 35 శాతం లాభాల వాటాను ప్రకటించాలని పేర్కొన్నారు. ఇటీవల వచ్చిన బదిలీల సర్కులర్ ఉద్యోగులకు ఆమోదయోగ్యంగా లేనందువలన ఈ సర్కులర్ వెంటనే ఉపసంహరించుకొని సవరించాలని వారు డిమాండ్ చేశారు... ఈ కార్యక్రమానికి శ్రీరాంపూర్ ఏరియా నుండి వందమంది ముఖ్య కార్యకర్తలు మరియు అన్ని గనుల ఫిట్ మరియు అసిస్టెంట్ ఫీట్ సెక్రటరీలు పాల్గొని వారి యొక్క సూచనల ప్రకారం ఏకగ్రీవంగా బండి రమేష్ శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయ ఇన్చార్జి గోగుల రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రేడియో తొలి ప్రవక్త ఆచంట జానకిరాం

**16 ఆచంట జానకిరాం జయంతి**

ఆచంట జానకిరాం సుప్రసిద్ధ రేడియో ప్రసార ప్రముఖులు, రచయిత. చిత్రకారులు.జానకిరామ్ 1903 జూన్ 16న జన్మించారు. ఆయన సుప్రసిద్ధ సంఘ సేవకురాలు, ఆచంట సీతమ్మ, వైద్యులు ఆచంట లక్ష్మీపతి కుమారులు. ఆయన బాల్యం అంతా మద్రాసులో గడిచింది, అడయార్ లో మొదటి యుద్ధం రోజుల్లో కొంత కాలం మదనపల్లిలో విద్యాభ్యాసం. ఆ రోజుల్లోనే అక్కడ స్కూల్ ప్రిన్సిపాల్ గా ఉన్న జేంసు కజిన్స్ శిష్యరికం. కజిన్స్ జానకిరామ్‌కి చిత్ర కళలో అభిరుచి కల్పించా రు. వారి సాంగత్యంలో తనెన్నో విషయాలు నేర్చుకున్నానని జానకిరామ్ తెలియజేశారు. ఆయనకు దువ్వూరి రామిరెడ్డి, అడవి బాపిరాజు లను పరిచయం చేసింది కూడా కజిన్సే. ఆ రోజుల్లోనే హోమ్ రూల్ నాయకులు అనీ బిసెంట్ అరండేల్ ల ప్రభావం పడింది. మదనపల్లి లో ఉండగానే అక్కడికి వచ్చిన రవీంద్రుడ్ని దగ్గరగా చూసే భాగ్యం కలిగింది. తండ్రి ఆచంట లక్ష్మీపతి ప్రముఖ ఆయు ర్వేద వైద్యులు, సంఘ సంస్కర్త. వారి పెంపకంలో జానకిరామ్‌కి ఉత్తమ సంస్కారం పుణికి పుచ్చుకున్నారు.

రాజకీయ, సాంఘిక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న కుటుంబం అవటం వల్ల ఆ ప్రభావాలన్నీ ఆయన మీద ఉన్నాయి. చిన్నప్పట్నించీ సమకాలిక మహావ్యక్తుల పరిచయ భాగ్యం లభించింది. వీరేశలింగం, గురజాడ, ఉన్నవ లాంటి సంస్కర్తలు, రచయితలు తన తండ్రితో ఇష్టాగోష్ఠి జరుపు తున్నప్పుడు వినే అదృష్టం కలిగింది. అడయార్ లో బి. ఎస్సీ. అయ్యాక వారు కొంత కాలం విజయనగరం లో, బెంగుళూరు ఇండియన్ ఇంస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ లో రసాయన శాస్త్ర పరిశోధనలు చేశారు. బెంగుళూరు పరిశోధనా జీవితం తర్వాత ఇన్స్యూరెన్సు కంపెనీ కార్యదర్శిగా బెజవాడ కేంద్రంగా పని చేశారు. ఆ రోజుల్లోనే ఆయనకు ఆంధ్ర ప్రదేశ్ లోని కవి పండితులందరితో పరిచయం, స్నేహం పెరిగాయి. ఉద్దండులైన కవులు, గాయకులు, తత్వవేత్తలు, శాస్త్రజ్ఞులు, అన్ని రంగాల్లోని నిష్ణాతులతో మైత్రి ఏర్పడ్డమే కాక వారి ప్రేమానురాగాలు పొందారు. ఆ రోజుల్లోనే బసవరాజు అప్పారావు తో పరిచయం కలిగింది. కవి స్వంత గొంతుకలో ఆయన రాసిన గీతాలు విన్నారు. ఆ తర్వాత ఈ పాటలు టంగుటూరి సూర్యకుమారి ఆలాపించారు. అలాగే కృష్ణశాస్త్రి, వేదుల, అబ్బూరి, చలం లతో ప్రగాఢ మైత్రి ఏర్పడింది. 1935 భారత దేశం లో రేడియో ప్రసారాలు ప్రారంభమైన కొత్తలోనే రేడియో సంస్థలో ఉద్యోగంలో చేరారు. రేడియోలో పని చేసే రోజుల్లో బుచ్చిబాబుతో పరిచయం, స్నేహం పెరిగాయి. 1938 జూన్ 16 న మదరాసులో ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్ గా ఆచంట జానకిరాం చేరారు. తొలి డైరక్టర్ జనరల్ లైనల్ ఫీల్డెన్ నియమించిన తొలి తరం వారిలో ఆచంట ఒకరు. సున్నితమైన మనస్సు, తెల్లని దుస్తులు ధరించి కార్యక్రమ రూపకల్పనలో మేటి అనిపించుకున్నారు జానకిరాం. మదరాసు కేంద్రం నుండి తొలి తెలుగు నాటకం ' అనార్కలి ' జానకిరాం ప్రయోక్తగా వెలువడింది. కొంతకాలం ఢిల్లీలో దక్షిణ భారత ప్రసారాల విభాగంలో పని చేశారు. తర్వాత తిరుచిరాపల్లి కేంద్రంలో ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్ గా పనిచేసి మదరాసు చేరారు. 120 పైగా తమిళ నాటకాలు మిత్రుల సాయంతో ప్రసారం చేశారు. ఆంధ్రదేశం నలుమూలల నుండి పండితులను పిలిపించి తెలుగు ప్రసంగాలు ఏర్పాటు చేశారు. 21 సంవత్సరాలు ఆకాశవాణిలో ప్రముఖ పదవులు నిర్వహించారు. వాణి ఎడిటర్ గా మదరాసు కేంద్రంలో ఒక దశాబ్దిగా పనిచేసి పదవీ విరమణ చేశారు. జానకిరాం గొప్ప సౌజన్యమూర్తి, స్నేహశీలి, సౌమ్యుడు, భావుకుడు. తెలుగు, ఇంగ్లీషు, సంస్కృత భాషల్లో పండితుడు. ఈ భాషల్లోనే మంచి కవిత్వాన్ని చదివి ఆస్వాదించిన రసికుడు. తను ఆస్వాదించిన దాన్ని పది మందికి పంచి ఇవ్వగల్గిన ప్రతిభావంతుడు.



నాస్మృతిపథంలో, సాగుతున్న యాత్ర రచనలు చేశారు. జానకిరాం సున్నితమైన ఆధునిక చిత్రకళ లో ప్రావీణ్యం సంపాదించారు. 170కి పైగా స్వీయ చిత్రాలను ఆంధ్ర మహిళా సభకు బహూకరించారు. ఆయన సతీమణి ఆచంట శారదాదేవి పద్మావతీ మహిళా కళాశాల తెలుగు శాఖ అధ్యక్షురాలిగా పనిచేశారు. సీతమ్మ మరణం తరువాత ఆచంట లక్ష్మీపతి ఆచంట రుక్మిణమ్మ ను రెండవ పెళ్లి చేసుకున్నారు. రుక్మిణమ్మ అవిభక్త మదరాసు రాష్ట్రంలో ఆరోగ్యశాఖా మంత్రిణి గా ఆమె పని చేసారు. తమిళనాడు ప్రాంతీయ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా, 1946 లో ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం మంత్రివర్గంలో ఆరోగ్య మంత్రిగా కూడా పని చేశారు. తన అరవై ఏళ్ల జీవితానుభవాన్ని గురించి జానకిరాం..."జీవితం ఒక రన్నింగ్ రేస్. అందరికీ మొదటి, రెండు, స్థానాలు రావు కదా. అందుచేత ఫలమెలా పరిణ మించినా మనం పట్టించు కోకూడదు. ఏది చేసినా బాగా మనస్సు పెట్టి చెయ్యాలి. మనిషికీ మనిషికీ మరి కాస్త అన్యోన్యత ఉండాలి. జానకిరాం పరిపూర్ణ జీవితం గడిపి తొంబై దాటాక తిరుపతిలో 1961 నుండి విశ్రాంత జీవనం గడిపి 1994లో 88 సంవత్సరాలకు తనువు చాలించి కీర్తి శేషులయ్యారు.

**-రామకిష్టయ్య సంగనభట్ల**

# రాష్ట్ర స్థాయి పోటీలకు రవివర్మ



**. ఇనుగుర్తి జూన్ 15 (నినాదం న్యూస్):** మండల కేంద్రంలోని ఇనుగుర్తి వాస్తవ్యుడు పాయిలి రవి వర్మ మహబూబాబాద్ జిల్లా బాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూన్ 14,15 తేదీల్లో నిర్వహించిన జిల్లా స్థాయి బాడ్మింటన్ (మెన్ సింగిల్స్) క్రీడల్లో రవివర్మ ప్రథమ స్థానం సాధించారు. జరిగిన జిల్లా బాడ్మింటన్ పోటీల్లో మొత్తం స్థాయిలో 75 జట్లు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ నెల 24, 25 తేదీల్లో ఆర్.ఆర్.సి హైదరాబాద్ (రైల్వేస్ క్లబ్) లో నిర్వహించేటువంటి రాష్ట్ర స్థాయి క్రీడల్లో రవివర్మ పాల్గొననున్నట్లు జిల్లా అసోసియేషన్ వారు తెలిపారు. ఇప్పటికీ సౌత్ జోన్ జాతీయ స్థాయిలో కూడా రెండు సార్లు రవివర్మ కాకతీయ యూనివర్సిటీ నుండి ప్రతిభ కనపరిచారు. జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎం. జితేందర్ రెడ్డి, రాష్ట్ర బాడ్మింటన్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పింగళి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కొమ్ము రాజేందర్, ఉమ్మడి జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, కోశాధికారి నాగ కిషన్, ఉపాధ్యక్షులు వద్దిరాజు వెంకటేశ్వ రుల్లు , జిల్లా సర్కిల్ ఇన్స్పెక్టర్ నర్సయ్య, జాయింట్ సెక్రటరీ సాంబమూర్తి, కొప్పుల శంకర్, కిశోర్, శ్యామ్, శ్యామ్ ప్రసాద్ పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా బీసీసేన అధ్యక్షుడిగా సదర్ శ్రీనివాస్



**.నందిగామ జూన్ 15 (నినాదం న్యూస్):** రంగారెడ్డి జిల్లా బీసీసేన అధ్యక్షులుగా కేశమోని శ్రీను యాదవ్(సదర్ శీను) ఎన్నికయ్యారు. ఆదివారం షాద్ నగర్ బైపాస్ లోని ఒక హోటల్ లో నియోజకవర్గం అధ్యక్షులు కత్తి శేఖరప్ప ఆధ్వర్యంలో బీసీల సమావేశం నిర్వహించి అనంతరం బిసిసేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షునీ గా నందిగామ మండలానికి చెందిన కేశమోని శీను యాదవ్ (సదర్ శీను) ఎన్నుకున్నారు. సమావేశంలో బర్క కృష్ణ మాట్లాడుతూ ఆశించే స్థాయి నుంచి శాసించే స్థాయికి బీసీలు ఎదగాలని, భారతదేశంలో బడుగు బలహీన వర్గాలైన బీసీలు సమాజంలో గణనీయమైన వాటా కలిగి ఉన్నారని సంఖ్యాపరంగా అత్యధికంగా ఉన్నప్పటికీ, సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఇంకా ఆశించిన స్థాయిలో ఎదగలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల సమాజాభివృద్ధి కోసమే బీసీసేన పని చేస్తుందని, మనమంతా ఐక్యతగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు...నూతన బీసీసేన జిల్లా అధ్యక్షులు శ్రీను మాట్లాడుతూబీసీ సేన అభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తా అని అందరి సహకారంతో జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ ఆధ్వర్యంలో ముందుకు సాగుతానని మన హక్కులు, మన ఉద్యోగాలు మనం సాధించుకోవాలని బీసీసేన ను మరింత పటిష్టం కావాలని దీనికి అందరూ సహకరించా లని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్, చంద్రశేఖర్, వరలక్ష్మి, శారద, వెంక టేష్, దేవేందర్, సౌజన్య, జలజక్క స్రవంతి, భాగ్యలక్ష్మి, అనిత, శ్రీనివాస్, శివకుమార్, మహేష్, వరప్రసాద్, గణేష్ పాల్గొన్నారు.

# రామగుండం అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరిస్తా..!

రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్

మంత్రి అడ్లూరికి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే

నా చిన్ననాటి స్నేహితుడు మంత్రి కావడం సంతోషంగా ఉంది : ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్





**గోదావరిఖని జూన్ 15 (నినాదం న్యూస్) :** రాష్ట్ర మంత్రి గా పదవి చేపట్టి మొదటి సరిగా రామగుండానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కి ఘన స్వాగతం పలికారు. ఇందులో భాగంగా, మున్సిపల్ కార్యాలయం ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, ర్యాలీగా బయలుదేరి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి చేరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పాటలతో నృత్యలు చేస్తూ జనజాతర మధ్య మంత్రి రాక గోదావరిఖని కి సందడిగా మార్చింది. ప్రజల్లో ఉత్సాహం నాయకుడు పై నమ్మకం కనిపించాయి. తెలంగాణ రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సీనియర్ నాయకులు సింగరేణి ప్రాంత బిడ్డ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తొలిసారి రామగుండంకు విచ్చేసిన సందర్భంగా, స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కార్యకర్తలతో కలిసి, ఆయనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రివర్యులు బట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల వృద్ధుల సంక్షేమ ట్రాన్స్ జెండర్ల సాధికారత శాఖ మంత్రిగా రామగుండం నియోజకవర్గంకి రావడం సంతోషకరంగా భావిస్తున్ననని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో రామగుండం నియోజకవర్గం ప్రత్యేక స్థానం దక్కించుకోవాలని స్థానిక నాయకుల నిబంధన ప్రజల సహకారం, మన ప్రాంతం అభివృద్ధి సాధ్యమవుతుంది మన మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ మంత్రిగా బాధ్యతలు చేపట్టి సందర్భంగా మన ప్రాధాన్యతకు నిదర్శనం అని పేర్కొన్నారు. మంత్రివర్యులు మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గం అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరిస్తానని, మౌలిక వసతులు మెరుగుదల యువతకు ఉపాధి అవకాశాలు విద్యా ఆరోగ్యారంగంలో సరైన ప్రాణాలిక అమలుతో మేము ముందుకు పోతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు అంతర్గాం మండలం మరియు పాలకుర్తి మండలం సీనియర్ మరియు వివిధ విభాగాల అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగారును ఆపాలి



మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని

ఇందిరా పార్క్ వద్ద ధర్నాను జయప్రదం చెయ్యండి

అఖిలపక్ష నాయకుల పిలుపు

**కుత్బుల్లాపూర్, జూన్ 15 (నినాదం న్యూస్) :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా జూన్ 17 నాడు ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే ధర్నాను జయప్రదం చెయ్యాలని నేడు షాపూర్ నగర్ ఏఐటీయూసీ కార్యాలయంలో వామపక్ష పార్టీల నాయకులు గోడ పత్రికను విడుదల చేశారు. సిపిఐ జాతీయ సమితి సభ్యులు యూసఫ్, జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, సిపిఎం మండల కార్యదర్శి కీలుకానీ లక్ష్మణ్, సిపిఐ ఎమ్ ఎల్ నాయకులు అనురాధ, శివబాబు, మాస్ లైన్ కార్యదర్శి ప్రవీణ్, సిపిఎం నాయకులు అంజయ్య, సత్యం, స్వాతిలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మావోయిస్టులను ఏరివేత పేరుతో చంపుతాం అని బహిరంగంగా ప్రకటించడం రాజ్యాంగం కల్పించిన మనిషి జీవించే హక్కును కాలరాయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. మావోయిస్టు పార్టీ నేతలతో చర్చలు జరుపడానికి సిద్ధం అని ప్రకటించినప్పటికీ ప్రభుత్వం స్పందించక పోవడం దారుణమన్నారు. ఇతర దేశాలతో చర్చలు జరుపడానికి సిద్దమైన ప్రభుత్వం, స్వంత పౌరులతో చర్చలు జరపకపోవడం బీజేపీ దుర్నీతిని తెలియచేస్తుందని విమర్శించారు. ఆపరేషన్ కగార్ పేరిట మావోయిస్టులను అంతం అనే పేరుతో ఖనిజాలను, అడవులను కార్పొరేట్ సంస్థలకు దారా దత్తం చెయ్యడేమనని పేర్కొన్నారు. పర్యావరనంను కాపాడుకోవాలంటే ఆపరేషన్ కాగార్‌ను ఆపాల్సిందే నని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడానికి ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నర్సింహారెడ్డి, వంశీ, జంబూ, లక్ష్మి, సిపిఎం నాయకులు శ్రీను, కరుణాకర్, ఎమ్‌డి బాషా తదితరులు పాల్గొన్నారు.

N NADAM CINEMA

## జక్కన్న భారీ ప్లాన్... మహేష్ బాబు కోసం రెండు పాత్రలు!





సూపర్ స్టార్ మహేష్ బాబు గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. సూపర్ స్టార్ కృష్ణ వారసత్వాన్ని అందిపుచ్చుకొని టాలీవుడ్ ఇండస్ట్రీలో అగ్ర హీరోగా కొనసాగుతున్నారు ప్రిన్స్ మహేష్ బాబు. కామెడీ, యాక్షన్ అలాగే రొమాంటిక్, క్రైమ్ ఇలా ఎలాంటి కథలు వచ్చిన సరే.. సినిమాలు చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు ప్రిన్స్ మహేష్ బాబు. ఈ నేపథ్యంలోనే టాలీవుడ్ ఇండస్ట్రీలో మినిమం గ్యారంటీ హీరోగా మారిపోయారు. దానికి తగ్గట్టుగానే... భారీగానే రెమ్యూనరేషన్ కూడా తీసుకుంటున్నారు ప్రిన్స్ మహేష్ బాబు. ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం... దర్శక ధీరుడు రాజమౌళితో కొత్త సినిమా చేస్తున్నారు ప్రిన్స్ మహేష్ బాబు. సాఫ్ట్ గా ఉండే ప్రిన్స్ మహేష్ బాబు... రాజమౌళితో సినిమా అంటేనే ఓ రేంజ్ లో.. అంచనాలు ఉంటాయి. దానికి తగ్గట్టుగానే ప్రస్తుతం వీళ్ళిద్దరి కాంబినేషన్ లో రాబోతున్న సినిమాపై... అంచనాలు అమాంతం పెరిగాయి. ఈ సినిమాలో ప్రియాంక చోప్రా హీరోయిన్ గా కనిపించబోతున్నారు. హాలీవుడ్ రేంజ్ లో వస్తున్న ఈ సినిమాలో ప్రిన్స్ మహేష్ బాబు కోసం భారీ ప్లాన్ చేశారట రాజమౌళి. ఈ సినిమాలో మహేష్ బాబు పాత్ర పై కొత్త న్యూస్ తెరపైకి వచ్చింది. ఇందులో రెండు డిఫరెంట్ పాత్రల్లో కనిపిస్తారని అంటున్నారు. సినిమా మొదటి పార్ట్ లో నెగిటివ్ రోల్ లో మహేష్ బాబు కనిపిస్తారని... టాలీవుడ్ సర్కిల్స్ లో ఓ ప్రచారం జోరు అందుకుంది. అలాగే సెకండ్ హాఫ్ లో.. ఆయన పాత్ర పాజిటివ్ గా మారుతుందని చెబుతున్నారు. ఈ సినిమాలో మహేష్ బాబు క్యారెక్టరైజేషన్ హైలెట్ గా నిలుస్తుంది అని చెబుతున్నారు. అంతేకాదు భారీ జంగిల్ అడ్వెంచర్ ఇందులో ఉంటుందట.

## స్పై యూనివర్స్‌పై నమ్మకం పోయిందా..?

ఆ రెండు సినిమాలపైనే ఆశలు..



రీసెంట్ టైమ్స్‌లో అన్ని ఇండస్ట్రీల్లో యూనివర్స్‌ల ట్రెండ్ కనిపిస్తోంది. బాలీవుడ్‌లో కామెడీ యూనియర్స్‌లు ఎప్ప టినుంచో ఉన్నా... సీరియస్, యాక్షన్ బేస్డ్ యూనివర్స్ లు మాత్రం ఈ మధ్యే మొదలయ్యాయి. అది కూడా సౌత్‌లో ఈ ట్రెండ్ మొదలయ్యాకే నార్త్ మేకర్స్ కూడా యాక్షన్ జానర్‌లో యూనివర్స్‌లు స్టార్ట్ చేశారు. ఎక్తా టైగర్, టైగర్ జిందాహై, వార్‌లు రిలీజ్ అయిన సమ యంలో కొన్ని క్రాసోవర్ క్యారెక్టర్స్ కనిపించినా.. యూ నివర్స్ అన్న మాట తెర మీదకు రాలేదు. కానీ పఠాన్ రిలీజ్ టైమ్‌కు వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్‌ను ఎనౌన్స్ చేశారు. అప్పటి వరకు రిలీజ్ అయిన చిత్రాలతో పాటు ఆ తరువాత చేయబోయే స్పై మూవీస్‌ను కూడా ఈ యూనివర్స్‌లో భాగంగానే రిలీజ్ చేస్తామని చెప్పారు. టైగర్ 3 రిలీజ్ టైమ్‌లో యూనివర్స్ మీద అంచనాలు పెంచే హింట్ ఇచ్చింది యష్‌రాజ్ ఫిలింస్. పఠాన్, టైగర్ క్యారెక్టర్‌ల మధ్య క్లాష్ నేపథ్యంలో పఠాన్ వర్సస్ టైగర్ అనే భారీ మూవీని ప్లాన్ చేస్తున్నట్టుగా హింట్ ఇచ్చింది. త్వరలోనే ప్రాజెక్ట్ సెట్స్ మీదకు వెళుతుంద నుకుంటున్న టైమ్‌లో సడన్‌గా స్పై యూనివర్స్‌కు ఫుల్ స్టాప్ పెట్టేదిశగా ఆలోచన చేస్తోంది. ప్రజెంట్ బాలీవుడ్ స్టార్స్‌మార్కెట్, స్పై యూనివర్స్ మీదున్న క్రేజ్‌ను దృష్టిలో పెట్టుకొని పఠాన్ వర్సెస్ టైగర్ ప్రాజెక్ట్‌ను పక్కన పెట్టేసింది. అంతేకాదు ఇక మీదట ఈ యూనివర్స్‌ను కొనసా గించాలా వద్దా అన్న విషయంలోనూ డైలమాలో పడింది వైఆర్ఎఫ్. ప్రజెంట్ ఈ యూనివర్స్‌లో వార్ 2, ఆల్ఫాలు రూపొందుతున్నాయి. ఈ రెండు రిజల్టే వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్ భవితవ్యాన్ని తేల్చనుంది. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ లు అంతకు మించి వసూళ్లు సాధిస్తేనే ఈ లిస్ట్‌లో లు ప్రేక్షకుల ముందుకు వస్తాయి. లేదంటే ఇక స్పై యూనివర్స్ ముగిసిపోయినట్టే.

## ఏ పనిలో ఉన్నా ప్రభుత్వం అవార్డు ఇస్తే రావాలి : దిల్ రాజు



ప్రభుత్వం నుండి అవార్డు వస్తోందంటే దాన్ని స్వీకరించడం గ్రహీతల బాధ్యత అని నిర్మాత దిల్ రాజు అన్నారు. ఎక్కడ ఉన్నా అవార్డు ఇచ్చే సమయానికి అందుబాటులో ఉండాలని కోరారు. త్వరలో ఏపీ ప్రభుత్వం కూడా అవార్డులను ప్రకటిస్తుందని అన్నారు. టాలీవుడ్ కు తెలుగు రాష్ట్రాలు రెండు కళ్లు అని చెప్పారు. ఎన్ని షూటింగ్స్ లో బిజీ ఉన్నా, ఎక్కడ ఉన్నా ప్రభుత్వం నుండి అవార్డులు వస్తున్నాయంటే వెళ్లి స్వీకరించాలని అన్నారు. సినిమా ఇండస్ట్రీలో ఉన్న ప్రతిఒక్కరికీ ఇది రిక్వెస్ట్ అని, అర్థం చేసుకోవాలని అన్నారు. అవసరం అయితే అవార్డుల తేదీ ప్రకటించాక ఆ తేదీన అందరూ డైరీలో రాసుకుని షూటింగ్ కు బ్రేక్ తీసుకోవాలని చెప్పారు. అవార్డుల వేడుక కోసం ఆరు నెలలు కష్టపడ్డామని అన్నారు. ప్రతి కేటగిరికీ కమిటీలు వేశామని తెలిపారు. తెలంగాణలో అవార్డుల ఫంక్షన్ నిర్వహించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## అంచనాలు పెంచేస్తున్న గ్లోబల్ స్టార్ లైనప్..

గేమ్ చేంజర్ రిజల్ట్ తరువాత ఫీల్ అవుతున్న మెగా అభిమానుల్లో జోష్ నింపుతున్నాయి అప్‌డేట్స్. ప్రజెంట్ పెద్ది షూటింగ్‌లో బిజీగా ఉన్న చరణ్ ఆ తరువాత చేయబోయే ల విషయంలోనూ హింట్స్ ఇస్తున్నారు. ఎప్పటి నుంచో చర్చల్లో ఉన్న సుకుమార్ ఆన్ కార్డ్స్ అన్న క్లారిటీ ఇచ్చేశారు. రంగస్థలాన్ని మించి ఆ ఉంటుందన్నది సుకుమార్ ఇస్తున్న హామీ. ఆ మధ్య సుకుమార్ ప్రాజెక్ట్ విషయంలో డౌట్స్ రెయిజ్ అయినా... రీసెంట్‌గా క్లారిటీ వచ్చింది. ప్రజెంట్ నేను చరణ్ ప్రీ ప్రొడక్షన్ పనుల్లోనే ఉన్నా అంటూ అఫీషియల్‌గా కన్ఫార్మ్ చేశారు లెక్కలు మాస్టర్. దీంతో చరణ్ చేయబోయే నెక్ట్స్ ప్రాజెక్ట్ సుకుమార్ తోనే అన్న నిర్ణయానికి వచ్చేశారు ఫ్యాన్స్. కానీ సడన్‌గా చరణ్ లైనప్‌లో కొత్త పేర్లు వినిపిస్తున్నాయి. లోకేష్ కనగరాజ్, ప్రశాంత్ నీల్, సందీప్ రెడ్డి వంగా లాంటి దర్శకులు చరణ్‌తో ప్లాన్ చేస్తున్నారన్న వినిపించాయి. కానీ ఆ మూవీస్ విషయంలో ఎలాంటి అఫీషియల్ ఎనౌన్స్‌మెంట్ రాలేదు. తాజాగా ఈ లిస్ట్‌లో మరో క్రేజీ నేమ్ తెర మీదకు వచ్చింది. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో చరణ్ ఓ చేయబోతున్నారన్నది లేటెస్ట్ అప్‌డేట్. అయితే అల్లు అర్జున్ కోసం చాలా రోజులుగా వెయిట్ చేస్తున్నారు త్రివిక్రమ్. కానీ సడన్‌గా బన్నీ లైనప్ మారటంతో గురూజీ నెక్ట్స్ ఏం చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది. ఈ టైమ్‌లో గురుజితో రామ్ చరణ్ ఉంటుందన్న న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. త్రివిక్రమ్ ఇద్దరు హీరోల కోసం కథలు సిద్ధం చేస్తున్నారు. ఎవరు ముందు ఫ్రీ అయితే ఆ హీరోతో ను చేసేలా ప్లాన్ రెడీ చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న లెక్కల ప్రకారం ముందు రామ్ చరణే ఫ్రీ అయ్యే పరిస్థితి కనిపిస్తోంది. ఎందుకంటే చరణ్ పెద్ద షూట్ శరవేగంగా జరుగుతుంది. త్వరలోనే కంప్లీట్ చేయనున్నారు. మరి చరణ్ నెక్ట్స్ మూవీ గురూజీతోనే చేస్తారా..? లేక మరో దర్శకుడిని ట్రై చేస్తారా..? లెట్స్ వెయిట్ అండ్ సీ.

ఏది ముందు..?



## బిల్లా సినిమాలో గ్లామర్ లుక్స్..

### అమ్మ చెప్పిన మాట విని షాకయ్యా.. : అనుష్క శెట్టి



నాగార్జున, పూరి జగన్నాథ్ కాంబోలో వచ్చిన సూపర్‌తో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది హీరోయిన్ అనుష్క శెట్టి. తక్కువ సమయంలోనే దక్షిణాదిలోని స్టార్ హీరోల సరసన నటించింది. అందం, అభినయంతో మెప్పించిన ఈ ముద్దుగుమ్మ.. కెరీర్ తొలినాళ్లల్లో గ్లామర్ పాత్రలతో ఇండస్ట్రీలో రచ్చ చేసింది. తెలుగు సినీప్రియులకు పరిచయం అవసరంలేని పేరు అనుష్క శెట్టి. సూపర్ తో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత తెలుగు, తమిళం భాషలలోని స్టార్ హీరోలతో కలిసి నటించింది. ముఖ్యంగా ప్రభాస్, అనుష్క జోడిగా ప్రత్యేకంగా ఫ్యాన్ బేస్ సైతం ఉంది. వీరిద్దరి కాంబో అంటే సూపర్ హిట్ కావాల్సిందే. ప్రభాస్ హీరోగా డైరెక్టర్ మెహర్ రమేశ్ తెరకెక్కించిన బిల్లా లో అనుష్క కథానాయికగా నటించింది. ఇందులో అనుష్క డ్రెస్సింగ్, లుక్స్ గురించి చెప్పక్కర్లేదు. గ్లామర్ లుక్స్ తో కుర్రకారుకు కునుకు లేకుండా చేసింది. అయితే లో కనిపించే అనుష్కకు.. బయట కనిపించే స్వీటికి చాలా వ్యత్సాసం ఉంటుంది. నిజానికి అనుష్కకు సల్వార్ కమీజ్ ధరించడం అంటేనే ఇష్టం. కానీ లో పాత్ర డిమాండ్ మేరకు గ్లామర్ లుక్స్ లో కనిపిస్తుంది. ఇక బిల్లా లో ట్రెండీ గ్లామర్ డ్రెస్సులు వేసుకుని మెప్పించింది. అయితే ఈ చూసిన తర్వాత తన తల్లి చెప్పిన మాటలు విని షాకయ్యానని గతంలో ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది అనుష్క. తాను ఎప్పుడూ పద్దతిగా ఉండాలని తన తల్లి అనుకుంటుందని.. అలాంటి తన తల్లి బిల్లా చూసి ఇంకా స్టైలిష్ గా ఉండొచ్చు కదా.. సగం పద్దతిగా, సగం మోడ్రన్ గా ఆ డ్రెస్సులేంటీ అని అనడంతో ఎంతో షాకయ్యానని చెప్పుకొచ్చింది అనుష్క. ప్రస్తుతం ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. బాహుబలి తర్వాత లు తగ్గించేసింది అనుష్క. ప్రస్తుతం ఆమె క్రిష్ దర్శకత్వంలో ఘాటీ చిత్రంలో నటిస్తుంది. వేదం తర్వాత వీళ్లిద్దరి కాంబోలో వస్తున్న రెండో ఇది. కొన్ని నెలలుగా ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా.. ఇప్పటివరకు విడుదలైన పోస్టర్స్ ఆసక్తిని కలిగించాయి.

## బంపర్ ఆఫర్ అందుకున్న యంగ్ బ్యూటీ..

### సూపర్ ఎగ్జైటెడ్‌గా ఉన్నానంటూ ఇంట్రెస్టింగ్ పోస్ట్



తమిళ బ్యూటీ అమ్ము అభిరామి 'భైరవ' సినిమాతో ఇండస్ట్రీకి రాగా.. ఫుల్ ఫేమ్ దక్కించుకుంది. ఇక ఆ తర్వాత తీరన్ అకా హమీర్ ఉడు, అసురన్, రాక్షసన్ వంటి హిట్ చిత్రాల్లో నటించిన అమ్ము అనతి కాలంలోనే తన పాపులారిటీని పెంచుకుంది. ప్రస్తుతం ఈ అమ్మడు తెలుగు, తమిళ చిత్రాల్లో నటిస్తూ హీరోయిన్‌గా ఇండస్ట్రీలో రాణిస్తోంది. తాజాగా, అమ్ము అభిరామి ఓ బంపర్ ఆఫర్ అందుకుంది. రాజ్ తరుణ్ సరసన రొమాన్స్ చేయనుంది. అలాగే నటుడు కిశోర్ కూడా ఇందులో జాయిన్ అయినట్లు మూవీ మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఇక ఈ విషయాన్ని తెలుపుతూ అమ్ము ఇన్‌స్టాగ్రామ్ ద్వారా టీమ్ పెట్టిన పోస్ట్ షేర్ చేసింది. "ఈ సినిమాలో చేరడం సూపర్ ఎక్సైటెడ్‌గా ఉంది. ఎప్పటికీ మనోహరంగా ఉండే అమ్ము అభిరామికి హృదయపూర్వక స్వాగతం చెప్తున్నాము. మిమ్మల్ని ఈ కార్యక్రమంలో చేర్చడం చాలా ఆనందంగా ఉంది. టైటిల్ త్వరలోనే అనౌన్స్ చేయనున్నాం" అనే క్యాప్షన్ జత చేశారు. అయితే యాక్షన్ ప్యాక్‌డ్ ఎంటర్టైనర్‌గా రాబోతున్న ఈ సినిమాను విజయ్ మిల్టన్ తెరకెక్కిస్తున్నారు. ఇక ఇందులో సునీల్, భరత్, ఆరి అర్జునన్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాతోనే రాజ్ తరుణ్ తమిళ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇవ్వనున్నాడు. అయితే దీనిని రఫ్‌నోట్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. ఇక ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ మొదలు కాలేదు. నటీనటుల ఎంపిక విషయంలో మాత్రం టీమ్ జాగ్రత్తగా ఉన్నారు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741